# గంగాపుత్ర

# సమగ్ర చరిత్ర




రచన

**కరంకొండ రాజనర్సయ్య**

బి.ఎ.బి.ఎడ్. (విశ్రాంత ఉపాధ్యాయులు)

జమ్మికుంట, జి॥ కరీంనగర్. (ఆం.ప్ర.)

# గంగపుత్ర కుల దేవత



## గంగా భవాని



ఆధ్యాత్మిక గురుదేవులు

# దయాల్ ఆనంద్‌రావుగారు

రాధాస్వామి సత్‌సంఘము, జమ్మికుంట.

# గంగాపుత్ర సమగ్ర చరిత్ర

ప్రథమ ముద్రణ : తారణనామ సంవత్సర, సంక్రాంతి
జనవరి 2005 క్రీ.శ.
1926 శాలివాహన శకం

ప్రతులు: 1000

వెల॥ 30-00 రూపాయలు

సర్వ సామ్యములు రచయితవి

ప్రతులకు : **కరంకొండ రాజనర్సయ్య** బి.ఎ.బిఎడ్.
విశ్రాంత ఉపాధ్యాయులు
జమ్మికుంట, **ఆబాది** - పిన్ : 505129
మం॥ జమ్మికుంట, జి॥ కరీంనగర్. ఆం.ప్ర.
*ఫోన్: 08727 - 255187(R), 255734 (S.T.D.)*

ప్రింటర్స్:

**జై నీలకంఠ ఆఫ్‌సెట్ ప్రింటర్స్,**
**ఖాదీ భండార్ ఎదురుగా, హుజురాబాద్ రోడ్,**
**జమ్మికుంట, ఫోన్: 255354, 9848475110**




తల్లీ! నిన్ను తలంచి, పుస్తకమున్, చేతన్ బూనితిన్
నీవు, నా యుల్లంబందున, నిల్చి జృంభనముగా సుక్తుల్
సుశబ్దంబుల్, శోభిల్లన్ బల్కుము, నాదువాక్కునన్
సంప్రీతిన్, జగన్మోహిని, పుల్కబ్జాక్షి, సరస్వతి, భగవతి,
భారతి పూర్ణేందు బింబాననా!



ఆపదామప హర్తారం
దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం
భూయో భూయో నమామ్యహం॥

## గంగపుత్ర సంఘ వ్యవస్థాపకులు:
## గంగపుత్ర కుల పితా మహులు



**సందిరి బాలయ్య గారు** హైదరాబాద్

**గంగపుత్ర సంఘ**
**ముఖ్య పోషకులు**



**సందిరి పోచయ్య గారు**
**అన్నకు దగ్గ తమ్ములు త్యాగశీలి ,**
**సంఘ ప్రేమాభిమాని,**
**శ్రేయోభిలాషి**

**గంగపుత్ర సంఘ**
**పోషకులు**




**సందిరి చిన్న బాలయ్య గారు**

## సమర్పణ:

గంగపుత్ర సంఘవ్యవస్థాపకులు, గంగపుత్ర కుల పితామహులు సందిరి బాలయ్య గారి ఆషయ సిద్ధికై నాయొక్క మలికృతి " గంగపుత్ర సమగ్ర చరిత్ర " ను వారికి హృదయపూర్వకంగా సమర్పించు కొనుచున్నాను.

ఇట్లు
గంగపుత్ర సేవా తత్పరులు
**కరంకొండ రాజనర్సయ్య**
**బి.ఎ. బి.ఎడ్. విశ్రాంత ఉపాధ్యాయులు**
**జమ్మికుంట. జి॥ కరీంనగర్.**



రచయిత

# కరంకొండ రాజనర్సయ్య

ప్రదేశ్ గంగపుత్ర సంఘం
అధ్యక్షులు



శ్రీ ఎ.ఎల్. మల్లయ్య గారు

ప్రదేశ్ గంగపుత్ర సంఘం
ప్రధానకార్యదర్శి



శ్రీ కె. వి. లక్ష్మణ్ రావు గారు

ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం
వ్యవస్థాపకులు, అధ్యక్షులు



శ్రీ కాపర్తి కృష్ణ గారు

ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం
ప్రధాన కార్యదర్శి



శ్రీ టిటి మల్లయ్య గారు

గంగా గార్డెన్స్ రూప శిల్పి
వరంగల్ జిల్లా గంగ పుత్ర (బెస్త)
సంక్షేమ ట్రస్ట్ చైర్మెన్



ఫోన్. 2573197
శ్రీ తుంగతుర్తి వీరయ్య గారు
H.No. 3-8-69, కుమార్ పల్లి
హన్మకొండ, వరంగల్ జిల్లా

ఖాజీపేట గంగాపుత్ర
సంఘం, అధ్యక్షులు



బంగారు రామచంద్రము
యం.ఏ. యం.ఇడి.
రిటైర్డ్ ప్రిన్సిపాల్.

అగ్నికుల క్షత్రియ సంఘము
వ్యవస్థాపకులు, కులపతి



కీ॥శే॥ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ గారు



శ్రీ పర్రె రాజేశం గారు
తెలంగాణ ఎన్.జి.ఓస్. అధ్యక్షులు
కరీంనగర్



శ్రీ చంద్రగిరి ఎల్లయ్య గారు
వారస్ గూడ గంగపుత్ర సంఘ ప్రధానకార్యదర్శి
సికింద్రాబాద్



డా॥ జక్కిన బోయిన కనకయ్య గారు
మందమర్రి, జి॥ ఆదిలాబాద్.



డా॥ కన్నం రాజయ్య గారు
కరీంనగర్.



సర్వశ్రీ మద్దెర్ల మల్లయ్య, మధునయ్య గార్లు సికింద్రాబాద్

జమ్మికుంట గంగపుత్ర సంఘం

ప్రప్రథమ అధ్యక్షులు 1946



కీ॥శే॥ కరము కొండ మీనయ్య గారు

జమ్మికుంట గంగపుత్ర సంఘం

ప్రప్రథమ ప్రధాన కార్యదర్శి 1946



శ్రీ కరము కొండ రాజనర్సయ్య గారు

## కుమారులు

హుజూరాబాద్ R.T.C.డిపో
ట్రాన్సుపోర్టు మజ్దూర్ సంఘ్
ప్రచార కార్యదర్శి



శ్రీ కరము కొండ ఆంజనేయులు

వంశపారంపర్య కులపెద్ద



శ్రీ కరము కొండ రవికుమార్



చి॥ కె. వినయతేజ
ఏడవ తరగతి



చి॥ కె. వినిత
ఐదవ తరగతి



తల్లి దండ్రులు

క్రీ॥శే॥ కరంకొండ మీనయ్య, పోచమ్మ గారలు

జమ్మికుంట.



సహ ధర్మచారిని

కీ॥శే॥ కరంకొండ రాజకనకమ్మ గారు

# విషయ సూచిక:

## మొదటి భాగము


1. మా గంగ తల్లి ........ 26
2. సంఘమును ప్రేమించుమన్నా! ........ 27
3. కులం అనగా నేమి? ........ 28
4. గోత్రం అనగా నేమి? ........ 29
5. వంశం అనగా నేమి? ........ 29
6. బెస్త యనగా నేమి? ........ 30
7. బోయి అనగా నేమి? ........ 31
8. పలికేటి యనగా నేమి? ........ 32
9. గూల్ల (నీల్లబందు) అనగా నేమి? ........ 32
10. గంగ పుత్ర యనగా నేమి? ........ 33
11. జాలరి యనగా నేమి? ........ 33
12. ఓడ బలిజ అనగా నేమి? ........ 34
13. పల్లీ లేక పల్లెకారులనగా నేమి? ........ 34
14. అగ్నికుల క్షత్రియులనగా నేమి? ........ 35
15. పట్టపు కాపు లెవరు? ........ 35
16. బోయి - బెస్త - గంగపుత్రుల చరిత్ర ........ 37


## రెండవ భాగము:


1. మత్స్యకారుల సంఘాల వ్యవస్థాపన. ........ 51
2. జాతీయ మత్స్యకారుల సంఘ వ్యవస్థాపన. ........ 55
3. భారత దేశములోని రాష్ట్రాల వారి మత్స్యకారుల కులాలు ...... 57
4. మత్స్యకారులను గిరిజనుల జాబితాలో చేర్పించుటకు జరిగినకృషి 64
5. మన పత్రిక ........ 65
6. ఆంధ్రప్రదేశ్ జలసంపద ........ 68

## మూడవ భాగము:


1. కీ॥శే॥ సందిరి బాలయ్య గారు ........ 70
2. శ్రీ ఎ. ఎల్. మల్లయ్య గారు ........ 72
3. శ్రీ కాపర్తి కృష్ణ గారు ........ 74
4. కీ॥శే॥ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మగారు ........ 76
5. కీ॥శే॥ పెదసింగు లక్ష్మణ రావు గారు ........ 77
6. కీ॥శే॥ నాయుడు రామానుజం గారు ........ 77
7. శ్రీ మల్లాడి స్వామి గారు ........ 78
8. ప్రభోద గీతం ........ 79
9. మనమంతా ఒక్కటే! ........ 80
10. గంగా భవానీ దండకం ........ 80


## నాల్గవ భాగము.


1. గంగాదేవి ........ 81
2. గుహుడు ........ 82
3. నారద మహర్షి ........ 82
4. భీష్ముడు ........ 85
5. దాశ రాజు ........ 85
6. మత్స్య గంధి ........ 87
7. వేద వ్యాసుడు ........ 87
8. కర్ణుడు ........ 88


## ఐదవ భాగము


1. ఇంటి పేర్లు వాని వివరణ ........ 90
2. గోత్రములు ........ 95
3. వంశ వృక్షము ........ 103
4. కరము కొండ వారి వంశ వృక్షము ........ 106
5. జిల్లాల గంగపుత్ర సంఘాలు ........ 111
6. రచయిత పరిచయం ........ 114
7. దాతల ధార్మిక సేవ ........ 116

# :కృతజ్ఞతలు:

క్రీ॥శ॥ 1946 సం॥లో కీ॥శే॥ దేశబోయిన రాజయ్య గారు హైదరాబాదు నుండి సందిరి బాలయ్య గారిని జమ్మికుంట కు తీసుకొని వచ్చి జమ్మికుంట గంగ పుత్ర సంఘమును వ్యవస్థాపన గావించిరి. ఆనాడే మా తండ్రి గారైన క్రీ॥శే॥ కరముకొండ మీనయ్య గారిని అధ్యక్షులుగా, నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొనిరి. ఆనాటి నుండి సంఘీయుల కొరకు ఎన్నియో కార్యక్రమములు చేపట్ట బడి నిర్వహించ బడు చుండెను. సందిరి బాలయ్య గారు ఆ తర్వాత కూడా రెండు మూడు సార్లు వచ్చి, కార్యక్రమముల పర్యవేక్షించిరి. శ్రీ ముద్దెర గడ బాలయ్య గారి రాజేశ్వర్ గారు (యం. బి. ఆర్.) కేంద్ర గంగ పుత్ర సంఘము వారు వెలువరించిన కరపత్ర ములు, గంగాజ్యోతి యను మాసపత్రికను, మహాసభ జరిగిన నాటి అధ్యక్ష, ఆహ్వాన సంఘ ఆధ్యక్ష ఉపాన్యాస ప్రతులను చివరికి క్రీ॥శ॥ 1956 లో వెలువడిన గంగపుత్ర నియమావళి టైపు ప్రతిని ఎప్పటి కప్పుడు అందజేసిరి. అదేక్రమములో గంగపుత్ర సమగ్ర చరిత్ర కై వెలువడిన కరపత్రము నాకు గంగపుత్ర చరిత్ర రాయాలనే తపన కలిగించినది. అది నేటికి వృక్షమై పుస్తక రూపములో వెలుబడినది.

గంగపుత్ర చరిత్ర పేరున వెలుబడిన బెస్త - బోయి, గూండ్ల వారిపై పరిశోదించిన, పుస్తక విభాగమును కరీంనగరము స్థానిక గంగపుత్ర సంఘము కార్యదర్శి పారిపెల్లి సుధాకర్ గారు అందించిరి. దానితో గంగపుత్ర చరిత్ర సంపూర్ణతను పొందినది. కులమంతా ఒకటి, రెండు గోత్రములనే చెప్పుకొనుటచే నన్ను ఆలోచనలో పడవేసినది. దానికి గాను ఆంధ్రవిప్రుల గోత్రాల పుస్తకాన్ని, విశ్వబ్రాహ్మణ గోత్రాల పుస్తకాన్ని పద్మశాలీల గోత్రాల వృక్షాన్ని, షాహుకార్ల, వ్యాపారుల గోత్రాల చిట్టాను, 50 మంది ఋషుల చరిత్ర పుస్తకాన్ని సంపాదించి, వానిని బాగుగా పరిశీలించి అందుబాటులోయున్న ఇంటి పేర్లను సేకరించి అక్షరక్రమములో వ్రాసి, ఇరువది ఐదు (పంచవింశతి) గురు ఋషులపేర్లతో ఇరువది ఐదు గోత్రాల వంశవృక్షము సిద్ధము చేయబడి, ప్రచురణ చేయబడినది.

సమగ్ర చరిత్ర సేకరణ విషయములో సలహాల నొసంగిన వారికి, తమ తమ అభిప్రాయముల వ్రాసి యిచ్చిన విజ్ఞులకు, పెద్దలకు, ముద్రణార్థమై ఆర్థిక సహకారమందించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతా పూర్వక వందనములు అభివందనములు.

ఇట్లు
**రచయిత**

## సందేశము

శ్రీ కరముకొండ రాజనర్సయ్య గారు ఎంతో శ్రమకోర్చి ఆంధ్రప్రదేశ్ లోని ప్రస్తుత బి.సి. ఎ గ్రూపు ఒకటిలో గల మన కుల వర్గాల గురించిన విషయమును, వివరణాత్మకముగా విషదీకరించి వానికి తగిన ఆధారములను సూచించిరి. బెస్త, బోయి, గూండ్ల అను మన కులవర్గాల యొక్క వివిధ ఆంశములను పరిశోదించి, 1920 సం॥లో గ్రంధరూపములో ప్రచురించిన శ్రీ సిరాజుల్ హసన్ గారు ప్రశంసనీయులు అట్టి దానిని "గంగ పుత్ర సమగ్ర చరిత్ర" లో చేర్చుట చాలా సమంజసముగా యున్నది.

భారతదేశములోని అన్ని రాష్ట్రాలలో గల వివిధ నామములతో పిలువ బడు మత్స్యకారుల పేర్లు ఇందులో చేర్చ బడినవి. ఇది ఎంతో కష్టమైన పని యని చెప్పక తప్పదు. ఎన్నో ఇంటి పేర్లను సేకరించి వానిని అక్షరక్రమములో సమకూర్చి 25 గురు ఋషుల పేర్లతో గోత్రముల విభజించుట చాలా బాగున్నది. సంఘ వ్యవస్థాపకుల, పెద్దల, పురాణపురుషుల చరిత్రల ఇందు పొందు పరిచిరి. ఇట్టి విషయముల నేను ఎన్నడు కని విని యెరగను. ఈ గంగపుత్ర సమగ్ర చరిత్ర నన్ను ఎంతో అనంద పరవశుని చేసినది. భవిషత్తులో ఈ గ్రంధములో నున్న విషయములను బాగుగా చదివి మనం తెలుసుకోతగిన ఎన్నో విషయాలు ఇందులో కలవు. ముఖ్యముగా ఇందులో పొందుపర్చిన గోత్రములను అందరూ ఆచరిస్థారని నేను ఆశిస్తున్నాను.

ఇట్లు

**తుంగతుర్తి. వీరయ్య**

బి.ఇ. సివిల్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్

మరియు

గంగా గార్డెన్ రూపశిల్పి, ట్రస్ట్ చెర్మెన్.

హన్మకొండ, వరంగల్.

H.No. 3-8-69, [illegible]

# సందేశము

గౌ॥ శ్రీ కరముకొండ రాజనర్సయ్య బి.ఎ.బి.ఇడి. గారు ఒక గౌరవప్రథమైన ఉపాధ్యాయ వృత్తిలో యుండి రిటైర్డ్ అయిన పిదప యావత్తు గంగపుత్రులు హర్షించ దగ్గ "గంగపుత్ర సమగ్ర చరిత్రను" వ్యయ ప్రయాసలకు ఓర్చి అందించటము వలన వారి పేరు గంగపుత్రుల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోగలదని బావిస్తున్నాను.

బెస్త (గంగపుత్రులు) గుడికి వెళ్ళి భగవంతునికి అర్చన కార్యక్రమాలు నిర్వహించే సమయంలోకాని పెళ్ళి ఇత్యాది శుభకార్యక్రమాలు నిర్వహించే సమయంలోకాని బ్రాహ్మణులు అడిగే మొదటి ప్రశ్న మీ గోత్రం చెప్పండి అని, అడుగుతే చాలా మంది మన గంగపుత్ర ఈతరం సోదరులు తెలియక ఇంటి పేర్లు చెప్పుకున్నట్లు నేను చాలా సార్లు విన్నాను. మన వారు విద్యలో ఎంతో అభివృద్ధి సాధించినా గోత్రాల గురించి తెలియక కొట్టు మిట్టాడుతున్న సమయంలో గౌరవనీయులు శ్రీ రాజనర్సయ్య గారు ఈ పుస్తకమును ప్రచురించటము అందులో ముఖ్యంగా భారతదేశములోని వివిధ ప్రాంతాల్లో రాష్ట్రాలలో పిలువబడే మన కుల వర్గాల నామాలు చేర్చడం యుక్తంగా యున్నది. కొన్ని ఇంటి పేర్ల సమూహానికి ఒక గోత్రం వర్తిస్తున్నట్లుగా, పోతే గోత్రాలన్నియూ ఆదిపురుషుల పుట్టుకను ఋషుల పేర్లతో ఎంతో పవిత్రంగా యున్నాయని గర్వంగా చేప్పుకునే వీలుగా వీరు ప్రచురించుటము జరిగినది.

ఎవరైనా మీ గోత్రము ఏమిటని అడిగితే చాలా ధైర్యంగా చెప్పుకునే విధంగా ఈ పుస్తకము ద్వారా సమస్త గంగపుత్రులకు తెలియజేశారు. భారత, భాగవత, రామాయాధి పురాణములలో బెస్తల యొక్క ప్రాముఖ్యతను చాటి చెపుతూ నాటి నుండి 1920 సం॥లో గ్రంథ రూపములో ప్రచురించిన శ్రీ సిరాజుల్ హసన్ గారి ప్రశంసనీయాలను కూడా ఇందులో పొందు పరుచుటము వలన, ఈ ప్రచురించిన గంగపుత్ర సమగ్రచరిత్ర గంగపుత్రుల యొక్క ఔనత్యాన్ని తెలుపుచున్నది. దీని ప్రతి ప్రతి ఇంటిలోనూ, గంగపుత్ర సంఘాల్లోను కలిగియుండటము చాలా అవసరము భావితరాల వారికి ఈ పుస్తకము ఒక మూల గంథ్రముగా నిలువగలదని ఆశిస్తూన్నాను.

ఇట్లు

**పర్రె రాశేశం,**

అధ్యక్షులు,

**తెలంగాణా ఎన్.జి.ఓస్. యునియన్,**

**కరీంనగర్ జిల్లా**

## సందేశము

శ్రీ కరముకొండ రాజనర్సయ్య గారిచే రచించ బడిన గంగా పుత్రుల (గాంగేయుల) చరిత్ర పరిశోధనాత్మకమైనది. మన కులానికి చెందిన ప్రతి ఒక్కరు అవశ్యము తెలుసుకోదలచిన అనేక విషయాలు ఇందు కలవు మన కులం ఎలా వచ్చింది? మన పూర్వీకులెవరు? మన వంశనామాలు ఎలా ఏర్పడ్డాయి? మన ఇంటి పేర్లు ఎలా వచ్చాయి. మన ఆచార వ్యవహారాలేమిటి? అన్ని అంశాలను, సమగ్రంగా, పరిశోధించి వ్యక్తీకరింప బడ్డాయి. ఒక రకంగా ఇది గంగా పుత్రుల " విజ్ఞాన సర్వస్వంగా " పేర్కొనవచ్చు గంగా పుత్ర సంఘాలు విధిగా ఈ గ్రంధాన్ని తమ అందు బాటులోకి తెచ్చు కోవాలి. ఇందులో వ్రాసిన "కుల గీతం"(మాగంగా తల్లి) ప్రతి సంఘ సమావేశానికి ముందు అవశ్య పఠనీయం. పుస్తక ముద్రణకు, దాతలు, కుల సంఘాలు ముందుకు వచ్చి రచయితను ప్రోత్సహిస్తారని ఆశిస్తు - అభిలశిస్తూ

మీ

**బి. బాలయ్య**

బి.యస్‌సి. యం.ఎ. తెలుగు

రిటైర్డ్ ప్రిన్సిపాల్

ప్రభుత్వ డిగ్రి కాలేజి నిజామాబాద్.

# సందేశము

శ్రీ కరముకొండ రాజసర్సయ్య గారు ఉపాధ్యాయ పదవిని నిర్వహించుచు గంగాపుత్ర సంఘమునకు ఎంతయో సేవచేయుచూ నిరంతరం శ్రమ పడి గంగాపుత్ర సమగ్రచరిత్రను సేకరించినారు. బెస్త, బోయి, గూండ్ల వారిపై పరిశోధించిన క్రమము చాలా శ్లాఘనీయము.

గంగాపుత్రుల వంశములు, గోత్రములను తెలిసికొనుటకు అనేక గ్రంథములను పరిశోదించి సమగ్ర చరిత్రను గంథ్రరూపంలో వెలువరించుటకు గావించిన కృషి ప్రశంసనీయము.

వీరు వ్రాసిన " మా గంగతల్లి" అను గేయము గంగా పుత్రులు తమ కార్యక్రమములను ప్రారంభించు సమయమున సమావేశములలో పఠించుట ముఖ్యమని భావించుచున్నాను.

ఆధ్యాత్మికముగా వీరు అనేక కార్యక్రమములు చేపట్టి గ్రామ శిథిలా శివాలయమును పుననిర్మాణము గావించుచున్నారు. వీరి గ్రంథమును ప్రతి గంగాపుత్రుడు చదివి ఆశయాలను ఆచరణలోనికి తీసుకొస్తారని ఆశిస్తూ.. భగవంతుడు వీరికి ఆయురారోగ్యములు ప్రసాదించగలరని ప్రార్థిస్తూన్నాను.

ఇట్లు

**బంగారు రామచంద్రము**

యం.ఏ.యం.యడ్., (రిటైర్డ్ ప్రిన్సిపాల్,)
1. యం.ఏ. లిటరేచర్,
2. యం.ఏ.ఫిలాసఫి
3. యం. ఏ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
**కాజీపేట గంగాపుత్ర సంఘ అధ్యక్షులు**

## సందేశము

శ్రీ కరంకొండ రాజనర్సయ్య గారు " గంగపుత్ర సమగ్ర చరిత్రకు" ఎన్ను కొన్న విషయాలు పరిశోధనాత్మకంగా విపులీకరించి వ్రాసినారు. ముఖ్యంగా కులస్థులకు ఏదో అందించాలనే తపనతో పలుసంవత్సరాలు, ఎందరెందరినో ఓపికగా సంప్రదించి, ఎన్నో గ్రంథాలను, పురాణాలను చదివి కావలసిన విషయాలను జిజ్ఞాసతో క్రోడీకరించి, ఒక పుస్తకరూపం ఇచ్చినారు. ఇది మనకులానికి చంద్రునికో నూలుపోగులాంటిది.

సంఘమును ప్రేమించుమన్నా! అను గేయములో " సంఘం మంటే ఐకమత్యం. ఒంటి మనిషి చేయలేనిది, జంటకూడిన చేయగలమూ మంచి యన్నది పెంచు మన్నా! మానవత్వమే చూపుమన్నా"! అను వాక్యాలు సంఘీయులకు ప్రభోదాత్మకంగా యున్నవి. దక్షిణ భారతదేశంలోని పలురాష్ట్రాలలో నేను ఎన్నో మార్లు వలుదేవాలయాల సందర్శించి నప్పుడు పూజారిగారు అడిగిన ముఖ్యవిషయము గోత్రము ఒక్కటే. మరి ఈ గోత్రం విషయం ఎందరికి తెలుసు? శుభా శుభకార్యాలలో గోత్రం అడిగినప్పుడు ప్రక్క వారి వైపు ప్రశ్నార్థకంగా చూడడం, ఇంటి పేరునే గోత్రముగా చేప్పుకోవడం ఎన్నో సందర్భాలలో ప్రత్యక్షంగా వినడం జరిగినది. ఈలాంటి చాలా విషయాలు అనగా కులం, గోత్రం, వంశం, వృత్తి పరమైన కులవర్గాల, చాలా వింత గొలిపే ఇంటి పేర్లు వాని పుట్టుపూర్వోత్తరాలను చక్కగా వివరించినారు.

వీరిని ఆదరించి, ప్రోత్సహించి, ముద్రనకు తగిన సహాయసహకార మందిచడమే గాక, ఇట్టి పుస్తకాలు ప్రతి ఇంటిలో, ప్రతిసంఘములో యుండవలసి యున్నది. వీటిని చదివిన మన కులసోదరులు ఎంతో ప్రేరణ పొంది మరిన్ని విషయాల సమకూర్చి విపులంగా వ్రాయగలరని నా ఆశాభావం.

**డాక్టరు కరంకొండ శ్యాముసుందర్**
రిటైర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్/
సీనియర్ మెడికల్ ఆఫీసర్
డిపార్టు మెంటు ఆఫ్ ఇండియన్ మెడిసిన్స్
మరియు హోమియో పతి
హైద్రాబాద్ - ఆంధ్రప్రదేశ్
జమ్మికుంట, జి॥ కరీంనగర్.

## సందేశము

గౌరవ ఆప్త మిత్రులు, సహ ఉపాధ్యాయులైన శ్రీ. కరంకొండ రాజనర్సయ్య బి.ఎ.బి.ఎడ్. గారి నిశిత పరిశోధానాత్మక ఈ గ్రంథము లో యావత్ భారత్ దేశములోని గంగ పుత్రులు, వారి వివరాలు "గోత్రముల వివరణ" చాలా చక్కగా యున్నది. ఈ గోత్రములు ఏర్పడటానికి వారి మూల పురుషులైన పురాణ పురుషుల ప్రాశస్త్యము, ఏ యే పురాణములలో యున్నవో సమగ్రముగా అవలోకన చేసి వ్రాసినారు. బాల్యము నుండి యే పరిశీలనాత్మక దృష్టి గలిగిన వీరి తండ్రి యగు కీర్తి శేషులు మీనయ్య గారి నుండి ప్రతి విషయములో ప్రేరణ పొంది ఒక నిశ్చితాభిప్రాయమునకు రావటము అబ్బినది. వీరి తొలి రచన " ఇల్లంద శ్రీ సీతారాముల స్థల పురాణము" సరళ భాషలో కడు కమనీయముగా యున్నది. మచ్చునకు వీరి " మాగంగ తల్లి " అను గేయములో స్వచ్ఛమైన సర్వులు మెచ్చదగు శైలిలో " మత్స్యముల, ముత్యముల, రత్నరాసులను, మాకిమ్ము తల్లీ" ఎంతో రమ్యముగా యున్నది. సందర్భాను సారము వీరు రచించిన ఎన్నియో గేయములు నేను చదివి యున్నాను. యతి, ప్రాసలతో ఉపదేశాత్మకముగా భక్తి ప్రపత్తులతో సామాన్యులకు అర్థమగు రీతిలో మిక్కిలి భావ గాంభీర్యము కలిగి యున్నవి. కాని ఆర్థిక సహకార లోపము వల్ల పుస్తక రూపములో వెలువరించ లేక పోయిరి. వీరిలో దైవ భక్తి మెండు. ఆబాది జమ్మికుంటలోని పురాతన జీర్ణ దేవాలయ పున రుద్దరణకు కృషి చేయుచునే యున్నారు. పవిత్ర ధార్మిక సంస్థ "రాధస్వామి సత్ సంఘ" సమాజము లో వీరు క్రియా శీలక సభ్యులు. చిన్న పిల్లల విద్యార్థుల యెడ వీరి కున్న ప్రేమ ఆధరాభి మానములు కడు శ్లాఘ నీయము. మును ముందు ఇంకా యెన్నియో గ్రంథములు రచించి సమాజ శ్రేయస్సు కై అందించాలని, వీరు,వీరి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అశిస్తూ.

మీ మిత్రులు

**డింగరి ఉపేంద్రాచార్యులు** యం.ఎ.బి.ఎడ్.

హింది విద్వాన్ - సాహిత్య రత్న

అధ్యక్షులు : డింగరి గోపాల రత్నమ్మ

మెమోరియల్ ధార్మిక కళాశ్రవంతి

కొత్తపల్లి - జమ్మికుంట.

## సందేశము

శ్రీ కరముకొండ రాజనర్సయ్య గారు మా స్వగ్రామము మైన జమ్మికుంటలో పుట్టి పెరిగి నందున మాకు చిర పరిచితులు. ఈ గంగపుత్ర సమగ్రచరిత్ర చాలా అద్భుతముగా యుండి మాకెంతో గర్వ కారణముగా యున్నది. వీరు ధార్మిక భావనలు కలిగి ఎల్లప్పుడు సంఘసేవలో నిమగ్నమై యున్నారు. మా గ్రామములోని శిథిల శివాలయమును పునర్నిర్మాణము చేయించుచు చక్కదిద్దు చున్నారు. గ్రామములో ఎంతో మంది పెద్దలు, ధనవంతులు యుండి కూడా వారు చేయలేని పనిని వీరు చేయుచు మంచి గౌరవమును పొందుచున్నారు. ఇంటి పేర్లను సేకరించి పరిశోధనగావించి గోత్రాలకు మూల పురుషులైన ఋషుల పేర్లతో గోత్రాలను నిర్ణయించుట వీరి రచనతో మొదటి సారిగా నేను తెలుసుకున్నాను. చాలా మంది మిత్రులు మన పెళ్ళిల్లకు వచ్చి, వధూవరుల గోత్రాలు ఒక్కటేనని తెలిసి నవ్వేవారు. ఈ పుస్తకము ద్వారా మన సంఘీయులలో యున్న ఒక గొప్ప గోత్ర సంబంధ మైన సంషయము తీరి పోయినది.

వీరికి ఇప్పుడు 72సం॥లు. వీరు యిప్పుడు కూడా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యముగా యున్నారు. ఈ వయస్సులో యుండి కూడా మన కులము గురించిన విషయముల పరిశోధించి వివరములతో కూడిన ఈ పుస్తకమును అందించి నందులకు అభివందనములు వీరికి గ్రంథ ముద్రణలో అందరు సహకరించి, ఈ గ్రంథమును అందరు అందు బాటులోకి తెచ్చుకుంటారని ఆశించు చున్నాను. వీరు ఇంకా, ఇంకా, మనకుల అభివృద్ధి కోసము పాటుపడాలని, ఆయనకు ఆయురారోగ్యములు యివ్వాలని భగవంతుని ప్రార్థించు చున్నాను.

ఇట్లు

**మద్దెర్ల మల్లయ్య**

బి. ఇ. (మెకానిక్)

భారత రైల్వే సేవలో రిటైర్డు మెకానికల్ ఇంజనీరు,
రాఘవేంద్ర నగర్ వారసీ గూడ, సికింద్రాబాదు.

## అభినందన

మన కులంలో బెస్త, బోయి, గంగపుత్ర, గూడ్ల, జాలరి, పల్లేకారు, మొదలగు ఎన్నో శాఖలు గలవు. ఎన్ని శాఖలు వున్నా కులము మాత్రము ఒక్కటే. అన్ని శాఖలవారికి ఈ "గంగపుత్ర సమగ్ర చరిత్ర" ఉపయోగపడుతుంది. పూజలు వ్రతాలు, పెండ్లి, పెరాంటలలో వధూవరుల మరియు కులమంతా ఒకే గోత్రమును, చెప్పుకొనుటను నేను 60 సం॥రముల నుండి చూస్తున్నాను. అది సరియైనది కాదు.

ఎలాగైనా ఋషుల నామాలతో గోత్రాల గంథమును చేయాలని తపనపడుచున్న నాకు ఒక రోజు శ్రీ రాజనర్సయ్య రిటైర్డు టీచర్ గారు తారసపడి వారు వ్రాసిన గంగపుత్ర సమగ్రచరిత్ర గంథములోని కొన్ని విషయాలు చదివి వినిపించినారు. వారు ఎందరో ఋషుల చరిత్రలు, పూరాణ గ్రంథాలు సాంఘిక చరిత్రలు పరిశోధక గ్రంధాలు జివోల పరిశీలించి ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల ఇంటిపేర్లను బహుగా సేకరించి వానిని అక్షరక్రమములో విభజించి ఋషుల నామాలతో 25 గోత్రముల ఈ గ్రంధములో చేకూర్చినారు. ఈ గ్రంథం చాలా సమంజసమైగా యున్నది. గోత్ర, వంశ నామాలకై తపన చెందే నామనస్సు దీనితో కుదుటపడినది. ఇట్టి పుస్తకమును అధించినందులకు వారికి మనమెంతో రుణపడియున్నాము.

ఎన్నో కోట్లు సంపాదించినా దేశానికి అధినేత అయినా ఒకరోజు శూన్య హస్తాలతో పోకతప్పదు. ప్రపంచములో అందరికంటె గొప్ప వారు, ఎవరు అనిన, దైవసానిధ్యము పొందినవారే గొప్పవారు. మానవ జన్మ ఎత్తినందుకు పితృ ఋణము, ఋషి ఋణము, దైవ ఋణము తీర్చుకొనుట మానవ విధియై యున్నది. లేనిచో 84 లక్షల జీవుల జన్మల అధోగతి పాలుగాక తప్పదు.

శ్రీ కె. రాజనర్సయ్యగారు చిన్న నాటినుండి సత్య సంధులు, నీతి, న్యాయం, ధర్మమును పాటిస్తూ, పరోపకారము చేస్తూ, దాన ధర్మముల అచరిస్తూ, దైవ కార్యాలలో, సత్ సంఘాలలో, పాల్గొనుచు, కులజనోద్ధరణ చేయుచున్నారు. ఇల్లంద శ్రీ సీతారాముల స్థల పురాణమును వ్రాసిరి. నేడు గంగపుత్ర సమగ్ర చరిత్రను సమకూర్చిరి. కావున వారికి నాహృదయ పూర్వక ధన్యవాదములు.

ఇట్లు

**డా॥ బక్కిన బోయిన కనకయ్య**, తండ్రి. నర్సయ్య,

**మందమఱ్ఱి**, జిల్లా: ఆదిలాబాద్.

# సందేశము

స్వాతంత్ర్యానంతర కాలమున సమాజములో నొక చైతన్యము జాగృత మైనది. విద్యా విజ్ఞానములకు దూరముగా యుండి నిరుపేద జీవనములు గడుపుచు మ్రగ్గిన అనేక వర్గముల వారు అభివృద్ధి మార్గము నంది పుచ్చు కున్నారు. తమ తమ వర్గముల యుత్పత్తి వికాసముల పట్ల జిజ్ఞాసయు ప్రబలినది. ప్రత్యేక వర్గములుగా గుర్తింప బడుట ద్వారా వేగముగా అభివృద్ధి సాధించుటకు అవకాశములు పుష్కలమని భావించ బడు చున్నది. ఈ నేపథ్యములో తమ వర్గమునకు సంబంధించిన ప్రాచీనత, చారిత్ర క ప్రాధాన్యత, ప్రాశస్త్యములను వెలుగు లోనికి తేవలయునను కాంక్షయు సహజముగానే నసలెత్తినది.

మా మామగారు శ్రీ యుతులు కరముకొండ రాజనర్సయ్య గారు విశ్రాంత ఉపాధ్యాయు లీ చైతన్యముచే ప్రేరితులై అనేక సంవత్సరములు శ్రమించి అనేకమంది పరిశోధకుల గ్రంధములు పరిశీలించి, ప్రాచీన ఐతిహాసిక, పౌరాణిక, గ్రంథముల పఠించి గంగపుత్రుల " సమగ్రచరిత్రను " లిపి బద్ధం చేయుట ముదావహము. వారు సేకరించిన సమాచారము, చూపిన ప్రమాణములు బహుధా ప్రశంస నీయము ప్రత్యేకించి రాష్ట్రాల వారిగా గంగపుత్రుల తెగలు వారి యభివృద్ధికి జరిగిన ప్రయత్నములు మొదలగునవి బహుళ శ్రమకోర్చి సేకరించ బడినది. గంగపుత్రులీ గ్రంథస్థ విషయములను తమ వర్గపు భవిష్యదభివృద్ధికి సోపానములుగా నుపయోగించు కొందురు గాక. శ్రీ రాజనర్సయ్య గారు భక్తులు, నిరంతరం ఏదో అలోచించు చునేయుందురు. వారు మరిన్ని భగవద్భక్తి, దేశ భక్తి ప్రేరక రచనలు చేయాలని ఆశిస్తూ

**- పాక రాజమౌళి**

(బి.ఓ.ఎల్. తెలుగు పండిత్ శిక్షణ.
యం.ఎ.ఆంగ్లము. బి.ఎడ్.
విశ్రాంత ఉపాధ్యాయులు కరీంనగర్,
ప్రాంతీయ సహాయ కార్యదర్శి,
సరస్వతీ విద్యా పీఠం (రి),
ఆంధ్రప్రదేశ్.

# మొదటి భాగము

## మా గంగ తల్లి

మా గంగ తల్లికి పసుపు కుంకుమలు
మా కన్న తల్లికి మంగళారతులు
గల గలా గంగోత్రి హిమవంతు పుత్రి
విష్ణు పాదమ్మున జనియించి తీవు
శంభుని ఆలివై శిర మెక్కినావు ॥ మా ॥

ఋష్యాది వందిత ఆశ్రిత మాతవు
భరత జన పవిత్ర గంగవై నీవు
మంచు కొండల నుండి ఏతెంచి భువికి
మహా సముద్రము దాక వివిధ రూపులుగ
ప్రవహించు మాయమ్మ మాగంగ తల్లి ॥ మా ॥

గుహుడు దాశరాజు సతి మత్స్యగంధి
గాంగేయులంత నీ ఒడిని జీవింప
పాప హారివమ్మ పతిత పావనివి
మత్స్యముల ముత్యముల రత్న రాసులను
మాకిమ్ము తల్లి మాకన్న తల్లీ ॥ మా ॥

**సూచన: సంఘు సమావేశములో పై గేయమును ప్రార్థన గా ఆలపించగలరు**

## సంఘమును ప్రేమించుమన్నా!

సంఘమును ప్రేమించు మన్నా!
ఐక్య మన్నది పెంచు మన్నా!
సంఘ మంటొక మనిషి కాదు.
సంఘ మంటె ఐక మత్యము
ఒంటి మనిషి చేయ లేనిది
జంట గూడిన చేయ గలము ॥ సంఘ ॥

అందరి మేలు కోరు మన్నా!
స్వార్థపు కలలు మాను మన్నా!
మంచి యన్నది పెంచు మన్నా!
మానవత్యమె చూపు మన్నా!
ఈ సంఘము మనందరి దన్నా!
సంఘసేవ చేయవలె నన్నా! ॥ సంఘ ॥

"సహృదయముతొ ప్రేమించు నీవు ప్రేమించ బడుతావు"

శ్లో॥ సంతతి ర్గోత్ర జనన కులాన్యభి జనాన్వయౌ వంశోన్వవాయ సంతానః
అమరకోశము, అమరసింహుడు

ఈ పైశ్లోకమువలన, సంతతి, గోత్రము, జననము, కులము, జనుల పుట్టుక, వంశమునకు సంబంధించిన, సంతానం మొదలగున వన్నియు యొక్కటేనని తెలియుచున్నది.

**1. కులం యనగా నేమి?**

ఒకేతీరు వృత్తిని చేపట్టి, ఒకేతీరు సాంప్రదాయాలు, పెండ్లిపేరంటాలలో, నడవడిలో, ఆచార వ్యవహారాలలో, సంబంధ బాంధవ్యాలలో ఇచ్చి పుచ్చుకునే తీరు తెన్నులలో ప్రత్యేకతలు కలిగియున్న ఒక సమూహమును కులమని పిలుతురు.

దేవి భాగవతము స్తోత్రము

కులం అంటె చేసే పనిని బట్టి వచ్చినది. మానవుడు సంఘ జీవి. తమ మనుగడ కోసం వివిధ పనులను చేపట్టి, జీవితము సులభ తరము జేసు కొనెను. అందుకై తాను జేసిన పనిని కులం యని పిలిచిరి. అదియే వృత్తియై యుండెను. ఆ వృత్తి యొక్క పర్యాయ పదమే కులం. వృత్తులు లేక పనులు ప్రపంచ మంతట గలవు. మన దేశంలో అస్సాంలో తప్ప ఇట్టి పనులను కులాలు గా పిలుచు చున్నారు.

వడ్రంగము, కమ్మరి, కంచరి, కంసాలి, శిల్పి మొదలగు వృత్తుల వారు ఐదుగురు ఒకే తండ్రి కుమారులని, అన్నదమ్ములని తలకొక పనిని చేపట్టిరని కందుకూరు వీరేశలింగం పంతులు గారు "మాక్మిలన్" అను మొట్ట మొదటి తెలుగు వాచకములో వ్రాసిరి.

బావాజాలు, సన్యాసులు, శారదకాండ్రు, మందుచ్చుల వాండ్లు, కాటి పాపలవాండ్లు అను ఐదు వృత్తుల వారు ఒకే కులమునకు చెందిన వారైనప్పటికి ఎవరి వృత్తిని వారే జేసి కొందురు. పెండ్లి పేరంటాలు ఒకే వృత్తి చేయు వారిలో చేయుట పరిపాటైనది. కావున కులం అంటే బ్రతుకు దెరువు కోసం చేసే పనికి పర్యాయ పదము యని తెలియు చున్నది.

## 2. గోత్రము యనగా నేమి?

గోత్రము యనగా సంతతి పుట్టుకను, మూలమును తెలియ జేయును. బ్రహ్మాది దేవతల మనస్సంకల్పముచే జనన మొందిన ఆది మానవుల, మనువుల, ప్రఖ్యాత ఋషుల, ఏదో యొక సంఘటనకు మూల పురుషుని, యొక వృత్తిని మొదట చేపట్టిన మూల పురుషుని పేర గోత్రముండును. కొన్ని వర్ణముల వారికి మాత్రమే ఋషుల గోత్రము లుండెను. మిగితా వర్ణముల వారికి కుల గురువుల పురోహితుల గోత్రములు, వంశ నామములు ఇంటిపేర్లు, గోత్రములు గా సంక్రమించునని తెలియుచున్నది. "అపస్తంబఋషి" సూత్రాను సారముగా గోత్రము తెలియని వారు తమ కుల గురువుల, పురోహితుల, గోత్రమును, వంశ నామమును గోత్రముగా చెప్పుకోవచ్చునని కలదు.

ఆంధ్రవిప్రులు - గోత్రములు - ఇంటిపేర్లు అను గ్రంథము పేజి నెం॥ 87,96.

నన్నయ గారిగోత్రము గురించి ఈ దిగువ విధముగా గలదు. ఆపస్తంబ సూత్రు ముద్గల గోత్రు సుజను నన్నపార్యుండు.

ఆంధ్ర మహాభారతము - ఆదిపర్వము - ప్రథమాశ్వాసము

## 3. వంశ ము యనగా నేమి?

వంశ మనగా ఒక ఇంటి పేరుకు ఆధారమైన మూలమును, మూలపురుషుని, కర్తను వాని పుట్టు పూర్వోత్తరములను వంశమని పిలుతురు. పూర్వం సూర్య వంశ రాజులని, చంద్ర వంశ రాజులని యుండిరి సూర్య వంశ నమునకు మూల పురుషుడు ఇక్ష్వాకుడు, చంద్ర వంశ మునకు మూల పురుషుడు పురూరవుడు ఇతడు షట్ చక్రవర్తులలో యొకడు. శ్రీ రామ చంద్రుడు ఇక్ష్వాకు వంశస్తుడు. పాండవ కౌరవులు, యాదవులు, చంద్ర వంశమువారు. ఈ దిగువ విషయమును పరిశీలించిన వంశ కర్తల విషయము తెలియును. " హిమకరుందొట్టి పూరు, భరతేశు, కురుప్రభు, పాండు, భూపతుల్ క్రమమున వంశ కర్తలనగా మహినొప్పిన."

పూరు, భరతేశు, కురుప్రభువు, పాండురాజా మొదలగు వారు ప్రఖ్యాతులు వంశ కర్తలైనట్లు తెలియుచున్నది.

ఆంధ్ర మహాభారతం - ఆది పర్వము - ప్రథమాశ్వాసము

ఇంద్రోత్సవంబున నతి ప్రీతుండైన యింద్రు వరంబున ఉపరి చరుండు, బృహద్రథ, మణివాహన, సౌబల, యదు రాజన్యులనెడి కొడుకుల నేవురం బడసి వారల బెక్కు దేశంబుల కధి పిక్తులన్ జేసిన, నయ్యేవురు వాసవులు వేరు వేరు వంశ కర్తలై పరిగి రట్లు

ఆంధ్రమహాభారతం - ఆదిపర్వం - తృతీయశ్వాసము.

వై వస్వతుండను మనువు వలన బ్రహ్మ, క్షత్రియ, వైశ్య శూద్రాదులైన మానవులు పుట్టిరి. మరియు వానికి వేన ప్రముఖులైన రాజు లేబంద్రు బుట్టి వంశ కరులైరి.

ఆంధ్రమహాభారతం - ఆదిపర్వం - తృతీయశ్వాసము.

## 4. బెస్త యనగా నేమి?

బెస్త అనేపదము " పరిషియన్ " పదమైన "బెహిస్తి" నుండి వచ్చినదని (ది కాస్టుస్ అండ్ ట్రైబ్సు హెచ్. ఈ. హెచ్. ది నిజామ్ డొమినియన్) అనే పరిశోధక గ్రంధమును వ్రాసిన " శ్రీ సయ్యద్ సిరాజుల్ హసన్ గారు వ్రాసిరి. దాని ప్రతి ఇందులో వ్రాయబడినది. దక్షిణ భారత దేశమును క్రీ॥శ॥ 1336 సం॥ నుండి క్రీ॥శ॥ 1956 సం॥ వరకు బహమనీ సుల్తానులు గోలకొండ నవాబులు, నిజాం రాజులు ఇంకా ఎందరో ఇతర సుల్తానులు పరి పాలించిరి. జాలర్లు తమ సంపాదన యైన మత్స్యములను, ముస్లిం వాడలలో కూడా అమ్మెడివారు. ముస్లిం-లకు చేప లంటె చాలా ఇష్టము. చని పోయిన చేపలనైనా వారు తింటారు. భగవంతుడు (ఖుదా) ఆది యందే చేపలను " హలాల్ " చేసినాడని, వాని మొప్పలు హలాల్ చేసినట్లే యుండునని "ఖురాన్ షరీఫ్" ధృవ పరిచినదని చెప్పుదురు. అందు చేత తెలుగు దేశం లోని ముస్లిం స్త్రీ లకు తెలుగు రాక, జాలరి స్త్రీలకు ఉర్దు రాక వారు మచిలీ బేస్తె యంటె వీరు బేస్తె యని సైగలతోనే వ్యవహ రించెడివారు. రాను రాను బేస్తే యను ఉర్దు పదము మారి బెస్త యను పేరు స్థిర పడెను. ఆనాడు ముస్లిం సుల్తానులు పరిపాలించిన ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో మాత్రమే యిప్పుడు బెస్త యనే నామము వాడ బడుచున్నది.

## 5. బోయి యనగా నేమి ?

బోయి యంటే పద సామ్యమును బట్టి తెలుగు ప్రాంతములోని "బోయ" యనే వేటకాని తెగనుండి రావచ్చునని, కాని వృత్తిని బట్టి, ప్రవృత్తిని బట్టి కాదని " శ్రీ సయ్యద్ సిరాజుల్ హసన్ గారు " అభిప్రాయ పడిరి. బోయి అంటె చేపలు పట్టుట, పడవలునడుపుట పల్లకీలు మోయు వృత్తి గలవారని నుడివిరి. బోయి అనే పదం బోయ్ (Boy) అనే ఆంగ్ల పదము భ్రష్టమై ఉర్దు పదముతో మిలితమై బోయిగా మారిన దని సురవరం ప్రతాపరెడ్డి గారు తమ " ఆంధ్రుల సాంఘిక చరిత్ర " లో వ్రాసిరి. ఆంగ్లేయులు వ్యాపార నిమిత్తము భారత దేశమునకు సముద్ర మార్గము ద్వారా వచ్చిరి. వారి ప్రాథమిక అవసరాలు తీర్చుటకు యొక వ్యక్తి కావలసి యుండెను. అప్పుడు వారికి అందు బాటులో యున్న వారు బెస్తలే, కావున వారి పిల్లలను ఆంగ్లేయుల పని పాటలకై నియోగించిరి. పిల్లలను వారు తమ భాషలో బోయ్ (Boy) యని పిలిచెడి వారు. ఆ మాట భ్రంశమై ఉర్దూ ప్రభావముతో బోయిగా మారిన దని చెప్పుదురు. "శ్రీనాథ మహాకవి తమ పల్నాటి వీర చరిత్ర" లో ఈ దిగువ విధముగా గానము జేసెను. బోయ వారము మేము, పూర్వంబు నందలి భుజముల కాయలు పూని కనుగొనుడి, యని, బాల చంద్రుడు యుద్ధ భూమిలో వీర విహారము చేయు చుండగా బోయిలు, మేము పల్లకీ మేనలు మోసే వారమని, మా భుజముల పైయున్న కాయలు చూడండని యనగా వారిని వదిలి వేసెను. బోయ యనే పదము " వేట " చేయు వారని " శికారు" చేయు వారని అది క్రమముగా బోయిగా మారిన దని చెప్పుదురు. మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, గుజరాత్, మేఘాలయ, మిజోరమ్ రాష్ట్రాలలో భోయ్ అనే ఆంగ్ల పద పలుకు బడి తోనే ఇప్పటికి పిలువ బడుచున్నారు. " భోజరాజు సంతతి వారమని" కొందరు చెప్పు చున్నారని సురవరం వారు వ్రాసిరి. రాయచూరు జిల్లాలో " సుర పురమను" (బేండర్ ) బోయ సంస్థాన మొకటి యుండెడిదని, క్రీ॥శ॥ 1857 సంవత్సరము సిపాయి విప్లవం తరువాత ఆ సంస్థానము లేకుండ పోయెనని వారు తమ సాంఘిక చరిత్రలో వ్రాసిరి. ఆసుపత్రుల వార్డులలో మొదట పిల్లలనే యుంచిరి. కాని ఇప్పుడు పెద్ద వారిని కూడా వార్డు బాయిగా పిలుచు చున్నారు. వేట కాండ్రైన బోయ తెగ వారు గ్రామాలలో చేరి వ్యవసాయం, కూలినాలి పని,

ఇతరమైన వృత్తుల చేపట్టి జీవించు చున్నారు. వృత్తి ప్రవృత్తి రీత్యా వారు వీరు వేరు వేరుగా యుందురు. వారికి వీరికి ప్రతి విషయములో ఏలాంటి పోలిక యుండదు.

## 6. పరికేటి యనగా నేమి?

బెంగాల్ ప్రాంతంలో "పరక్కాయేరు" అను మానేరు, మున్నేరు మూసి లాంటి చిన్ననది యొకటి కలదు. దానిపై ఇప్పుడు అడ్డు కట్ట కట్టి "పరక్కాబరాజ్" యని పిలుచు చున్నారు. ఆ యేరు నాధారముగా, దాని పరిసర ప్రాంతములో జాలర్లు నివసించేవారు. వరదలు, ముంపులు, కరువులు, కాటాకాలు తరుచు వచ్చుటచే ఆరు, ఏడు శతాబ్దాములనుండి ప్రజలు వలసలు వెల్లుచుండిరి. ఆ పై ప్రాంతమైన ఆస్సాంలోని గౌడ దేశము నుండి మాజి ప్రధాని దేవగౌడ పూర్వులు కర్నాటక ప్రాంతానికి వలస వచ్చుట చేతనే "గౌడ" యనే పదము స్థిరపడెనని సురవరం వారు వ్రాసిరి. కల్లుగీత పని వారందరు ఆప్రాంతంనుండే వచ్చుట చేతనే గౌడ, గౌండ్ల అనే పేరు నిలిచినదని చెప్పవచ్చును. అదే విధముగా పరక్కాయేరు పరిసర ప్రాంతముల నుండి ఒరిస్సా,తెలుగు ప్రాంతములకు బెస్తలు వలస వచ్చి తమ యునికిని తెలుపుటకు పరక్కాయేటి వారమని చెప్పుకొనిరి. అది క్రమముగా పరక్కేటి, పరికేటి, పరికిటిగా మారి పోయెనని చెప్ప వచ్చును. ఇట్టి బెస్తలే కరీంనగర్, నల్గొండ, జిల్లాలలో అధికముగా గలరని సురవరం వారు తమ ఆంధ్రుల సాంఘిక చరిత్రలో వ్రాసిరి.

## 7. గూల్ల యనగానేమి? (నీల్ల బందు)

పూర్వం గూల్ల వర్గమువారు చిన్నచిన్న గూల్ల లాంటి గుడిసెలలో నివసించెడివారు. కొన్ని చిన్న జంతువుల, కోళ్ళలాంటి పక్షుల పెంచుచు వానికి ప్రత్యేక గూళ్ళను ఏర్పాటు చేయుటచే వీరిని గూళ్ళ వారని (నీల్లబందు) పిలిచెడి వారు. వీరు పడవలు, దోనెలు, పుట్టీలు, నదులలో, కాలువలలో నడుపుదురు. జాలరి వృత్తిని కూడా చేయుదురు. వీరు ఎక్కువ సమయం నీటి ఒడ్డున గడుపుటచే నీళ్ళ బంధులని కూడా పిలుస్తారు. వ్యవసాయం కూలి పనులను కూడా చేయుదురు. వీరిలో చాలా మంది పల్లెలో నివసిస్తు, విద్య లేమిచే ఆనాగరికులుగా

యున్నారు. ఇప్పుడిప్పుడే విద్య నభ్య సిస్తు, ఉద్యోగాలు కూడా చేయు చున్నారు. ఈ తెగ వారు నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాలలో అధికముగా గలరని సురవరం వారు వ్రాసిరి.

## 8. గంగపుత్ర యనగా నేమి?

గంగ పుత్ర యనగా గంగ యొక్క సంతాన మని, గాంగేయులని అర్థము. భీష్ముడు గంగా పుత్రుడు, గాంగేయుడు. హైదరాబాద్ రాష్ట్రంలోని బెస్త, బోయి, గూల్ల, పరికేటి, నీళ్ళ బంధులు, మాహిగీర్ అని వివిధ నామములతో పిలవబడే బెస్తలందరిని ఒకేనామముతో పిలుచునట్లుగా క్రీ॥శ॥ 1934 సంవత్సరమున కొందరి పెద్దల సహకారముతో గంగ పుత్ర "కులపితా మహుడు" కీ॥శే॥ సందిరి బాలయ్య గారు ఒక సంఘమును స్థాపించిరి. దానికి వారు గంగపుత్ర సంఘమని నామమిడిరి. సందిరి బాలయ్యగారు ఒక సారి కాశియాత్ర జేసిరట, అప్పుడు సంఘ నామము గురించి అక్కడి పండితులతో ప్రస్తావించగా వారు గంగపుత్ర నామమును సూచించిరని చెప్పుదురు. అదియే సంఘ నామమయ్యెను. అనాటి నుండి సంఘ ప్రచారమునకై అనేక కర పత్రములు ప్రచురించి, "గంగాజ్యోతి" యను మాస పత్రికను నడిపి, గ్రామాలు, తాలూకాలు, జిల్లాలు, పురములు, పట్టణములు తిరిగి ప్రచారము గావించిరి. క్రీ॥శ॥ 1954 జూన్ లో ఒక గొప్ప రాష్ట్ర మహాసభను జరిపిరి. క్రీ॥శ॥ 1956 సంవత్సరములో ఒక నియామవళిని రూపొందించి, 51/56 నెంబరుతో రిజిష్టరు చేయించిరి. ఆ సంఘమునకు "ప్రదేశ్ గంగపుత్ర సంఘమని" పేరిడిరి. ప్రస్తుతము ఆ సంఘమునకు **శ్రీ ఎ.యల్. మల్లయ్యగారు** అధ్యక్షులుగా గలరు. శ్రీ కాపర్తి కృష్ణగారు ఆంధ్రప్రదేశ్ గంగ పుత్రసంఘ మను పేర (సాంప్రదాయ మత్స్యకారుల మాతృసంస్థ) ను క్రీ॥శ॥ 1988 సం॥లో 65/88 నెంబరుతో నూతన సంఘమును రిజిష్టరు చేయించిరి. దానికి వారు అధ్యక్షులుగా యున్నారు.

## 9. జాలరి యనగా నేమి?

హిమాలయ పర్వతము నుండి జలగా పారుచు నేలపై బడిన గంగాదేవిని, జాలు బారు గంగా యని, జాలారు గంగా యని పిలుతురు. జాలారు యనగా పారుచున్న నీరు యని గంగా యనగా నీటికి పర్యాయ పదము గావాడబడు

చున్నది. నీరు ఆధారముగా యున్న సముద్రము, ప్రాజెక్టులు, చెరువులు, నదులు, కాల్వలలో పడవలు, దోనెలు, పుట్టీలు, ఓడలు నడుపుచు జలచరములైన చేపలు వివిధ రకముల ఉత్పత్తుల పట్టి అమ్ముకొని జీవించు వారిని జాలర్లందురు. జలములో జల చరముల పట్టు ఉపకరణమును" జాల్ "యని యందురు. జాల్ యనగా వల యని అర్థము. ఇట్టి వృత్తి చేయు వారిని ప్రాంతమును, దేశమును, బాషను బట్టి వివిధ నామములతో పిలుచు చున్నారు. జాలరి యను పేరు మనదేశములో అనాధిగా వచ్చు చున్నది. మత్స్యకారులలో విశాఖ పట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో జాలరి అనే ఉపకులము వారు గలరు. పుట్టుకతో మత్స్యకారుల సంతతి వారందరు జాలర్లని మత్స్య సహకార సంఘ నియమావళి తెల్పుచున్నది. గంగా దేవిని జాలరి వారి ఇంటి ఆడ పడుచు యని, ఆమె శంకరుని జటాజూటము యందు నిలచిన దని పురాణ గాథ కలదు. అప్పటి నుండే మన వారు ఓం కారమును చెప్పు చుందు రని యందురు. జాలరి గంగ బుజ్జ కథను కూడా బిక్షాటకులు చెప్పుదురు. గంగా - గౌరి సంవాద పాటలను కూడా పాడు చుందురు.

## 10. ఓడ బలిజ యనగా నేమి?

బలిజలను కులము లింగాయుతు శైవులలో నొకటి గలదు. బలి+జ=బలిజ, బలి అనగా (త్యాగం)నుండి పుట్టినవారు అని అర్థం వచ్చును. బలిజలలో వాడ బలిజ(ఓడబలిజ)శెట్టిబలిజ, సూర్యబలిజ, కృష్ణబలిజ, పత్తిబలిజలను పేరుగల వివిధ వృత్తులవారు గలరు. సురవరం వారు అన్నట్లు ఓడ వ్యాపారులే ఓడబలిజలుగా పిలువబడుచున్నారు. బలి చక్రవర్తి వంశీయులే బలిజలని సముద్రారావు గారు వ్రాసిరి వణిజులే (వ్యాపారులు) బలిజలుగా పిలువ బడు చుండిరని సురవరం వారు వ్రాసిరి.

## 11. పల్లీలు లేక పల్లెకారు లనగా నేమి?

పల్లీలు లేక పల్లెకారులనగా సముద్ర తీరములోని చిన్న చిన్న గ్రామాలలో(పల్లెలలో) నివసించుటచే పల్లీలని - పల్లెకారులని పేరు వచ్చెనని చెప్పుదురు. ఇప్పటి జమ్మూ ప్రాంతమును జంబూ ద్వీప మని పిలిచినట్లు పల్లవ చరిత్ర పరిశోధకులు రేకాడ సముద్రా రావు గారు వ్రాసిరి. జంబూ ద్వీపమునకు రాజు లేనందున జంబూ మహర్షి చే ఋషులు యజ్ఞము చేయించిరి. ఆ యజ్ఞము

నుండి విల్లంబులు చేబూని ఒక రుద్భవించిరి. అతినిని పల్లవుడనిరి. పల్లవు డనగా పుట్టిన వాడని అర్థం. అతని సంతతి వారందరు పల్లవులు పల్లెకారు లని పిలువ బడిరి. కంచి ముఖ్య పట్టణముగా పరి పాలించిన పల్లవ రాజ సంతతి వారు శత్రు రాజులచే ఓడింపబడి ప్రాణ రక్షణార్థమై పల్లెలలో, సంముద్ర తీరములోని మత్స్యకారుల గుడిసెలలో తల దాచు కొనిరి. తప్పని సరిదైు వారి వృత్తినే నేర్చుకొని మత్స్యకారులుగా, పల్లీలుగా పిలువ బడిరని, నిరుపేదలుగా బ్రతుకులను కొనసాగించి రని సముద్రారావు గారు వ్రాసిరి.

## 12. అగ్నికుల క్షత్రియులనగా నేమి?

జంబూద్వీప యజ్ఞమునుండి ఉద్భవించిన వానిని పల్లవుడనిరి. అతడు అగ్ని గుండము నుండి పుట్టుటచే అగ్నికుల క్షత్రియుడాయెను. అతని సంతతి వారందరు అగ్నికుల క్షత్రియులుగా పిలువ బడుచుండిరి. పల్లీలు, పల్లెకారులు, మర కాంౖడందరు అగ్నికుల క్షత్రియులని తెలియుచున్నది. వీరు పల్లవులని పహ్లావులని, పారమారులని, ఉత్తర భారత దేశము నుండి దక్షిణ భారత దేశము చేరి పల్లవ రాజులుగా పరిపాలించినట్లు చరిత్ర వల్ల తెలియుచున్నది. వీరు సముద్ర తీరములో చిన్న చిన్న దోనెలు, పడవలు, ఓడలు నడిపి ధనికులై ధర్మదాతలుగా, సత్రములు, గుళ్ళు, గోపురములు కట్టించి గొప్ప పేరు ప్రఖ్యాతుల పొందిరి. వీరిలో విశ్వదాత కీ॥శే॥ మల్లాడి సత్యలింగం నాయకర్, పల్లవరత్న రావు సాహెబ్ పెదసింగ్ వెంకటానారాయణ వర్మ గారు, భక్త శిఖామణి, క్రీ॥శే॥ కొపనాతి కృష్ణమ్మ గారు, కలకత్తా లో కాళికాలయం గట్టించి, రామకృష్ణ పరమహంస గారిని పూజారిగా నియమించిన " రాణిరాసమణి " పల్లవ రాణియని అగ్నికులక్షత్రియుల - పుట్టుపూర్వోత్తరముల వల్ల తెలియుచున్నది.

## 13. పట్టపుకాపు లెవరు?

పట్టపు కాపులు కొన్ని వందల సం॥రాల క్రితం తమిళ నాడు ప్రాంతం నుండి వలస వచ్చిరి. నెల్లూరు జిల్లాలో 78 పాలెములలో (చిన్నపల్లెలు) నివసిస్తున్నారు. శ్రామికు లందరు సముద్రపు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారు. వారిలో వారు తమిళంలోను, ఇతరులతో తెలుగులో మాట్లాడుతారు. ప్రతి పాలెంకు ముగ్గురు పెద్దలుంటారు.

1.పెద్దకాపు 2. నడికాపు 3. చిన్నకాపు వీరు తగవుల నిమిత్తం జరిపే సభలను కూటం అంటారు. ప్రతి గ్రామంలో నడి బొడ్డున రామ మందిరం యుంటుంది. ఊరి వెలుపల ఇతర దేవాలయం యుంటుంది. దేవతలకు సంబరాలు, తీర్థాలు, అట్టహాసంగా జరుపుతారు. వీరు స్వాతంత్ర్య ప్రియులు. ధైర్య సాహసములు కలవారు. గ్రామాలు పూరి గుడిసెలతో కిక్కిరిసి యుంటాయి. ఇండ్లలో కుండలు, కడవలు, వలలు మాత్రమే యుంటాయి. పురుషులలో చాలమంది గోచిపాతరాయుళ్ళే, కొప్పులతో చాలీ చాలని బట్టలతో స్త్రీలుంటారు. పెంట కుప్పల, చేపల దుర్వాసనలతో ఈగలు, దోమల సందోహముతో వీరి మురికి వాడ లుంటాయి. వీరు తెప్పల పైనా నావల పైనా సముద్రములో వేటాడు తుంటారు. తీరిక సమయాలలో సారాయి త్రాగడం, చీట్ల పేకాటలతో వృథా కాలము గడుపుతారు. చేతిలో డబ్బులు యున్నప్పుడు ఇష్టం వచ్చినట్లు వృథా ఖర్చులు చేస్తారు. లేనపుడు దుర్భర జీవితాలు గడుపుతారు. వీరికి మంచినీరు, విద్యావకాశాలు, రోడ్లు, వైద్యశాలలు లేవు.

మే, జూన్ 1986 జలసారథి సౌజన్యంతో...

ముఖ్య గమనిక:- అన్ని కులాల, వర్గాల వారు, తమకుల వర్గ నామమును తమ నామమునకు చివర శర్మ, వర్మ, రాజు, రావు, రెడ్డి, కమ్మ, నాయుడు, నాయర్, గౌడు అనే పేర్లెన్నో కులములకు వాడు కొనుచున్నారు. మన మెందుకు మనపేరు వెంట కుల నామము వాడ రాదు. పెద్దలు, విజ్ఞులు, విద్యావంతులు, పరిశీలకులు, యువకులు సంఘపెద్దలు పరిశీలించ గలరు. ఉప కులాలన్నింటికి ఉప యుక్తమగు ఒకే నామము తో పిలుచుట సమంజసము.

**"నీ కులముపేరు చెప్పకొనుటకు నీకు సిగ్గెందుకు"**



జమ్మికుంట గంగపుత్ర సంఘం,అధ్యక్షులు
**శ్రీ కరంకొండ రాజబోసు గారు**



**శ్రీ తుంగుతూరి రాజబాబుగారు**

## బోయి - బెస్త - గంగపుత్రుల చరిత్ర

The castes and Tribes H. E. H. The Nizam's Domination
Author : Syed sirajul Hassan
First : Published 1920

## BHOI:

Bhoi:- Genetic term used as the designation of various classes who are engaged in boating fishing - palanquin-bearing and as domestic servants in the Hyderabad Territory. It includes several casts such as the bestas gunlodes of Telangana. The etymology of the word Bhoi is uncertain. It is supposed to be a telugu word derived from Boya the Name of an aboriginal Tribe but the derivation appears to be ficttioes and has probably been suggested by the similarity of the names Boya and Bhoi No treditions are current regarding the origin of these people. The Hindu legislators distinguish the Bhoi (Parrtike-or bearers) from the Dhivar Kollies (Kaicartaka or fishermen the former being the cesspring of a Brahaman father and a Nishad mother while the latter are descended from a Parasava father and Avogava mother. At the present day. However, the name bhoi is used to denote all citizen who follow profession.

The Bhoi castes enumerated above differ widely from one another in physical character and habits. The Telugu Bhois comprise two sub`castes, Besta and Gunlodu. Who eat together but do not intermarry. They appear to have originally sprung from the same common stock, but have subsequently become broken up into endowment divisions by reason of their long occupation of different tracts or land.

## Bhoi - Bestas

Origin- The Bestas, also called Parkitiwaru are mostly to be found in the Telugu districts adjoining the Madras Presidency. The origin of their name is obscure. Some derive it from the Persian Behishti but this derivation same to be fanciful. The Bestas claim to be descended from Suti. The great expounder of the Maha bharata. Another legend traces their descent to Santan. The father of Bhishma by Ganga. These traditions of course, throw no light upon the origin of the sub caste. Their physical characteristics tend to mark them as Dravities.

### Marriage:

The castes profess to belong to one gotra Achantraya. Which is obviously in operative in the regulation of their matrimonial alliances. Their marriages are concerned by a system of exogamy consisting of family names. The following are same of the typical surnames of the Caste:

1. Katte waru ( Stick)
2. Mamli waru (Mango)
3. Ganta waru (bell)
4. Gundu waru ( ball)
5. Pusa waru (beads)
6. Chinta waru (tamarind).
7. Dunti waru (pile)
8. Nasa waru
9. Shebela waru
10. Badra waru
11. Alka waru
12. Girebumula waru
13. Pamparollu
14. Vemolollu

The exogamous sections are modelled on there of the other Telugu castes. The Bestas forbid a man to marry a woman of his own section. No other section is a bar to marriage. Provided does not marry his aunt, his niece, or any of his first cousins except the daughter of his mater nal uncle. A man may marry two sisters and the younger marrying the younger. Yelder

Marrying the Yelder. Out siders are no admitted into the caste. Besta girls are carried before they have attained the age of puberty. But some times owing to the poverty of her parents, a girls marriage is delayed till after the age of puberty Girls are not devoted to temples, or married deities. Should girl become pregnant before marriage, her fault is condoned by he marriage with her lover. A fine being imposed upon her parents by the caste Panchyat. Sexual indis creation with an out sider is punished by expulsion from the cate. Conjugal relaties commence ever before the girl attains puberty. Provided special ceremony is performed on the occasion. A Besta girl on attaining Puberty cermonially unclean for five days. Polygamy is recognised the ortically to any limit. But is practically confined to two wives.

The marriage ceremony is of the orthodox type and closely corresponds to that in vogue among other Telugu castes of the same social standing. It takes place at the girl's house under a booth made of eleven posts. The central post, muhurta medha consists of a guler branch (Ficus in dicus) and is topped with a lamp which remains burning throughout the ceremony. The marriage procession is made on horse back. A Brahman is employed as priest to conduct the wedding service. Kanyadanam, or the foreman gift of the bride, by her parents to the bridegroom is deemed to be the essentioal portion of the cermony. In the Nagabali, which is celebrated on the fourth day after the wedding the bridegroom with a net in his hand and the bride with a bamboo basket, walk five time round the polu. The panupu which follows is very interesting as there in, the young couple are made to enact a pantomimic drama of married life. The final ceremonial is Wodibiyyam by which the bride is sent to her husband's house. The bride-price, varying in amount from Rs. 9 to Rs.12 is paid to the girl's parents.

# Widow-Marriage & Divorce

Widow marriage (Mar-manumu) is in vogue. The widow is not restricted is her choice of a second husband. Save that she is not allowed to marry her late husband's younger or elder brothers. Nor any one who belongs to her husbad's or her father's section. The sons of a widow are admitted to all the privileges enjoyed by the sons of a virgin wife. The ceremony is performed on a dark night, the widow bride being previously presented with a sari and choli and sum of Rs. 1.25 for the purchase of bangles. A woman may be divorced on the ground of unchastity the divorce being effected by the expulsion of the woman from the house. A little salt having been previously tied in her apron and the end of her garment having been removed from off her head. A divorced woman is allowed to marry again by the same ratio as a widow on condition. However that her second husband refunds to her first husband, half the expenses of her marriage as a spinster.

## Inheritance

The Bestas follow the Hindu law of inheritance. A sister's son, if made a son-in-law, is entitled to inherit his father-in-law's property, provided the latter dies without issue and the former performs his foneral obsequents. It is said that the eldest son gets an extra share. or jethanga consisting of one bullock and Rs. 25

## Religion :

The religion of the Bestas is a misture of animism and orthodox Hinduism. They are divided like other lower Telugu castes, between Vibhuti dharis or Shaivas, who follow the tenets of Aradhya Brahmans, and Tirumani dharis or Vaishanavas, who acknowledge Ayyawars as their gurus

Their tutelary deity is Vyankatram worshiped every Saturday with offerings of sweet meals and flowers, but the favorite and characteristic deity of the Bastes is Ganga. Or the river goddess. Worshipped by the whole caste, men women and chil

dren in the month of Ashada (July - August) when the rivers and stream are flooded. The puja is done on the evening of the Thursday or Monday subsequent to the bursting of the monsoons. The elders of the caste officiate as priests. They observe a fast during the day. And at about five in the evening resort to a place on the bank of a river at some distance from the village. A place of ground is smared over with cow-dung and four devices representing. Respectively, a crocodile a fish a tortoise and a female figure of Mari matha (the godess presiding over cholera). Are drawn upon the ground over which sand has previously been strewn. These devices are profusedly covered with flowers, kunkum, termeric powder and powdered lime stone. In front of the figure of Mari Mata is placed a large bamboo tray. Containing a sqare pan made of wheaten flour and turmeric of Gouramma. The flour pan is filled with six pounds of ghi in which are lighted five lamps, one in the centre and one at each of the four corners. In front of Gouramma. And in the pan are placed six bangles, a piece of coconut, a bodice, four annas some areca nuts, betei-leaves catchu and chunnam. The bamboo tray is men restoed on a wood frame made of four pieces of pengra wood (Erythrinu indica) each two feet in length and furnished with handles of split bamboo. After the worship is over the priests, and as many of the male members as are able to touch the bamboo tray, lift it with the wooden frame and carry the whole into the flooded river, plunging into the water some times neck deep. After shendi (the fermented juice of the wild date palm) has been sprinkled on all sides, the bamboo tray is thrown into the flood to be floated away by the current. After the distribution of prasad the multitude disperse. Women are not allowed to touch the goddess. At the Dassera festival the Besta's worship their nets, which they always regard with extreme reverence. When opidemics of cholera and smallpox break out . The Besta's make animal offerings to the Mari Mata or Pochamma. Brahmans are exployed for the worship of the great gods of the Hindu Pantheon.

**Disposal of the Dead :**

The Bestas burn their dead, with the head pointing to the south, but persons dying before marriage are buried. Women dying during child birth are burned. The ashes are collected on the third day after cremation and thrown into the nearest stream. Married agents are mourned for eleven days: the unmarried for five days only. Relations are fed on the 11th day after death. On the Mehalaya day . Rice, ghi and some money are offered to a Brahman in the name of the deceased ancestor. Ayyawars, in the event of the deceased being a Tirmanidhari. and Jangams, should he be a vibhutidhari attend the funeral ceremonies.

**Social Status:**

Socially, the Bestas rank above the Dhobi, Hajam, Waddar, Yerkala, and lower unclean. Their social status is equal to that of the Mutrasis. They do not eat food cooked by a jinigar or a Panchadayi but will do so from the hands of the Mutrasi, Golla, Kapu, Kummari, and other castes of equal social standing. As far as their diet is concerned, they eat, fowl, fish, mutton and the flesh of the crocodile, tortoise and lizard, but abstain from pork. They indulge freely in fermented and distilled liquors. They do not eat the leavings of other castes.

**Occupation: -**

The original occupation of the caste is fishing and palanquin bearing, but many of the members are engaged as domestic servants in Muhammadan and Hindu houses. A curious- -custom that preyails among them is that, when exployed as palanquin beares, they have their food cooked in one place. Sharing equally the expenditure incurred thereon that the time of meals the cooked food must be divided into exaetly equal portions. among the members, no matter what their ages may be. Some of the Bestas have of late years taken to cultivation as a means of liveli hood.

## XIV -B
## BHOI - GUNLODU

The gunlodu, also called Nillabandhu, or the dwellers on the river bank, are mostly found in parts of the country where great rivers abound. Thus, they are found in the Nizamabad, Adilabad, and Karimnagar Districts. They eat with Bestas but do not inter marry with them. Their exgamous sections are as follows: -

1. Maikalwaru
2. Tokalawaru
3. Kondalawaru
4. Palikandawaru
5. Sitaralawaru
6. Gamalawaru
7. Tupurwaru
8. Chatawaru
9. Budhawaru
10. Shavalawaru
11. Raghupatiwaru
12. Dawalhawaru
13. Padigallawaru
14. Kalampalliwaru

**Origin:**

The Nillabandhus give a singular account of their origin The story runs thus: There was one Narumani, Who had a son by his mistress. Immediately on his birth the boy was exposed, by his mother, on the seashore and when full grown was disowned by his father, but commanded to subsist by fishing in the sea: since his profession bound him to the sea-shore, his descendants have been designated Nilla-bandhus (neellu, water, and bhandu bank) or those who live on river banks. The legend suggests that the Nillabandhus may be illegitimate descendants of the Bestas. the great Telugu fishing caste. Their customs and usages are the same as those of the Bestas and need no separate description. The following statement shows the number and distubution of the the Telangana Districts Bhois in 1911 A.D

| | | |
|---|---|---|
| 1. | Hyderabad City | 7,565 |
| 2. | Atrafi Balda | 2,903 |
| 3. | Warangal Dist | 9,866 |
| 4. | Karimnagar Dist | 22,774 |
| 5. | AdilabadDist | 16,186 |
| 6. | Medak Dist | 5,709 |
| 7. | Nizamabad Dist | 23,410 |
| 8. | Mahbubnagar Dist | 30,586 |
| 9. | Nalagonda | 5,510 |
| | **Total** | **1,24,509** |

అనువాదము

# బోయి - బెస్త - (గంగపుత్రుల చరిత్ర)

నిజాము రాష్ట్రములోని కులములు – తెగలు

రచయిత : సయ్యద్ సిరాజుల్ హసన్ గారు

ప్రథమ ప్రచురణ : 1920 క్రీ॥శ॥

## భోయి

**భోయి :–** భోయి పద ఉత్పత్తిని, చేయు పనులను పరిశీలించగా, పడవలు నడుపుట, చేపలు పట్టుట, పల్లకీలు మోయుట, మరియు హైద్రాబాదు నగర ప్రాంతములో వంటింటి సేవకులుగా పని చేయు అనేక కులములలో, తెలంగాణ ప్రాంతపు భోయి వారు, గూండ్ల వారు కలరు.

భోయి శబ్దలక్షణమును గమనించగా ఇది ఆది నివాసి యైన బోయ (వేటకాడు) తెగ నుండి వచ్చిన తెలుగు పదముగా భావించ బడుచున్నది. బోయ – భోయి పద సామ్యమును బట్టి బోయ పదమే భోయిగా మారినదని భావించ బడచున్నది. ప్రస్తుము వారివారి కార్యకలాపముల గమనించిన ఏలాంటి సామ్యము కనబడుట లేదు.

బ్రహ్మణ తండ్రి (పరాషర మహర్షి) నిశాదు యువతి (మత్స్యగంధి) (ధివార్‌కోలీస్–కైకర్తక లేక మత్యకారులు) నుండి వచ్చిన దని హిందు దర్మకర్తలు ధృవపరిచిరి. అధియే తదనంతరము పారసవతండ్రి (పరాశర మహార్షి) అయోగ్యతల్లి (మత్స్యగంధి) గా ధృడపడినది. ఏది ఏమైనప్పటికి భోయి అనేపదము పౌర సంబంధ అన్ని కార్యక్రమములలో వాడ బడుచున్నది.

భోయీల, ఆదివాసి బోయీా ల అలవాట్లు శారీరక ధృడత్వం, నడవడికలు, వృత్తుల బట్టి వేరు వేరుగా నమోదు చేయబడుచున్నారు. తెలుగు ప్రాంతములోని భోయిాలు రెండు ఉపకులాలుగా విభజింపబడి నమోదు చేయబడుచున్నారు. ఒకటి బెస్తవారు, రెండవది గూండ్ల వారు. రెండు ఉపకులాల వారు కలసి భోజనము చేయుదురు. కానీ పెండ్లి, పేరంటాలు కలసి చేసుకోరు. వారు ఒకే కులమునకు చెందివారైనప్పటికి వృత్తి, నివాసం, ఆచారావ్యవహారములలో చాలా కాలము కలసి యుండక పోవుటయే విభజనకు కారణమైనదని చెప్ప వచ్చును.

## బెస్తవారు

బెస్తవారు పరికిటివారు గా పిలువ బడుచున్నారు. వీరు మద్రాసు రాష్ట్రములోని తెలుగు జిల్లాతో సహా తెలుగు ప్రాంతమంతట గలరు. బెస్తయనే పదము యొక్క మూలమును పరిశీలించగా బెహిస్తి యను పార్సి పదమునుండి సంక్రమించిందని తెలియు చున్నది. ఈ పదము యొక్క వివరణ చిత్రముగా యున్నది. మేము సతి (సత్యవతి) నుండి వచ్చినవారమని, మహాభారత కథకు మూల మైన వారమని చెప్పుదురు. గంగాశంతనుల పుత్రుడైన భీష్ముని సహోదరుల మని ఇంకొక వాదము గలదు. కాని భీష్మశంతనుల ఉత్తర దేశపు ఆర్యలక్షణాలు లేకుండుటచే ఆర్య ప్రభావము కనబడుట లేదు.

## పెండ్లిల్లు

బెస్తవారు (పరికేటివారు) అచ్చంత రాయయను ఏకగోత్రమునే తమ పెండ్లి, పేరంటాలలో వారసత్వముగా చెప్పుకొనుచున్నారు. పెండ్లిల్లను వీరు ఇంటి పేరును బట్టి చేసుకొందరు. ఈ దిగువ కొన్ని ఇంటి పేర్లు ఇవ్వబడినది.

1. కట్టె వారు.
2. మమిలి వారు
3. గంట వారు
4. గుండు వారు
5. పూస వారు
6. చింత వారు
7. దంతి వారు
8. నాసు వారు
9. శబెల వారు
10. బద్ర వారు
11. అల్లె వారు
12. గిరెభూముల వారు
13. పంపర వారు
14. వేముల వారు

తెలుగు ప్రాంతములోని ఇతర కులాల పెండ్లి కార్య క్రమాల కంటే వీరి పెండ్లి కార్యక్రమాలు వేరుగా యుండును. బెస్తవారు స్త్రీ ని తమ స్వంత వర్గము నుండి మాత్రమే పెండ్లి చేసుకొందురు. ఇతర వర్గమునుండి పెండ్లాడరు. మేనత్త కూతురును, అక్కకూతురును, అన్న కూతురును పెండ్లాడరు. మేనమామ కూతరును మాత్రమే పెండ్లాడుదురు. ఇద్దరు అన్నదమ్ములు, ఇద్దరు అక్క చెల్లెండ్లను పెండ్లి జేసుకొందురు. పెద్దవాడు పెద్దఅమ్మాయిని, చిన్నవాడు చిన్న అమ్మాయిని పెండ్లి చేసుకొందురు. పెండ్లిల్లలో ఇతర కులాల వారిని అనుమతించరు. బెస్తవారి అడపిల్లలకు పుష్పవతులు గాక ముందే పెండ్లి చేయుదురు. తల్లి తండ్రుల పేదరిక పరిస్థితుల కారణముగా కొన్ని పెండ్లిండ్లు పుష్పవుతులు అయిన తరువాత గూడ జరిపెదరు. అడపిల్లలను దేవునిపేర (పెండ్లి చేయకుండా) శివ పార్వతులుగా విడువరు (ధారణచేయరు).

ఆడ పిల్లలు ప్రేమ కాలాపములు వల్ల పెండ్లి గాకుండా గర్భవతులైన చో ప్రేమికుని తోనే పెండ్లి చేసి, కుల పంచాయితి పెట్టి పిల్లవాని తల్లి తండ్రుల నుండి అపరాద రుసుము (జురుమాన) వసూలు చేయుదురు. ఇతరులతో శారీరక సంబంధాలు కలిగియున్నచో కులాల మధ్య పంచాయితిలో తీర్పు చేసి, అపరాధ రుసుము వసూలు చేయుదురు. పుష్పవతి యైన ఆడపిల్లలకు ప్రత్యేక పేరంటమును జరిపెదరు. బెస్తవారి ఆడపిల్లలు పుష్పవతి యైన రోజు నుండి ఐదు రోజుల వరకు అంటరాని వారుగా (ఎవరు ముట్టుకోకుండా) యుందురు. బహు భార్యాత్వము సిద్ధాంత రీత్యా నిశిద్దము. కాని ఆచరణలో అక్కడక్కడ ఇద్దరు భార్యలు కూడా గలరు. తెలుగు ప్రాంతములోని ఇతర కులాల మాదిరిగా పూర్వాచార ప్రకారము <u>వోగు</u> నిబందన (కన్యాశుల్కము) గలదు. ఇది వదువు ఇంటిలోనే జరుపబడును. దానిలో పదకొండు విభాగములు గలవు. మధ్యవిభాగము <u>లగ్న ముహూర్తము</u> గూండ్ల వారి విభాగమున (ఫికస్ - ఇన్‌డికస్) వివాహ కార్యక్రమము మొదటి రోజున ఎత్తైన ప్రదేశములో యొక అఖండ దీపమును వెలిగింతురు. ఇది మొత్తము కార్యక్రమములు అయిపోయే వరకు వెలుగు చుండును. పెండ్లి ఊరేగింపు గుఱ్ఱము పై జరుపబడును.

బ్రాహ్మణ పురోహితుడు మాత్రమే పెండ్లిళ్ళు చేయించును. లగ్న కార్యక్రమములో "కన్యాదానం" ముఖ్యమైన ఘట్టము. పెండ్లితరువాత నాలుగవ రోజున <u>నాగబలి</u> జరుపబడును. వరడు వలను భుజాన ధరించి, వధువు కంక బట్టను సంక బట్టుకొని నాగబలి వోలు చుట్టు ఐదు సార్లు తిరుగుదురు. వివాహ కార్యక్రమములో "పానుపు" కార్యక్రమము యువ వధూవరులకు విచిత్ర నాటకముగా యుండును. వధువును వరునితో సాగనంపు చివరి కార్యక్రమము <u>వోడి బియ్యం</u> తంతు, వరుడు వధువును పెండ్లాడి నందుకు రూ॥9/- ల నుండి రూ॥ 12/- వరకు వధువు తల్లి తండ్రులకు వోగు (కన్యాశుల్కము) ఆచార ప్రకారము చెల్లించవలెను.

## విధవా వివాహములు - విడాకులు:

విధవా వివాహము (మారు మనువు) వోగులో విధవ తన రెండవ వివాహపు భర్తను ఎన్నుకొనుట లో ఏలాంటి నియమ నిబంధనలు లేవు. క్రీ॥శే॥ అయిన తన భర్త అన్నదమ్ముల గాని, భర్త తండ్రి సంబంధీకులను గాని పెండ్లా డుటకు అనుమతించరు. విధవ సంతానము రెండవ భర్త మొదటి భార్య సంతానము వలే వారసత్వ సమానత్వము సుఖ సంతోషముల,

వసతుల, సంపూర్ణముగా  అను భవింతురు. మారు మనువులో విధవకు ఒక చీర, రవిక చేతిగాజులకై రూ॥ 1-25 రూపాయిలు, పసుపు, కుంకుమలు, ఆభరణములు ఇవ్వబడును. అదే రోజు చీకటి గది కార్యక్రమము నడిపించ బడును. స్త్రీ తన శీలము కోల్పోయినచో కొంగు చివరలో కొంత ఉప్పు కట్టి తలపై నుండి కొంగు వేసి ఆభరణముల తొలగించి విడాకు లివ్వబడి, ఇంటి నుండి పంపి వేయబడును. మారు మనుగు సందర్భములో అట్టి నిబంధనను తొలగించ బడును. విడాకులు పొందిన స్త్రీ మొదటి భర్త పెండ్లి పేరంటాలలో అయిన వ్యయమును, రెండవ భర్త సగము యిచ్చి వేసిననే రెండవ పెండ్లి కి అనుమతించబడును.

## వారసత్వము

వారసత్వము : బెస్తవారు హిందూ ధర్మశాస్త్రమును  వారసత్వముగా పాటింతురు. వీరు ఒక వేళ తన అక్కచెల్లెంద్ర  కుమారుని తన అల్లునిగా చేసుకొనిన (ఇల్లరికం) అతడు తన మామ అస్తులకు వారసుడగును. తరువాత ఏలాంటి విభజన లేకుండ రైతు విభజన పద్ధతిలోయుండును. అది పెద్ద కుమారుడు పొందు జెతంగ (జేష్టపాలు)కింద యొక ఎద్దు మరియు రూ॥25/- లు పొందును.

## మతము

బెస్తవారు హిందూ సనాతన ధర్మప్రకారము అన్ని జీవులలో గల ఆత్మ యొక్కటే ననే సిద్ధాంతము ను పాటింతురు. తెలుగు ప్రాంతపు ఇతర కులాల వలె విభూతి ధారులు (శైవులు). ఆరాధ్య బ్రాహ్మణులకు శిష్యులుగా మరియు తిరుమని ధారులు  లేక వైష్ణవులుగా  అయ్యవారలను తమ గురువులుగా పొంది, యిరుమతాలను ఆదరింతురు. వైష్ణవుల ఆరాధ్యదైవము వెంకటరమణుడు, వారు  ప్రతి శనివారము తమ దైవమునకు పొంగలి, పూలు మొదలగు పూజ ద్రవ్యముల సమర్పింతురు. కాని బెస్తవారి అందరి కుల దైవము ఆరాధ్యదేవత, గంగాదేవత లేక నదీమ తల్లి, మొత్తం కులమంతా కలసి సాయంకాల సమయములో గంగా దేవిని పూజింతురు. ఆషాఢ మాసములో  (జులై-ఆగష్టు) నదిలన్ని పొంగి పొరలుచున్న సమయంలో వర్ష ఋతువులో సోమ లేక గురువారములో బెస్తవారు పురుషులు, స్త్రీలు, పిల్లలు, మొత్తం కులమంతా కలసి గ్రామనికి కొంత దూరములో నది ఒడ్డున అనుకూలమైన ఐదు స్థలాలను దినమంతా పరిశీలించి, అందులో రెండు ప్రదేశముల మాత్రమే ఎన్నిక చేసి, ఆవు పేడతో ఆలికి, ముగ్గులు వేసి, నాలుగు రకాల దేవతలను ప్రతిష్టింతరు. అవి యొక మొసలి, యొక తాబేలు, యొక చేపను మరియు యొక స్త్రీ

యాకారమైన మారి మాతను (కలరాదేవత) ఎప్పటి మాదిరిగా ఇసుక పై నాలుగు ఆకారములను వేయుదురు. సుద్ధ, పసుపు, కుంకుమలతో ముగ్గులు వేసి, పూలతో అలంకరింతురు. మారి మాత ముందు కంక బద్దలతో సిద్ధము చేసిన యొక చతుస్రాకారము తొట్టె (పాలవెల్లి) నుంచుదురు. దానిపై పసుపు ముద్దతో సిద్ధము చేసిన గౌరమ్మను తమలపాకుల పై నిల్పెదరు. కాసు, సున్నం, పోకవక్కలు, సమర్పింతురు.

గోధుమ పిండితో ఐదు జ్యోతులను (దీపములను) జేసి వాటిని ఆరు పౌండ్ల నెయ్యితో నింపి, పాల వెల్లిపై నాలుగు మూలలందు నాలుగు, మధ్యన గౌరమ్మ వద్ద నొక దానిని మొత్తం ఐదు అఖండ జ్యోతుల వెలుగింతురు.గౌరమ్మ ముందు ఆరు గాజులు, యొక కొబ్బరికాయ, ఇరువదిఐదు పైసలు సమర్పింతురు. పంగర కఱ్ఱలతో సిద్ధము చేసిన రెండడుగుల పొడవు గలిగిన నాలుగు కఱ్ఱలను పాల వెల్లిని ఎత్తుకొనుటకు వినియోగింతురు. కుల పెద్దలు మాత్రమే పూజారులుగా యుందురు. పూజలైన తరువాత పూజారులు మరియు చాలా మంది అర్హత గలిగిన పురుషులు పాల వెల్లిని ముట్టుకొని మ్రొక్కెదరు.కఱ్ఱ శావలో పాలవెల్లిని ఎత్తుకొని కంఠములోతు వరదలో శావను విడిచెదరు. స్త్రీ లను, పిల్లలను ముట్టుకోనివ్వరు. ముందుగా సురాపానము (అమరసెంది) అన్ని దిక్కులకు మ్రొక్కెదరు. ప్రసాదమును అందరికి పంచెదరు. తరువాత సమూహమంతా ఇండ్లకు పోవుదురు. దసరా ఉత్సవ సందర్భాలలో బెస్తవారు తమ వలలకు పూజ కట్టెదరు. (పూజింతురు) కలరా, మశూచి వ్యాపించి యున్న సమయములలో మారి మాతకు, పోచ్చమ్మలకు జంతు బలులను చేయుదురు. మహాదేవతలను (అనగా శైవ, వైష్ణవ దేవతలను) పూజించుటకు మాత్రము బ్రాహ్మణులను, అయ్యవార్లను నియమించి, పూజలు జరుపింతురు.

## శవ సంస్కారము

బెస్తవారు చనిపోయిన వారిని దక్షిణ తలాపుగా పెట్టి దహనము గావింతురు. పెండ్లి గాని వారిని మాత్రము సమాధి చేయుదురు. స్త్రీ ప్రసూతి సమయములో మరణించిన దహనము చేయుదురు. దహనము తరువాత మూడవ రోజున "చితాభస్మమును" దగ్గర గల నీటి ప్రవాహములో కలిపెదరు. వివాహితులకు పదకొండవ రోజున దిన వార కార్యక్రమము చేయుదరు. పెండ్లి కాని వారికి మాత్రం ఐదవ రోజున కార్యక్రమము చేయుదరు. బంధువులు పాలివారు పదకొండు రోజులు సంతాప దినాలుగా పాటించి,

దినవార కార్యక్రమములు చేయుదురు. మహాలయ పక్షము రోజులలో తమ పెద్దల, పూర్వీకుల పేర అయ్యవార్లకు తిరుమణిధారులు, ఆరాధ్య బ్రాహ్మణులకు, జంగాలకు విభూతి ధారులు, బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయలు, చల్ల, చమరు, నెయ్యి, కొంత ధనము ను ఇచ్చి పెద్దల పండుగను మహా ఘనముగా చేయుదరు. మూడు తరాల పెద్దలను ఆనాడు జ్ఞప్తికి తెచ్చుకుందురు.

## సాంఘిక స్థాయి

బెస్తవారు చాకలి, మంగలి, వడ్డెర, ఎరుకల, మరియు అంటరాని తెగల కంటె ఎక్కువస్థాయి గలవారు, వీరు పంచదాయీాల (వడ్ల, కమ్మరి, కంచరి, కంస్సాలి, శిల్పి) వంటలను తినరు. గొల్ల, కాపు, ముత్తరాసి, కుమ్మరి, లాంటి యితర కులాలతో సమాన స్థాయి కలవారు. బెస్తవారు పక్షులను, గొఱ్ఱె, మొసలి, తాబేలు, ఉడుము మాంసములను తిందురు. కాని పంది మాంసమును మాత్రము తినరు. సాంప్రదాయ పానీయములను ఇష్టముగా సేవింతురు. ఇతర కులాలు తిని వదిలిన తిను బండారములను ముట్టకోరు.

## వృత్తి

వీరి ముఖ్యమైన వృత్తి చేపల వేట. దేవాలయములలో దేవతా శావల (సేవలు) తో మొదలైన పల్లకీల మోత, మేనల మోత, గా మారెను. వీరు తగిన ఆదాయమును పొందలేక మొట్ట మొదటగా నగరాలకు వలుసలు వెళ్లి గొప్ప ధనవంతుల ఇండ్లలో పనిపాటుల చేయుచు ప్రభుత్వ ఆఫీసులలో బంట్రోతులుగా పని పాటులు చేయుచు జీవించిరి. పల్లకీల మోయు సందర్భములో వారి వంటను వారే స్వయముగా జేసుకొనుచు సమాన భాగముల ననుభివించెడి వారు. దాని రాబడిని కూడా వ్యక్తులు సమానముగా పంచుకొనెడి వారు. సమాన భాగ సామ్యములో వయస్సుతో నిమిత్తం లేకుండా సమాన భాగములు పొందెడి వారు. తమ జీవనాధారం కొరకు కొందరు గ్రామాలలో వ్యవసాయం చేసుకొనుచు జీవించుచుండెడి వారు.

## భోయి - గూండ్ల వారు

గూండ్ల వారు నీల్ల బందులని కూడా పిలువ బడుదురు. వీరు దేశంలోని గొప్ప నదీ నదాల తీరములలో నివాస ముందురు. వీరు నిజామాబాదు, ఆదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లాలలో అధికముగా గలరు. వీరు, బెస్తవారు కలసి బోజనం చేయుదురు. కానీ వారిలో వారు వివాహముల జేసుకొనరు.

**గూండ్ల వారి ఇంటి పేర్లు ఈ దిగువ విధముగా గలవు.**

| | | | |
|---|---|---|---|
| 1. | మేకల వారు | 8. | చాతర వారు |
| 2. | తోకల వారు | 9. | బుద్ధ వారు |
| 3. | కొండాల వారు | 10. | శావల వారు |
| 4. | పాలికందవారు | 11. | రఘుపతి వారు |
| 5. | సితారుల వారు | 12. | దావల వారు |
| 6. | గామాల వారు | 13. | పడిగళ్ల వారు |
| 7. | తూపుర వారు | 14. | కాలముపల్లి వారు |

**మూలము :** నీల్ల బందులు (గూండ్ల వారు) తమ మూలమును గురించి యొక కథను చెప్పుదురు. నరుమని యను వ్యక్తి తన గృహిణి వలన యొక కొడుకును పొందెను. అతడు పుట్టగానే అకస్మాత్తుగా సంపూర్ణముగా ఎదిగి తల్లి కి దర్శనమిచ్చెను. తండ్రి చే నిరాకరించ బడి సముద్రము ఒడ్డుచేరి చేపల వేటలో గొప్పనిపుణత సంపాదించెను. ఆనాటి నుండి అతని వారసులు సముద్రపు యొడ్డు నందే నివాసము యుండుటచే నీల్ల బందులుగా పిలువ బడిరి. (నీల్లు = జలము, బందు = ఒడ్డు) ఈ కథను బట్టి తెలుయునది ఏమనగా నీల్ల బందులనే వారు తెలుగు ప్రాంతములోని గొప్ప చేపల వేటకారులైన బెస్త వారి వారసులే కాని ఇతరులు కారు. వారి అలవాట్లు, నియమ నిబంధనలు బెస్త వారి నియమ నిబంధనల పోలి యుండును. కావున వారిని ప్రత్యేక వర్గముగా గుర్తించ నవసరం లేదు.

**క్రీ॥శ॥ 1911 సం॥ము నాటి తెలంగాణ జిల్లాల భోయీల(బెస్త వారి)జన సంఖ్య**

| | | |
|---|---|---|
| 1. | హైద్రాబాద్ సిటి. | 7,565 |
| 2. | అత్రప్ బల్దా | 2, 903 |
| 3. | వరంగల్ జిల్లా | 9, 866 |
| 4. | కరీంనగర్ జిల్లా | 22, 774 |
| 5. | ఆదిలాబాద్ జిల్లా | 16, 186 |
| 6. | మెదక్ జిల్లా | 5, 709 |
| 7. | నిజామాబాద్ జిల్లా | 23, 410 |
| 8. | మహబూబునగర్ జిల్లా | 30, 586 |
| 9. | నల్గొండ జిల్లా | 5, 510 |
| | మొత్తం | 1,24, 509 |

*"ప్రతి విషయమును పరిశీలనగా పరిశోధించు"*

# రెండవ భాగము

## 1. మత్స్యకారుల సంఘముల వ్యవస్థాపన :-

ఆంధ్ర ప్రదేశ్‌లో కుల సంఘాల పేరుతో వివిధ కులముల వారు తమ తమ కుల సంఘాలను ఏర్పాటు గావించుకొని, ఎంతో అభివృద్ధిని సాధించు కొనిరి. మత్స్యకారులు కూడా తమ కులము, వర్గము, శాఖలపేర్లతో కుల సంఘాలను ఏర్పాటు గావించుకొని, చాలా అభివృద్ధిని సాధించిరి. కాని ఇంకా ఎంతో సాధించ వలసి యున్నది. క్రీ॥శ॥1901 సం॥లో అగ్నికుల క్షత్రియుల సంఘము, క్రీ॥శ॥ 1934 సం॥లో స్థాపించబడిన ప్రదేశ్ గంగపుత్ర సంఘము, 51/56 నెంబరుతో రిజిష్టరు చేయబడెను. 1936సం॥లో ఆంధ్ర నావికా సంఘము, ఆంధ్ర ప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సహాకార సంఘము, ఆర్థిక సహాకార సంఘము, 1968 సం॥లో అగ్నికుల క్షత్రియ సేవా సమితి పేర కోన సీమ అగ్ని కుల క్షత్రియ ఉద్యోగుల సంఘము, గంగపుత్ర ఉద్యోగుల సంఘము, గంగపుత్ర ఆర్థిక సహాకర సంఘము, గంగపుత్ర మహిళా సంఘము, గంగపుత్ర యువజన సంఘము, యను పేర్లతో యెన్నో సంఘములు ఏర్పడెను. 1979 సం॥లో వై.సత్యనారయణగారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఫిషర్‌మెన్ సమాఖ్య తెలంగాణా ప్రాంతంలో ఏర్పడి గ్రామ గ్రామాన మత్స్య పారిశ్రామిక సహకార సంఘములు స్థాపించ బడెను. 1988సం॥లో 65/88 రిజష్టర్ నెంబరుతో ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘము స్థాపించ బడెను. కాని వర్షములు కురిసి నప్పుడు నదులు పొంగి, పారలి సముద్రములో చేరగానే నదుల ప్రవాహపు పొంగు తగ్గినట్లుగా సంఘము లెన్నియున్నను సమర్థ వంతముగా, సక్రమముగా పని చేయు చున్న సంఘములు చాలా తక్కువగా గలవు. మత్స్య కారులలో దాదాపు 12 ఉప కులాలు గలవు. జన్మత జాలరులైనవారు కొందరైతే విధి బలీయమై తప్పని సరిగా వృత్తిని చేపట్టిన వారు మరి కొందరు. బ్రతుకు దెరువులేక మత్స్యకారులైన వారు మరి కొందరు. ఋతువుల ననుసరించి ఇంకా కొందరు ఈ విధముగా ఎందరో మత్స్యకారులుగా యున్నారు. వారిలో వారికి ఎన్నో తగవులు, తగాదాలు గలవు. అయినప్పటికి మత్స్యకారుల కొరకై తమ మాన, ప్రాణ, ధనముల వెచ్చించి, త్రికరణ శుద్ధిగా పనిచేసిన జాతి పితల, కుల పతుల, త్యాగ ధనుల, కుల పెద్దల అడుగు జాడలలో అంకిత భావముతో గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు, రాష్ట్ర స్థాయినుండి దేశ స్థాయి వరకు అన్ని సంఘములను పునః జీవింప జేయుటకై,

సేవా తత్పరతను పెంపొందింప జేస్తు, మన వారి కొరకు మనోసేవ యను భావముతో కొంత సమయమును కేటాయించ వలయును. ఎవరో వస్తారని, వారేదో చేస్తారని చూడ కుండ "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచిన" యన్నట్లు ఫలితాన్ని ఆశించకుండా పని చేయుటయే ధ్యేయముగా నుండ వలయును. ముఖ్యముగా యువకులు సంఘ భాద్యతలను చేపట్ట వలయును. సంఘ అభివృద్ధికి సత్యము, సమైక్యతా స్వాతంత్ర్యములు మూల స్తంబములుగా యుండ వలెను. సంఘ ప్రతిష్ఠకు ఉద్యమ బలము, సమస్యల పై పోరాటము, సర్వ కార్యముల సఫలతకు శ్రద్ధ అవసరము. గడ్డి పరక లేకమై ఏనుగును బంధించినట్లు, చలి చీమ లేకమై సర్పమును కడతేర్చినట్లు, నీటి బింధువులేన్నో చేరి సముద్రమైనట్లు, మన మంతా యేకమై ముందుకు సాగుటయే మనలక్ష్యము గావలయును. సంఘ నాయకులకు, సరియైన సలహాల, ఉపాయముల జెప్పుచు సంఘ కార్యక్రములకు తోడ్పడ వలయును.

వ్యక్తిగతముగా మనస్పర్థలు, విరోధములుండ వచ్చును. సంఘ విషయమున వాటిని విస్మరించి, సంఘైక్యత పెంపొందించ వలయును. రాజకీయ భావములు, పార్టీలు వేరైనప్పటికి, సంఘ కార్యకలాపములలో ఏకమై సంఘ బలమును పెంపొందించి సంఘ అభ్యున్నతికి పాటుపడ వలయును. ఒకరి నొకరు అవగాహన చేసుకొన వలయును. మన మందరము మానవులము, తప్పులు జరుగుచుండును. వానిని తొలగించుచు, స్నేహ భావమును పెంపొందించ వలయును. పూర్వం మన పెద్దలు ఎన్నో కష్ట నష్టముల కోర్చి సంఘముల స్థాపించిరి. సంఘ బలముతో అప్పటి సమస్యల నెన్నో సాధించిరి. లేనిచో మనము ఊరుపేరు లేని వారమై అధోగతి పాలై యుండెడి వారము. వారిని స్మరించుచు, వారిని ఆదర్శముగా తీసికొని సంఘ పునర్నిర్మాణము సాధిద్దామ్. సమైక్యతను సాధిద్దామ్. పురోభివృద్ధిని సాధిద్దామ్.

ముఖ్యముగా నేటి యువకులు అలసత్వముతో, నిర్లక్షముతో, మనకెందుకని, ఏమస్తుందని సంఘ కార్యక్రమములలో పాల్గొనుటలేదు. కావున సంఘపెద్దలు యువలకులలో ప్రేరణ గలిగించి, ఉత్తేజ పరిచి, కార్యక్రమముల నప్పగించి, సలహాల నిచ్చుచూ సంఘాభివృద్ధికి తోడ్పడునట్లు చేయ వలయును. యువజన సంఘాల స్థాపించ వలయును. మహిళా సంఘాల అభివృద్ధి చేయ వలయును. గ్రామ సంఘాల పునరుద్ధరించ వలయును.

కీ॥శే॥ పెదసింగు లక్ష్మణ్‌రావు గారి మరియు గంగపుత్ర సంఘ నాయకుల అధ్వర్యమున మత్స్యకార విద్యావంతులు నిరుద్యోగులుగా యున్నందున వారికి ఉద్యోగములలో రిజర్వేషనులు, ప్రమోషన్‌ల విషయమున ప్రభుత్వమునకు అనేక సార్లు రాయు బారము జరిపి ఈ దిగువ జి.వో. ను సాధించిరి. దీని ప్రకారముగా నూటికి పది మందికి మన వారికి ఉద్యోగము లివ్వవలసి యున్నది.

**10 Percent G.O.**

G.O.M.S. NO: 134 As ( Rules) Dated 27-01-1960.

Note:- In making appoint ment by dirct recruit ment to the severl classes, categories and grades in the service one out of Ten. Vacancies shall be reserved to members of Fishermen Community who posses the qualifications prescribed for the posts. If and when Qualified and suitable members of the fisher men community or not Available for posts so reserved, the posts will be regarded as having been deserved and persons of other comminities shallbe oppointed in them.

G.O.MS. No: 1793 Education dated 23-09-1970

ప్రకారముగా మత్స్యకారుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగులకు పదోన్నతి మొదలగు అనేక విధముల ఉపకారము గలిగినది. 7% ఏడు శాతము మనకు రిజర్వేషన్ కలిగినది. సంఘాల నాయకులు చేసిన అగణిత మైన కృషి పలితముగా మత్స్యకారుల విద్యార్థలకు హాస్టల్లలో భోజన వసతి కలిగినది. దీనివలన కృష్ణాజిల్లా, తుర్పు గోదావరిజిల్లా, విశాఖజిల్లా శ్రీకాకుళం జిల్లా, వరంగల్ జిల్లా, నిజామాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లాల యందు ఈ వర్గీయుల పేద విద్యార్థులందరికి హాస్టల్ వసతి సదుపాయము కలిగినది.

దానివివరణ:-

Goverment of Andhrapradesh Education (S.W.) Department memorandam No: 2363/S-W. 1-2/72-1 Education deted: 21-07-1972.

Sub:- Social Welfare Hostels Admission of the childeren of Fisher men Community. In structions.

Ref:- From Sri P. LAXMANRAO M.L.A. and others representation. Dated 06-07-1972 A.D.

It has been Represented in the reference cited that at present the children of fishermen. are not being admitted in the Goverment hostels sum by social welfare depart ment on the olea that their is no provision in the rules or addmission of the children of the above commnity and with the result that many of the fisher men are no in a position to get their children educated. The representation is have their fore, Requested the Goverment to issue necessary instructions to the concerned officer to admit the childern of fishermen community in the Govern ment Hostals run by the social welfare department in Districts of Krishna, west godavari, Vishkapatnam, Srikakulam, Warangal, Nizamabad and Karimnagar.

2. The Goverment consider that the members of the fishermen comunity are most handicaped being educationally, socially and economically backward and hence they reserve help to the maxmum extent possible. Goverment there fore direct that as a spcial case. The district social welfare officers of the (Seven) District mentioned in para 1. above should admit all children of the fisher men community seeking admission in to the Govt Socialwelfare Hostals in their districts and submit proposals for relaxations of relevent Rules. If neccssary they should porsonally ensure most meticulously that only bonafiede children of the fisher men community are admitted in the Hostals in Purruance of this orders

(Sd)
**K.R.Venu Gopal**
*Ex.Officio Dy. Secretary*
*to Government*

To

The Director of socialwalfare officer, Krishna, Westodavari, Visakapatnam, Srikakulam, Warangal, Nizamabad and Karimnagar. For warded by order

Sd/-
Section Officer3.

# ౭. జాతీయ మత్స్యకారుల సంఘ వ్యవస్థాపన:

క్రీ॥శ॥ 1979 సం॥లో జాతీయ మత్స్య కారుల సంఘము (నెషనల్ ఆసోసియేషన్ ఆఫ్ ఫిషర్‌మెన్) నఫ్. అనే పేరుతో ఒక సంఘము స్థాపించ బడెను. దాని కార్యలయము కొత్త ఢిల్లీ లో యుండును. ఈ సంఘాన్ని మెమొరాండం ఆఫ్. అసోసియేషన్‌ను పురస్కరించుకొని 1860 సం॥రపు సంఘాల నమోదు చట్టం (XXI) రెండవ సెక్షన్ క్రింద రిజిష్టర్ నెంబర్ 10485/1979 సంవత్సరమున నెలకొల్పిరి.

తర్వాత ఈ దిగువ పేర్కొనిన వారు జాతీయ మత్స్యకారుల సంఘం కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నుకో బడిరి.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ. బి. రాం చందర్ రావు గారు | యం.పి. చేర్మెన్ |
| 2. | శ్రీ. వాలంపూరి జాన్ గారు | వైస్ చేర్మెన్ |
| 3. | శ్రీ. బి.యస్. చౌహాన్ గారు | ప్రధాన కార్యదర్శి |
| 4. | శ్రీ. అమర్ దాస్ గారు | కోశాధికారి. |
| 5. | శ్రీ. పి.సి. టోమర్ గారు | సభ్యులు |
| 6. | శ్రీ. కిషన్ లాల్ గారు | సభ్యులు |

క్రీ॥శ॥ 1985 నవంబర్ 13వ తేదిన ఢిల్లీలో ప్రొఫెసర్ బి. రాంచందర్‌రావు గారి అధ్యక్షతన జాతీయ మత్సకారుల మహాసభ జరుప బడెను. ఈ బీద ప్రజలను దారిద్ర రేఖ నుండి పైకి తీసుకొని రావదానికి స్వర్గీయ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సామాజిక భీమా పథకము మత్స్యకారుల జాతీయాభివృద్ధి నిధి ఏర్పాటు చేయడం జరిగినదని అధ్యక్షుల వారు నుడివిరి.

అప్పటి ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి గారు మత్స్యకారుల మహా సభలో ప్రారంభోపన్యాస మిస్తూ మత్స్యకారులు దేశంలోని భీద ప్రజలందరి కన్న భీద వారని వక్కా నించిరి. మన దేశంలో భిన్న భిన్న పేర్లతో పిలువ బదుచున్న మత్స్య కారుల కులాలంన్నిటిని త్వరలో షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చ వలసిందిగా కోరుతు మన జాతీయ మత్స్యకారుల సంఘం రాజీవ్ గాంధి గారికి ఒక వినతి పత్రం సమర్పించిరి.

ఈ ఆశయాన్ని సాధించడానికి 1989 జనవరి 28 తేదిన ఢిల్లీ లో ఎఱ్ఱకోట వెనుక మైనదానంలో ఒక బహిరంగ సభ జయ ప్రధముగా మన సంఘము జరిపింది. దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి పదివేల మంది సభ్యులు వచ్చిరి. కేంద్ర మంత్రులు,

మత్స్యకారుల నాయకులు సభలో పాల్గొనిరి. నాటి ప్రధాన మంత్రి యైన రాజీవ్ గాంధీ త్వరలో మత్స్యకారుల కులాలన్నింటిని షెడ్యూల్ కులాలలో చెర్పించ గలరని ఆశించిరి.

దివి. 25-05-1986 న హైదరాబాద్ లో జాతీయ మత్స్యకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం కార్య నిర్వాహక వర్గం సమావేశం జరిగినది. సమావేశానికి సంఘ అధ్యక్షులు జె. వెంకటార్య గారు అధ్యక్షత వహించిరి. ఈ సమావేశంలో ఇంత వరకు సంఘ పరంగా చేపట్టిన కార్యక్రమములను వివరించారు. మత్స్యకారులను నిమ్న జాబితాలో చేర్పించ వలసిందిగా కోరారు. ఏడవ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి కార్య క్రమాలు ప్రత్యేక బ్యాంకుల నిర్మానాలకై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ, మత్స్యకారుల నియమావళిని వివరించారు. సామూహిక భీమా పథకం అమలు పర్చాలని, రిజర్వాయర్లు, చెఱువులు, కాల్వలు, కుంటలను, మత్స్యశాఖ ద్వారా సక్రమమైన లీజు లకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయులకు సంభంధించిన యువతీ యువకుల వివాహ సంబంధాల ఏర్పాటు, సంఘములో 6,815 సంఖ్యలో ప్రాథమిక క్రియాశీలక సభ్యత్వం, నఫ్, మాసపత్రికకు చందాదారులను చేర్పించుటకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, సంఘీయులలో సమైక్యతను పెంపొందించాలని కోరారు.

సాయంకాలం అయిదు గంటలకు ఏర్పాటైన సభకు, జాతీయ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ప్రొఫెసర్ బి. రాంచందర్ రావు గారు ముఖ్య అతిధి గా పాల్గొనిరి. శ్రీ. జె. వెంకటార్య అధ్యక్షత వహించిరి. సంఘ కోశాధికారి గుఱ్ఱం సత్యనారాయణ స్వాగతం పలికారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అసమాన సేవలందించి, విశ్వ విఖ్యాతి గాంచిన మహా మనీషి, మహాన్విత ప్రజా ప్రతినిధి ఆచార్య బి. రాంచందర్ రావు గారి ఆదర్శవంతమైన ప్రజా సేవను కొనియాడుతు, మత్స్యకారుల భవిష్యత్తుకు విశిష్ట సేవలు మరింతగా అందించి, మత్స్యకారుల ఆశాజ్యోతిగా వెలుగొందాలని, ఆకాంక్షిస్తూ సన్మాన పత్రం సమర్పించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన సంఘ నాయకులు శ్రీ రావు గారిని పూల మాలలతో సత్కరించారు.

మత్స్యకారులకు సంబంధించిన అనేక విషయాలను ఉదహరిస్తూ రాష్ట్ర

ముఖ్యమంత్రి కి సమర్పించుటకు రూపొందించిన మెమోరాండమును సంఘ సహాయ కార్యదర్శి డా॥ పి. వెంకటనారాయణ గారు చదివి వినిపించారు. ప్రస్తుతం జాతీయ మత్స్యకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగమునకు శ్రీ మల్లాడి స్వామి గారు అధ్యక్షులుగా శ్రీ. పి. గిరి గారు ప్రధాన కార్యదర్శిగా యున్నారు.

"పరోపకారమె పుణ్యము పరపీడనమె పాపము"

## 3. భారతదేశంలోని రాష్ట్రాల వారి మత్స్యకారుల కులములు

క్రీ॥శ॥ 1953 సం॥ము వెనక బడిన జాతుల వారి కమీషన్ తీర్మాణము ప్రకారముగా మన కులము కూడా వెనుక బడిన జాతులలో యొకటిగా చేర్చ బడినది. నిజస్థితి ఆలోచించిన వెనుక బడిన తరగతులలో కొన్ని తరగతులు చాల హీన స్థితిలో యున్నవి. ఇట్టి హీన స్థితి గల తరగతులలో మన జాతి యొకటి. యని చెప్పక తప్పదు. వెనుక బడిన తరగతుల సంఘం వారు శ్రీ॥ బొజ్జం నర్సింలు గారి నాయకత్వంలో తగు మేలు చేయుటకు ప్రయత్నించు చున్నారు. ఈ విషయములో వారు పడుచున్న పాట్లు చాలా ప్రశంసనీయ మైనవి. యని ఆనాడు కీ॥శే॥ సందిరి బాలయ్య గారు నుడివిరి.

*ఈ దిగువ పట్టిక వాని వివరముల తెలియజేయును.*

1. **ఆంధ్రప్రదేశ్:-**

| | |
|---|---|
| 1. అగ్నికుల క్షత్రియ | 7. గంగపుత్ర |
| 2. బెస్త | 8. గూండ్ల |
| 3. పల్లి | 9. వన్యకుల క్షత్రియ |
| 4. ఓడబలిజ | 10. బోయి |
| 5. జాలరి | 11. నెయ్యల |
| 6. గంగావారు | 12. పట్టపు కాపులు |

2. **అస్సాం:-**

| | |
|---|---|
| 1. బోయ్ | 5. మల్లాహ |
| 2. జాలొమాలొ | 6. మాలాకర్ |
| 3. కోయ్ బరత | 7. నమ్ సుద్ర, నమ్ద |
| 4. కోటల | 8. పట్ని |

**3. బిహార్:-**

1. బైండ్
2. ధీమర్, ధీవర్, ధేవర్
3. గోడియ, గోండ్ గెరియ, గురియ, రాజ్‌గోండ్
4. కేవట్, కియోట్
5. ఖార్‌వార్, ఖైర్‌వార్, కేర్‌వార్
6. ఖాజి
7. కైబరత
8. కహార్
9. మన్‌జి-మజి
10. నిశాద్
11. టియర్, టయర్, ట్రైర్
12. మల్లాహ

**4. ఢిల్లీ:-**

1. ధిమార్, ధీమర్, దేవర్
2. గోడియ, గోండ్, గెరియా, గురియ, రాజ్‌గోండ్
3. జిమర్, జిన్‌వార్, జివార్, జిర్, జీర్
4. కేవట్, కివేట్
5. కహార్
6. మల్లాహ
7. నిశాద్
8. తురాహ, తురేహ, తురియాహ్

**5. గోవ:-**

1. నాయక

**6. గుజరాత్:-**

1. బోయ్, దిన్‌వార్ బోయ్, కాడర్‌బోయ్, ఖాదిబోయ్, ఖాస్బబోయ్, జింగాబోయ్, పరదేశి బోయ్, రాజ్‌బోయ్.
2. ధివార్, ధీమర్, ధిమర్, ధివర్, దేవరా
3. గోండ్, రాజ్ గోండ్
4. కోలి, మహాదేవ్‌కోలి, మలహర్‌కోలి, డోంగర్‌కోలి, కోల్‌చ, కోల్‌గ, టోకరెకోలి
5. కిరాట్, కీర్

**7. హరియాన:-**

1. ధిమర్, ధీమర్, ధివర్, దెవర్
2. జిమర్, జిన్‌వార్, జిర్, జీన్
3. కొహర్,
4. మైలార్

**8. హిమాచల్ ప్రదేశ్:-**

1. ధిమర్, ధీమర్, ధ్రీవ, ధెవార్
2. జిమర్, జిన్‌వార్, జివోర్, జిర్‌జీర్
3. కాహర్
4. మల్లాహ

**9. జమ్ము,కాశ్మీర్:-**

1. దిమర్, ధీమర్, ధీవర్, ధెవార్ 3. కహార్
2. జిమర్, జిన్‌వార్, జిర్, జీర్ 4. మల్లాహ

**10. కేరళ:-**

1. ధేవర (ఆర్య, వాల, మక్కువ, ముఖ్యబోయ్, మలయ, అర్వాతి, మాల ఆర్య)
2. మీనుగర, మానిగర 3. మోగెర

**11. కర్నాటక:-**

1. అంబిగ
2. బెస్త - బెస్తారు
3. బనెబెస్తారు
4. భారిక, భారికర్,
5. బోయి, భోవి, బోవి
6. భీష్మకుల
7. గంగపుత్ర
8. గంగకుల
9. గంగమెక్కలు
10. గౌరిమాత
11. గంగరాసురు
12. రోనికార, గోండ్, రాజగోండ్
13. గంగమాతు
14. హరికాంతర
15. జాలగెరే
16. కబ్బెర
17. కొరాచ
18. కోలి
19. కాహర్, కబ్బలింగ
20. మీనుగర, మానిగర
21. బొగవీర
22. ముకువన, ముకువారె,ముకుయార్
23. మరకుల
24. మొగెర
25. మెలంటు
26. మద్దెర
27. మచిద, మచ్చిమర్ - మాచాల,మచవ,
28. ముదిరాజ్
29. నాయక, నయకార, నయ్
30. నీరగనికార
31. నలియర్
32. పరవర
33. సునాజిగ
34. సఫలుల
35. సూతక్
36. తొరియల, కహటె
37. వనియకాపు ( వన్నె, వన్నియ, పల్లెరెడ్డి)
38. సివియార్, సివియర్

## 12. మధ్యప్రదేశ్:-

1. ధిమర్, ధీమర్, ధివర్, ధైవార్, దెవర్
2. బోయ్, (జిన్గా)
3. గోడియ, గోండ్, గరియ, గురియ, రాజ్‌గోండ్
4. కెవట్, కివట్
5. ఖార్‌వార్, ఖేర్‌వర్, ఖర్‌వార్
6. కీర్
7. కాహర్
8. మల్లాహ
9. మన్‌జి, మజి, మజవార్,
10. నిశాద్
11. ఖైర్‌వార్
12. తుర్హ, తుర, తురాహ, తురేహ, తురియాహ
13. టియర్, టయార్, టైర్

## 13. మహారాష్ట్ర:-

1. బోయ్, దిన్‌కర్‌బోయ్, గడ్‌హర్ బోయ్, ఖాదిబోయ్, ఖాసెబోయ్, జింగబోయ్, పరదేశిబోయ్, రాజ్‌బోయ్
2. ధివర్, ధీమర్, ధిమర్, ధైవర్
3. డోంగర్‌కోలి, కోలెహ, కోల్గ, టోకరెకోలి
4. కహార్, ధురియకహార్, గడియకహార్, గోండ్‌కహార్
5. కిరాత్,కీర్,
6. కేవట్, కివట్
7. ఖైర్‌వార్
8. మచ్చెంద్ర, మచ్చువ,
9. మన్‌జి
10. గోండ్, రాజ్‌గోండ్
11. తండెల్,
12. పల్లెవారు
13. మన్‌జి, మలహర్,
14. నిశాద్

**14. మణిపూర్:-**

1. నమ్‌సుద్ర
2. పట్నీ

**15. మేఘాలయ:-**

1. జాలో - మాలో
2. జాలో
3. మాలో
4. కైబరత
5. జలియ
6. నమ్‌సుద్ర
7. పట్నీ
8. బోయ్

**16. మిజోరమ్:-**

1. జాలో-మాలో
2. జాలో
3. మాలో
4. కైబరత
5. జలియ
6. నమ్‌సుద్ర
7. పట్నీ
8. బోయ్

**17. ఒరిస్సా:-**

1. దెవర్, ధేవర్, దివర్
2. బొయ్, బొవి
3. గోండ్, గోండో,
4. జలియ, జాలియ, జల
5. జాలో-మాలో, మాల,
6. కైబరత, జాలియ, కైబర్‌ట

**18. పంజాబ్:-**

1. ధిమర్, ధీమర్, ధివర్, దెవర్
2. జిమర్, జెవార్, జివార్, జిర్, జీర్
3. కహార్
4. మల్లాహ

## 19. రాజస్తాన్:-

1. ధిమర్, ధీమర్, ధివర్
2. బోయ్
3. గోండ్, గోడియ, గరిఎ, గురియ, రాజ్‌గోండ్
4. కాహర్
5. కేవట్, కివోట్
6. జిమర్, జిన్‌వార్, జైవార్, జిర్, జీర్
7. కీర్
8. మల్లాహ
9. మన్‌జి, మజిహి, మజవార్
10. రైక్‌వార్
11. కోలిడోర్, టోక, కోలి కోల్ఇ, కోల్ఞ

## 20. త్రిపుర:-

1. జాలియ, కైబట్ట
2. కాహర్
3. కియొటు
4. నమ్‌సుద్ర
5. పట్ని

## 21. తమిళనాడు:-

1. బెస్త
2. బెస్తారు
3. నరికాంత
4. కార్వి
5. కడ్డర్, కడ్డెర
6. మీనుగర, మానిగర
7. ముక్కువార్, ముక్కువార్, ముక్‌యార్
8. పరివార, పరవార
9. మీనెవార్ (పర్వతరాజకులము) పట్టణవార, సెంబదేవర
10. సివియార్, సివియర్

## 22. ఉత్తరప్రదేశ్:-

1. ధిమర్, ధీమర్, ధిన్‌వార్
2. గోడియ, గోండ్, గరియ, గురియ, రాజ్‌గోండ్
3. బైండ్
4. జిమర్, జిన్‌వార్, జిర్, జీర్, జివార్
5. కాహర్
6. కేవట్, కియోట్
7. ఖార్‌వార్, ఖేర్‌వార్,
8. మల్లాహ
9. మన్‌జి, మజిహి, మజవార్
10. నిశాద్
11. కైర్‌వార్
12. తురాహ, తురాహో, తురేహ, తురైహో

## 23. పశ్చిమబెంగాల్:-

1. బైంద్
2. బైడి
3. బైయ, చైన్, బర్‌చైన్,
4. దులె
5. దెవర్, దివర్
6. గోండ్, గోండొ, గురుహి
7. గొంటి
8. జొలొ-మాలొ, మాలొ
9. కైబర్త, జాలియ
10. కోటల్
11. కెవట్, కెవటా, కివోట్, కివుట్ కెవర్,కియోట్.
12. కద్మ
13. కోల
14. ఖార్‌వార్, ఖిర్‌వార్, ఖైర్‌వార్
15. మల్లాహ
16. మెట
17. నమ్‌దాస్, నమ్‌సుద్ర
18. పట్ని
19. టియాస్, టియర్, టయెర్
20. సర్‌దియ.

ఈ దిగువ రాష్ట్రాలలోని మత్స్యకారులను గిరిజన,హరిజనులుగా గుర్తించిరి. మహారాష్ట్ర, కర్నాటక, అరుణాచలప్రదేశ్, అస్సామ్, మేఘాలయ, మిజోరమ, పశ్చిమబేంగాల్, ఒరిస్సా **రాష్ట్రాలలో:-**

| | |
|---|---|
| 1. కోలి-మాలహార్ (మహారాష్ట్ర) | యస్.టి. |
| 2. నాయక (కర్నాటక) | యస్.టి. |
| 3. జాలొ-మాలొ, జాలొ, మాలొ | యస్.సి. |
| 4. జాలియ, కైబర్త | యస్.సి. |
| 5. జాలియ | యస్.సి. |
| 6. కొరాచా | యస్.సి. |
| 7. మాచలా | యస్.సి. |
| 8. నమ్‌సుద్ర | యస్.సి. |
| 9. పట్ని | యస్.సి. |

**పరోపకారమే పుణ్యము పరపీడనమే పాపం**

## 4. మత్స్యకారులను గిరిజనుల జాబితాలో చేర్పించుటకు జరిగిన కృషి

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర మేర్పడిన నాటినుండి అగ్నికుల క్షత్రియ సంఘము వారు మత్స్య కారులందరిని గిరిజనుల జాబితాలో చేర్పించుటకు ప్రయత్నించు చుండిరి.క్రీ॥శ॥1958లో వీరిస్థితి గతులను పరిశీలించి వీరిని గిరిజన జాబితాలో చేర్చుట న్యాయమని నిర్ణయించిరి. క్రీ॥శ॥ 1962 సం॥లో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులందరు, ఆది ఆంధ్రుల కంటే మిక్కిలి వెనుక బడియున్నారని. క్రీ॥శ॥ 1962 సం॥లో ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు అసెంబ్లీ సమావేశము నందేకగ్రీవముగా నంగీకరించిరి. క్రీ॥శ॥ 1966 మార్చి నెలలో హైదరాబాద్ నందు అసెంబ్లీ హాల్ ముందు కీ॥శే॥ బొడ్డుపులి గోపాల్ రాజు గారు, శ్రీ నడికుదిటి జగన్నాథరావు గారు, శ్రీ జె.దుర్గయ్య గారు, శ్రీయమ్.శ్యామ్‌రావు గారు నిరాహార దీక్షబూనిరి. పై కృషి ఫలితముగా 18-06-1966 తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు లెటరు నెం: 1874 హెచ్.హెచ్. 2/65-13 Edn. Dt: 18-06-66 ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు సిపారస్ చేయ బడెను. ఆనాటి సంఘ నాయకులు శ్రీ నాయుడు రామానుజం గారు, అవని గడ్డ హనుమంతరావు గార్లు ఢిల్లీ వెల్లి ప్రధాన మంత్రి ఇందిరా గాంధి గారిని కేంద్ర మంత్రులను కలనుకొని మెమోరాండంలు సమర్పించిరి. 1968 సం॥లో పెదసింగ్ లక్ష్మన్‌రావు గారు, నాయుడు రామానుజంగార్లు ఢిల్లీ వెల్లి రాష్ట్రపతి జాకీర్‌హుసేన్ గారిని, ప్రధాని ఇందిరా గాంధి గారిని, అశోక్‌మెహతా గారిని, జగజీవన్ రాం గారిని, డా॥కె.యల్.రావు గారిని శ్రీయం.చెన్నారెడ్డి గారిని మున్నగు కేంద్ర మంత్రులను కలుసుకొని విషయమును విపులీకరించగా వారందరు పరిశీలించెదమని సమాదాన మిచ్చిరి.

ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులుశ్రీ. ఎ.యల్.మల్లయ్యగారు, శ్రీ బి.గంగారామ్, శ్రీ రావులపెల్లి నర్సయ్య గారు, సిటి మాజి అధ్యక్షులు శ్రీ గాండ్ల గౌరిశంకర్ గారు, శ్రీ మధునాల వెంకటేశం గారు, శ్రీ మంగిలిపెల్లి సత్యనారాయణ గారు, శ్రీ కీ॥శే॥ యన్.యాదగిరి మొదలగువారందరు మత్స్యకారులను గిరిజనులలో చేర్పించుటకు కృషి చేసిరి.

ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులుఎ.యల్.మల్లయ్య గారు ప్రధాన కార్యదర్శి కె.వి.లక్ష్మణ్‌రావు గారు, బాలకృష్ణ గారు నగర సంఘం వారి

నాయకత్వంతో రెండవ సారి ఢిల్లీ వెల్లి మత్స్యకారులను గిరిజనులలో కలుపుటకు ప్రయత్నించిరి. అప్పటి ముఖ్యమంత్రి గౌ॥శ్రీ.కాసు బ్రహ్మానందరెడ్డి గారి హయాంలో ప్రభుత్వం వైపున కేంద్ర ప్రభుత్వమునకు రికమెండ్ చేయించిరి.

ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులుగా మరియు భారత దేశ మత్స్యకారుల ఐక్యవేదిక అధ్యక్షులుగా శ్రీ.కాపర్తి కృష్ణ గారు 1985 సం॥ నుండి 2001 వ సం॥ వరకు అనేక సార్లు ఢిల్లీ వెల్లి ప్రధాన మంత్రులకు, కేంద్ర మంత్రులకు, ప్రతిపక్ష నాయకులకు, మత్స్యకారులను యస్.టి జాబితాలో చేర్పించుటకు అనేక మెమోరాండముల సమర్పించిరి.

## 5. మన పత్రిక:-

ప్రప్రథమున వార్తా పత్రిక గ్రీసుదేశములోని వెన్నిసు నగరమున వెలుబడినది. నిద్ర మత్తులో యుండి చిమ్మ చీకటిలో కొట్టు మిట్టాడుచు ప్రకాశ మెరుగని మానవ జాతిని మేలుకొల్పునది పత్రిక. ఇది ప్రపంచ విజ్ఞాన సముపార్జనను ఎప్పటి కప్పుడు తెలియజేయును. క్షణ క్షణం మార్పు జెందు విశ్వ వికాసమును ప్రకటింప జేయును. విశ్వమందలి మానవ సమాజమును నేకము జేయును. వణిజుల కిది వరప్రసాదము, రాజకీయ నాయకుల కిది రాచబాట, సంఘ సంస్కర్తల కిది చక్కని ప్రచార సాధనము, నిరుద్యోగులకు నీరాజనము. సమాజమునందు మిక్కిలి వెనుక బడి అనగారియున్న ప్రజలకిది ఆశాజ్యోతి

భారత దేశము నందు బ్రిటిషువారు మొట్ట మొదట "ఇండియాగెజిట్ " అను ప్రతికను ప్రారంబించి యుండిరి క్రీ॥శ॥ 1885 సం॥లో దేశ భాషలందు "పత్రికలు" ప్రచురించ బడెను. ఆంధ్రభాష యందు కాశీనాధుని నాగేశ్వర్‌రావు పంతులు గారు "ఆంధ్రపత్రిక" ను మొదట వార పత్రికగా ప్రారంభించి యుండిరి. తెలుగు భాష యందు కాలక్రమమున అనేక పత్రికలు దిన,వార, పక్ష, మాస పత్రికలు గా వెలుబడి, భక్తి, జ్ఞాన, రాజకీయ, వినోద, విజ్ఞానములు మొ॥ లగు అనేక విషయములను ప్రజా బాహుల్యమున కందించినవి. పత్రికలు చదువుట వలన ప్రపంచము నందలి వివిధ విషయములకు సంబంధించిన పరిజ్ఞానము పెంపొందును. ఇతర ప్రాంతములందలి ప్రజల జీవన విధానములు, ఆచార వ్యవహారములు, విజ్ఞాన వ్యాపార, భక్తి, జ్ఞాన, నీతి బోధక విషయములు విపులముగా తెలుసు కొనుటకు పత్రికలు ఆధారము లగు చున్నవి.

శాస్త్ర పరిజ్ఞానము, పరి శోధనలు, అంతరిక్ష పరిశీలనలు, నవీన యంత్ర విషయములు తెలియును. ప్రభుత్వ కార్య కలాపములు ప్రజలకు, ప్రజల కష్ట సుఖములు, ఈతి బాధలు ప్రభుత్వమునకు తెలియ జేయు గొప్పసాధనము పత్రిక.

అన్ని రంగములందున అట్టడుగున యుండి పలు వెతల నందుచున్న అగ్నికుల క్షత్రియుల వెలుగు బాటగా 1925 సం॥లో కోరంగి నుండి "అగ్నికుల ప్రకాశిక" అను మాస పత్రికను పర్లాకిమిడి వాస్తవ్యులు కొప్పాడ సన్నయ్య నాయకర్ గారు ప్రారంబించగా జాతి పిత "పొన్నమండ లక్ష్మణస్వామి వర్మగారు" తుది వరకు నడిపిరి. అగ్నికుల క్షత్రియుల పురోభివృద్ధికి ద్వితీయ మాస పత్రికగా క్రీ॥శ॥ 1932 వ సం॥న పల్లవకేసరి "కట్టి సత్యరాజుగారి" చే ప్రారంభించబడి, పల్లవ రత్న " పెదసింగ్ వెంకటనారాయణ గారి" చే 1946 సం॥వరకు బందరు నుండి నడుప బడినది. ఈ రెండు మాసపత్రికలు అగ్నికుల క్షత్రియ మహా సంఘము చే నడుప బడి గొప్ప సేవ జేసినవి. ఇందు అగ్నికుల క్షత్రియల పుట్టు పుర్వోత్తరములు, ఆచార, వ్యవహారములు, విచార, నీతి, మత, గౌర వాది, శీల సంపదలను, భక్తి, జ్ఞాన, వైరాగ్య, దేశ, విదేశీయ, వార్త విశేషములను తెలియ జేయబడినవి.

చాలా కాలం వరకు అగ్నికుల క్షత్రియుల కెట్టి పత్రికలు లేకుండుటను గుర్తించి శ్రీ అంగాని " శ్రీరామ చంద్రవర్మ" "నావికా" పత్రికను కాకినాడ నుండి ప్రారంబించి పునఃప్రతిష్ట గావించిరి. క్రీ॥శ॥ 1964 వరకు పత్రిక నడుప బడి కుల సమస్యల గురించి ప్రభుత్వమునకు గుర్తింపు కలగ జేసి యుండిరి. తరువాత గౌరవనీయులు శ్రీ మల్లాడి స్వామిగారు " జలసారది. " అను మాస పత్రికను స్థాపించి, సంఘములో మిక్కిలి వెనకబడియున్న ఈ వర్గీయుల కష్ట నష్టములను, దేశ సేవను దశ దిశలుగా వ్యాపింప జేసి యున్నారు. కారణాంతరములచే ప్రస్తుతం పత్రిక నిలిపి వేయ బడినది.

గంగపుత్ర కుల పితామాహుడు క్రీ॥శే॥ సందిరిబాలయ్య గారి సంపాద కత్వము తో " గంగాజ్యోతి " అను మాస పత్రికను నడుప బడినది. గంగపుత్రుల మంచి చెడులు మానవ ధర్మము, స్త్రీ పురుష, బాల, బాలికలు ననుసరించ వలసిన మార్గములను, తదితర విషయములను ఎన్నో పద్య, గద్య, కథల ద్వారా హైదారాబాద్

రాష్ట్రమునందే గాక, ఇతర ప్రాంతము లందు కూడా నడుప బడుచుండెను. దీని వలన మన కులము వారికి గొప్ప మేలు జరిగిన దని చెప్ప వచ్చును."జీవన గంగా" అను మాసపత్రిక మత్స్య పారిశ్రామిక పత్యేక పత్రికగా 1986 సం॥ నుండి డి-బి-ఆర్-మిల్స్ రోడు, ఇందిరా పార్కు, హైదరాబాద్ నుండి వెలు బడినది. ఈ జీవన గంగలో మత్స్య సహకార సంఘాల విషయములు, వివరములు గంగపుత్ర సంఘాల విషయములు, యువజన సంఘాల విషయములు వివాహావేదిక, మున్నగు నవియు మత్స్య పారిశ్రామికుల సకల విషయాలను చర్చించు మాస పత్రిక గా నడుప బడుచున్నది.

ప్రొఫేసర్ బి.రాంచందర్‌రావు గారు ప్రధాన సంపాదకులుగా జాతీయ మత్స్యకారుల సంఘం ఎ-బి-14 పండారా రోడ్డు కొత్త ఢిల్లీ నుండి "నఫ్ జర్నల్" అను పేర 1986 నుండి ఒక పత్రిక వెలుబడినది. దానిలో పార్లమెంటులోని విషయాలు, పంచవర్ష ప్రణాళికలు మత్స్య పరిశ్రమ విషయాలు, ప్రత్యేక మంత్రి మండలి విషయాలు, మత్స్య పారిశ్రామికుల, గిరిజన జాబితాలో చేర్చు విషయాలు, మత్స్యకారుల నిధి నావికులకు డీజిల్ తగ్గింపు విషయము భారత జాతీయ మత్స్యకారుల కష్ట నష్టములు ప్రభుత్వము నుండి మత్స్యకారులు పొందవలసిన సదుపాయముల, మన కర్తవ్యము మొదలగున వెన్నియో విషయములు వెలువ రించబడివి.

ఎన్నో పత్రికలు పుట్టి పెరిగినప్పటికి అవి తమ జీవిత కాలాన్ని పూర్తిగా సంతరించక, కొన్ని పురుటిలోనే, కొన్ని కాలూనగానే తమ జీవిత కాలాన్ని పూర్తి జేసు కొన్నవి. దాదాపు (80) ఎనుబది లక్షల మత్స్యకారులున్న ఆంధ్ర ప్రదేశ్‌లో మన కులానికి స్వంత పత్రిక లేక పోవుట, మన కష్ట నష్టాలను, పురోభి వృద్ధిని చర్చించు ఏకైక మార్గము మృగ్య మయ్యెను. కావున ఆంధ్ర ప్రదేశ్ నందలి మత్స్య కారులందరికి కావలసిన పత్రికను స్థాపించి, దానిని శాశ్వత ప్రాతి పథిక పై సమర్థ వంతముగా పోషించుచు నిర్వహించుట కై రాష్ట్ర మందలి యువకులు, విద్యావంతులు, నాయకులు, పెద్దలు, ఉపాధ్యాయులు, ఆచార్యలు, ఉద్యోగులు మొ॥లగు అన్ని వర్గముల వారు దీక్ష వహించి అతి త్వరలో కార్య క్రమమును నడుపుదురు గాక. యని ఆఖాంక్ష. యదా రాజా తధా ప్రజ అన్నట్లు పెద్దలు,

నాయకులు ముందుకు వచ్చిన మిగితా వారందరు సహక రింతురు. శుభష్య శీఘ్రం అన్నట్లు శుభాన్ని చేకూర్చే ఆలోచనను వెంటనే ఆచరించండి.

**" మంచిపని యని చేప్పుకోకండి మంచి పని చేసి చూపండి "**

## 6. ఆంధ్రప్రదేశ్ జల సంపద

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఆగ్నేయ భాగమున బంగాళా ఖాతము అను సముద్రము కలదు. గోదావరి, కృష్ణ, పెన్నా నదులు, మహానది వాని ఉప నదులు, వాగులు, వంతలు మున్నగునవి. మూడు లక్షల కిలోమీటర్ల పొడువుగల నదీ మాతృకలు ప్రవహించి, బంగాళా ఖాతములో కలియు చున్నవి. ఇవియే గాక ఉత్తర భారత దేశము నుండి గంగ, యమున, బ్రహ్మపుత్రా నదులు వాని ఉప నదులు తూర్పు ముఖముగా ప్రవహించి హుగ్లీనది పేరుతో కలకత్తా సమీపంలో బంగాళా ఖాతములో సంఘ మించు చున్నవి. ఆంధ్ర ప్రదేశ్‌కు కోస్తా తీరము 982 కి.మీ. వ్యాపించి యున్నది. 5కిలో మీటర్లు మొదలుకొని 60 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణము గల 50 జలాశయములు గలవు. అవియే గాక శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, నిజాం సాగర్, ఉసేన్ సాగర్, మీరాలం, మాంజిరా, ప్రాజెక్టు ఎగువ మానేరు, దిగువ మానేర్ ప్రాజెక్టులు, పోచారం, కడెం ప్రజెక్టు, రామప్ప, లక్నవరం, బుద్దారం మొదలగు ఎన్నియో, మరిన్నెన్నియో జలాశయములు నదుల, పరివాహక ప్రాంతములు గలవు. 6,57,762 యకరముల విస్తీర్ణముగల 60 వేల చెఱువులు 2,500 చ.కి.మీ విస్తీర్ణము గలిగిన నీటి కయ్యలు పర్యాటక కేంద్రము గా అభివృద్ధి చెందుచున్న కొల్లేరు సరస్సు కలదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము జల సంపదకు నిలయమై మత్స్య సంపదకు అను కూలముగా యున్నది. మన జాతీయ ఆదాయము నందు మత్స్య పరిశ్రమకు ప్రముఖ స్థాన మున్నది. మన రాష్ట్రమునకు ఆదాయము చేకూర్చు పరిశ్రమలలో మత్స్య పరిశ్రమ యొకటి. ఈ పరిశ్రమ పై ఆధారపడి అనేక మంది ప్రజలు జీవించు చున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నూటికి తొంభై మంది మత్స్యాహారులై యున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ నందు మత్స్య పారిశ్రామికులుగా నున్న వారు. బెస్త వారు గంగపుత్రులు, గూండ్ల బెస్త వారు, పల్లీలు, అగ్నికుల క్షత్రియులు, ఓడ బలిజలు, జాలర్లు , వడ్డీలు, నెయ్యిలు, పట్టపు కాపులు ముఖ్యమైన వారు. మత్స్యకార సంఘాలను స్థాపించి మత్స్యపరిశ్రమకు గుర్తింపు గలగ జేసిన మహా మహులలో పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ గారు "అమరజీవి ". కొమర శంకర నారాయణ గారు, గంగ పుత్ర కుల పితామహులు క్రీ॥శే॥ సందిరి బాలయ్యగారు చిరస్మర ణీయులు.

విదేశ మారక ద్రవ్య సముపార్జనకు పోశకాహారోత్పత్తికి, అపార మత్స్య సంపదను వెలికి తెచ్చుటకు నిర్విరామ కృషి సాగించు చున్న శ్రామికుల జీవితము యుద్ధ రంగమున ప్రవేశించి, వీర విహారమును చేయు వీరుని జీవితము వలె దిన దిన గండముగా యున్నది. శ్రామికులు చిన్న చిన్న దోనెలు, తెప్పలు, నావలు, బోటులపై దిశలు తెలియని సాగర మధ్యమున వేటాడు చున్నారు. కోస్తా తీర ప్రాంతమున విశాఖ పట్టణము, కాకినాడ లలో మాత్రమే పిషింగ్ హార్బర్లున్నవి. శ్రీకాకుళం జిల్లాలో కళింగ పట్టణం, విశాఖ జిల్లాలో భీముని పట్టణము, తూర్పు గోదావరి జిల్లాలో ఓడల రేవు, పశ్చిమ గోదావరి జిల్లాలో నరసా పురము, కృష్ణా జిల్లా లో మచిలీ పట్టణము గుంటూరు జిల్లాలో నిజాం పట్టణము, ప్రకాశం జిల్లా లో రామయ్య పట్టణము మరియు నెల్లూరు జిల్లాలో కృష్ణ పట్టణము రేవులలో పిషింగ్ హార్బర్లు నిర్మించుటకు మంచి సదవకాశ మున్నది. వాని నిర్మాణముల ద్వారా శ్రామికులకు ఉపాధి ప్రభుత్వ మునకు విదేశ మారక ద్రవ్యము లభించును. విశేష విషయ మేమన మత్స్యములు జపాను వంటి ఇతర దేశములకు ఎగుమతి యగు చున్నవి. మంచినీటి చేపలు దేశములో వివిధ ప్రాంతములకు ఎగుమతి యగు చున్నవి.

ముఖ్యముగా తెలంగాణా ప్రాంతము నుండి చేపలను కలకత్తా, నాగపూర్, ప్రాంతములకు అధికముగా రవాణా చేయబడు చున్నవి. మంచినీటి చెఱువులలో సంకర జాతి చేప పిల్లలు పెంచ బడుచున్నవి. మత్స్యములను శాఖాహారముగాను, బలవత్తరమైన ఆహారముగాను, అన్ని పోషక పదార్థములు గలిగిన ఆహారంగాను స్వీకరించ బడుచున్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు (80) ఏనుబది లక్షల మంది

మత్స్య కారులు గలరు. కాని రాజకీయముగా ఎదుగక వెనుక బడి యున్నారు. పట్టుమని పది మంది శాసన సభ్యులు గాని పార్లమెంట్ సభ్యులు గాని మంత్రులు గాని లేక ప్రాతి నిథ్యము జరుగుట లేదు. సమైక్యత కొరవడి, ఆర్థిక సాంఘిక విద్యా విషైయిక ఉన్నతి లేక నేల నంటి పెట్టుకొని యున్నారు. మత్స్యకారులందరు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే యన్నట్లు వెనక బడి యున్నారు.

# మూడవ భాగము

## 1. సందిరి బాలయ్యగారు:-

గంగపుత్ర కుల పితా మహులు సందిరి బాలయ్యగారు కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామ వాస్తవ్యులు వీరు హైదరాబాదు - అక్బర్‌జా బజారు - జాంబాగ్ రోడ్డు మోజం జాహి మార్కెటులో కృష్ణా ట్రేడింగ్ కంపెని ద్వారా పండ్లు, తమలపాకుల వ్యాపారము చేయు చుండిరి. వ్యాపార నిమిత్తము ఆంధ్ర జిల్లాలకు పోవుచు వచ్చు చుండిరి. అక్కడ జరిగిన మత్స్య కారుల సంఘాల వ్యవస్థాపన, సంఘ కార్య కలాపముల, అభివృద్ధిని గాంచి, హైదరాబాద్ రాష్ట్రములోని మత్స్యకారుల స్థితి గతుల చూచి, వివిధ నామములతో పిలువ బడు తెగల ఏకము జేయుటకై క్రీ॥శ॥ 1934 సం॥మున (1344 ఫసిలీ) శ్రీపిట్టల నాగయ్య, శ్రీయుతులు మదునాల లింగయ్య, గుంటి రామయ్య, గుజ్జపు బాబయ్య, పూస భద్రయ్య, మొక్కల బాలకిష్టయ్య గారల సహకారముతో గంగపుత్ర సంఘమను పేర ఒక సంఘమును స్థాపించిరి. ఆ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ సందిరి బాలయ్య గారు ఎన్నుకో బడిరి. క్రీ॥శ॥ 1938 సం॥లో (1348 ఫసిలీ) జాంసింగ్ దేవాలయములో మొదటి వార్షిక మహాసభ జరిపి కొన్ని తీర్మాణములు జేసిరి. మన సంఘ కార్య కలాపములలో అత్యంత ప్రేమాభిమానములు జూపెడి బాలకవి శ్రీ. సత్యవాయి సత్యనారాయణ వర్మగారిని పిలిపించి కందికల్, షేకిపేట, ఖైరతాబాదులలో ప్రత్యేక సభలు జరిపిరి. క్రీ॥శ॥ 1940 నవంబర్ 4తేదిన (1350ఫసిలీ ఆజూర్ 29 తేది ) రెండవ వార్షిక మహాసభ ఛాదర్ ఘాట్ ఇమ్లి బన్‌లో జరిపిరి. క్రీ॥శ॥ 25-09-1941 సం॥లో తృతీయ వార్షక సభ నిర్వహించిరి. క్రీ॥శ॥ 1944 సం॥లో మొదటి సారి జిల్లాలలో సంఘముల నేర్పాటు గావించిరి.

జిల్లాల, పురముల, ప్రతినిధులు శ్రీయుత గడుప భూమయ్య, సందిరి మల్లేశం, మైస పరుషరాం, పి. అయిలయ్య సందిరి ముత్యాలు, గంగారాం, సందిరి యెల్లయ్య గార్లతో హనుమాన్ టేకిడి బ్రహ్మసమాజంలో సమావేశమై జిల్లాల ప్రచార గంగపుత్ర సంఘమును స్థాపించిరి. తద్వారా హైదరాబాద్ రాష్ట్రము లోని ప్రతి జిల్లా, తాలుకా, గ్రామాలలో గంగపుత్ర సంఘాలు స్థాపించ బడెను. కొన్ని గ్రామాలకు కొంత మూల ధనము నిచ్చి సహకార సంఘముల స్థాపించిరి. ప్రతిసం॥ము వార్షిక సభలు జరుప బడు చుండెను.

"గంగపుత్ర సమగ్ర చరిత్ర కై గ్రంధ పరిశోధక మండలిని స్థాపించి" ఒక కర పత్రము ను వెలువరించి వివరముల సేకరించ దలచిరి. కర పత్రములో పూర్వీకుల గ్రామము, తాలూకా, జిల్లా, మతము, గోత్రము, గురువులు, పురోహితులు, బిరుదులు, కవుల చరిత్ర, గ్రంథములు, శాసనములు, దాన పత్రములు, వంశము, వంశవృక్షము, గ్రంథాలయముల వివరములు పంపుటకు కోరనైనది. మన భానిసత్వము పురుషుల మేనలు, పల్లకీల మోత, వెట్టిచాకిరి, పురములలో స్త్రీలు ఇండ్లలో పనిచేయుట, గ్రామాలలో వెట్టిచాకిరి, వడ్లు దంపుట, కల్లు, సార మత్తు పదార్థముల నిషేదము విద్యా వ్యాప్తికై రాత్రి పాఠశాలలు నడుపుట, ఆశ్రమ పాఠశాలల నెలకొల్పుట మొ॥లగున వెన్నియో అచరణ చేయుటను పోత్సహించిరి. " గంగాజ్యోతి " యను మాస పత్రికను సంఘము ద్వారా నడిపిరి. ఆర్థిక, సాంఘిక, విద్యా, వైద్య, నైతిక, శారీరక, వ్యావసాయిక, మత్స్యపారిశ్రామిక, ఆద్యాత్మిక, విషయములలో ఆచార వ్యవహారములలో పెండ్లి పేరంటాలలో చావు బ్రతుకులలో వేరు వేరు పద్దతుల నిషెధించుచు, ఒకే పద్దతిని అమలు జేయుటకు 13వ నెంబరు గల ఒక ముఖ్య కర పత్రమును వెలవరించిరి, అనేక కర పత్రముల, మాస పత్రిక ద్వారా పల్లె పల్లెలో, గ్రామాలలో, పురములలో, తాలుకాలలో, జిల్లాలలో బహుళ ప్రచారము గావించిరి. క్రీ॥శ॥ 1953 సం॥న వెనుక బడిన జాతుల వారి కమీషన్ తీర్మాణము ప్రకారము శ్రీ బొజ్జం నర్సిం లు నాయకత్వాన మన కులమును "ఎ" గ్రూపు 1వ నెంబరులో చేర్పించిరి. క్రీ॥శ॥ 1954 జూన్ 25, 26,27,శుక్ర,శని, ఆదివారములలో తుల్జాభవన్, కాచిగూడ, హైదరాబాద్‌లో "అఖిల హైదరాబాద్ రాష్ట్ర గంగపుత్ర మహాసభ" తమ అధ్యక్షతన బ్రహ్మాండముగా జరిపిరి.

హైదరాబాదు రాష్ట్రంలోని పదహారు జిల్లాలలోని తాలుకా, గ్రామ, పల్లెల, మారు మూలల నుండి ప్రతి నిధులు సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొనిరి. క్రీ॥శ॥ 1956 సం॥లో గంగపుత్ర సంఘ ప్రతి నిధులతో సమావేశము జరిపి చర్చించి, మన సంఘమునకు ఒక నియమావళిని సిద్దము చేయించిరి. దానిని ఆంగ్లములో వ్రాయించి, 51/56 నెంబరుతో రిజిష్టరు చేయించిరి. అట్టి సంఘమునకు "ప్రదేశ్ గంగపుత్ర సంఘం" అని పేరు పెట్ట బడెను. ఆ మహా సభలోనే బైలా రూపు రేఖలు రూపొందించ బడెను. క్రీ॥శే॥ సందిరి బాలయ్య గారు ప్రియసోదరులు క్రీ॥శే॥సందిరి పోచయ్య గారు, క్రీ॥శే॥ సందిరి చిన బాలయ్య గారలు సంఘమునకు అనేక విధముల సేవ లందించిన త్యాగ ధనులు, సందిరిపోచయ్య గారు సంఘ పురోభివృద్ధికి, మిక్కిలి తోడ్పడిరి. క్రీ॥శ॥ 07-01-1967 తేదిన సందిరి బాలయ్య గారు గంగ పుత్రులందరిని దు:ఖ సాగరమున ముంచి అమరత్వమును పొందిరి. వీరి మృతి గంగపుత్రులకే గాక యావదాంధ్ర ప్రదేశ్ మత్స్యకార కులమునకే తీరని లోటు సంభవించెను.

## 2. శ్రీ అంబటి లక్ష్మయ్య గారి మల్లయ్య గారు (ఎ. ఎల్. మల్లయ్య గారు)

శ్రీ ఎ.ఎల్ మల్లయ్యగారి స్వగ్రామము నర్సింగబట్ల గ్రామము. మండలం మరియు జిల్లా నల్లగొండ. ప్రస్తుత నివాసము బి-యం.నగర్- ఇందిరా పార్కు, హైదరాబాద్. ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిర పడిరి. వీరు 25-05-1938 సం॥లో జన్మించిరి. 1956 సం॥లో స్థానిక సంఘంలో కార్యదర్శి గా యెన్నుకో బడిరి. 1958 సం॥లో నల్లగొండ జిల్లా గంగ పుత్ర సంఘం సహాయ కార్యదర్శిగా ఏన్నుకో బడిరి. 1972 సం॥లో రాష్ట్ర సంఘాధ్యక్షులు గా యుండిరి. అదే సం॥రం జిల్లా మత్స్య సహాకార సంఘం అధ్యక్షులుగాను మరియు తెలంగాణా కేంద్ర సహకార సంఘం అధ్యక్షులుగా యెన్నుకో బడిరి. 1982 సం॥లో నల్లగొండ జిల్లా గంగ పుత్ర సంఘం అధ్యక్షులుగా యుండి ఆదే సం॥రం సెంట్రల్ బోర్డు ఆఫ్ పిషరీస్‌కు దక్షణ భారత దేశం నుండి ఏకైక సభ్యునిగా యెన్నుకో బడిరి. 1-09-1991 సం॥లో ప్రదేశ్ గంగపుత్ర సంఘం స్వర్ణోత్సవాలు

అనేపేర 6వ మహా సభను దిగ్విజయముగా జరిపిరి. ఆ సభలో చెరువుల, కుంటల, పరస్థితి వెనుక బడిన తరగతుల వివరాలు, గిరిజన జాబితాలలో గంగ పుత్రుల చేర్చుట, గంగపుత్ర హౌసింగ్ సొసైటీల ఏర్పాటు రాష్ట్ర స్థాయి సంఘం అవశ్యకత, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల హక్కుల సంరక్షణ సంఘం ఏర్పాటు, కోస్తా ప్రాంతము వారి సమస్యలు, రోయ్యల పెంపకం, రాజకీయ రంగంలో మన వారి పాత్ర, మత్స్యకారుల సంక్షేమ నిధి, ఉద్యోగాల కేటాయింపు, ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల ఆర్థిక కార్పోరేషన్ అవసరం మొదలగు నెన్నియో విషయములను చర్చించిరి. రాజ్య సభలో మత్స్యకారుల ప్రతినిధి యుండాలని రాష్ట్రపతి జ్ఞాని జేల్‌సింగ్ మరియు ప్రదాని ఇందిరా గాంధీలను రాష్ట్ర ఆధ్యక్షులుగా కోరిరి. పై విషయాలే గాక మత్స్యకారుల ప్రమాద ఉచిత భీమా పథకము 15000 వేలనుండి 35000 వేల రూపాయల వరకు పెంచుటకు కృషి చేసిరి. మహిళ సొసైటీలు, ఋణాలు, ప్రాజెక్టుల వేలం రద్దు, లైసెన్సు విధానము పునరుద్ధరణ, ప్రతి జిల్లాలోని మత్స్యసహకార సంఘములకు జిల్లా కేంద్ర బ్యాంకులలో ప్రాతి నిధ్యం, ఋణ సౌకర్యం, రొయ్యల పెంపకం, భూముల కేటాయింపు, మన వారికి ప్రత్యేక గృహ నిర్మాణ పథకం, ఎండిన చెరువులకు కౌలు రకం మాఫి ప్రతి పాదన, మూడేళ్ళ కొక సారి కౌలు విధానం, తెలంగాణ, రాయల సీమకు ప్రత్యేక పథకం, మత్స్యకారుల పొదుపు సహాయ పథకం మొ॥దలగు విషయాలలో కృషి చేసిరి.

1992 సం॥లో ఆంధ్ర ప్రదేశ్ మత్స్య సహకార ఫెడరేషన్ ఆధ్యక్షులుగా యుండిరి. ఆదే సం॥రం ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల హక్కుల రక్షణ కమేటికి అధ్యక్షులుగా యుండిరి. 1993 సం॥లో రాష్ట్ర ప్రదేశ్ గంగ పుత్ర సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఎన్నుకో బడిరి. తేది 26-09-1994 సం॥లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘముల సమాఖ్య 6వ సర్వ సభ్య సమావేశం జరిపిరి. ప్రభుత్వ నిధుల విడుదల, ప్రాజెక్టుల అమలు, సహకార సంఘముల సంఖ్య పెంచుట, అనకాపెల్లి, మచిలీపట్నం, రేపల్లె ప్రాజెక్టు పరిధిలో పథకం అమలు, సంఘటిత సాగర మత్స్య అభివృద్ధి పథకం సమాఖ్య అమలు చేయు చున్న పథకాలు మొదలగు వానిని చేపట్టి యున్నారు. పై విధముగా సంఘమునకు, మత్స్యకారులకు ఏంతో సేవ చేయు చున్నారు.

**"మానవ సేవయే మాధవ సేవ"**

# 3. శ్రీ కాపర్తి కృష్ణగారు

శ్రీ కాపర్తి కృష్ణగారి ప్రస్తుత నివాసం రామాంతపురం హైదరాబాదు. తేది 10-09-1974 నుండి 10-03-1991 వరకు మరియు 04-02-1996 నుండి వీరు రామాంతపురం గంగ పుత్ర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మరియు 10-05-1978 నుండి 08-08-1990 వరకు రామాంతపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి. అధ్యక్షులుగాను 01-07-1981 నుండి 30-06-1984 వరకు తెలంగాణ కేంద్ర మత్స్యపారిశ్రామికుల సంఘమునకు డైరెక్టరుగాను, 01-07-1984 నుండి 30-06-1987 వరకు తెలంగాణ కేంద్ర మత్స్య పారిశ్రామికుల సహకార సంఘం చేర్మెన్ గాను యుండిరి. 22-08-1984 నుండి 30-06-1987 వరకు నేషనల్ పెడరేషన్ ఆఫ్ పిషర్‌మెన్ కో ఆపరేటివ్ లి. న్యూ ఢిల్లీకి డైరక్టర్ గాను, 02-01-1988 నుండి ఆంధ్ర ప్రదేశ్ గంగ పుత్ర సంఘం అధ్యక్షులుగా యుండిరి. 10-06-1993 నుండి ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులుగా యున్నారు. 07-07-1991 నుండి 06-07-1996 వరకు ఉప్పల్ కొలాన్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం లి॥ అధ్యక్షులుగా, 20-10-1990 నుండి 06-07-1996 వరకు బోర్డ్ ఆఫ డైరెక్టర్ రంగారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహా కారం సంఘం లి॥కు, 08-07-1992 నుండి 06-07-1994 వరకు హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నాంపెల్లికి వైస్‌చేర్మెన్ గాను 31-12-1988 నుండి 1996 వరకు ఉప్పల్ పట్టణ కాంగ్రేస్ కమిటికి అధ్యక్షులుగా, 1997 నుండి రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ కమిటి ఉపాధ్యక్షులుగా 10-08-1997 నుండి రామాంతపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి॥ అధ్యక్షులుగా యున్నారు. 20-10-1997 రంగారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి॥ అధ్యక్షలుగా, 28-12-2000 నుండి నేషనల్ ఫెడరేషన్ అఫ్ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ లి॥ న్యూఢిల్లీ సౌత్ జోన్ బోర్డ్ ఆఫ్ డైరక్టర్ గాను 29-09-1997 నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యపారిశ్రామికుల సహకార సంఘాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా యున్నారు. 14-02-1987 నుండి నేషనల్ ఫిషర్ మెన్ యునైటెడ్ ఫోరం న్యూఢిల్లీ చైర్మన్ గా యున్నారు.

మత్స్యకారులను ఎస్టి జాబితాలో చేర్పించుటకు శ్రీ కాపర్తి కృష్ణగారు ఈ దిగువ విధముగా కృషి చేయుచున్నారు.

1. 1985 లో ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీగారికి తొలిసారి మెమొరాండం సమర్పించిరి.
2. 1990 లో ప్రధాన మంత్రి గారికి పది మంది ప్రతి నిధులతో మెమారాండం సమర్పించిరి.
3. 1991 లో ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్‌గార్కి మెమోరాండం సమర్పించిరి.
4. 08-08-1995 లో 93 మంది ప్రతినిధులతో ప్రధాన మంత్రి శ్రీపి.వి.నర్సింహా రావు గారికి మెమోరాండం సమర్పించిరి.
5. 1995 లో లోకసభ బి.జె.పి. ప్రతి పక్ష నాయకులు శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ గారికి మెమోరాండం సమర్పించిరి.
6. 12-12-1995 సం॥లో 500 మంది ప్రతినిధులతో న్యూఢిల్లీలో జాతీయ మత్స్యకారుల సదస్సులో పాల్గొని అన్ని పార్టీల వారికి వినతి పత్రముల సమర్పించిరి.
7. తేది 15-07-1996,11-09-1996 మరియు 27-11-1996 మూడు పర్యాయములు ప్రధాన మంత్రి శ్రీ హెచ్-డి- దేవగౌడ గారికి మెమోరాండం సమర్పించిరి.
8. తేది 30-08-1997 రోజున ప్రధాని శ్రీ ఐ.కె. గుజ్రాల్ గార్కి మెమోరాండం సమర్పించిరి.
9. 08-03-1999 రోజున శ్రీమతి మేనకా గాంధీ గార్కి మెమోరాండం సమర్పించిరి.
10. 10-03-1999 రోజున 60 మంది ప్రతి నిధులతో ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ గారికి మెమోరాండం సమర్పించిరి.
11. తేది 03-08-2001 సం॥లో శ్రీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ కు 40 మంది ప్రతినిధులతో మెమోరాండం సమర్పించిరి.
12. 25-08-2001 లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడి గార్కి మెమోరాండం సమర్పించిరి.

## 4. పొన్నమండ లక్ష్మణస్వామి వర్మగారు :-

పొన్నమండ లక్ష్మణస్వామివర్మ గారు కోరంగిలో జన్మించిరి తండ్రి పేరు వెంకటరెడ్డి, తల్లి పేరు మంగమాంబ. ఇతడు చెన్నపురి వహ్నికుల క్షత్రియ మహా సంఘము నకు అను బంధముగా అంధ్ర జిల్లాల మత్స్యకారుల కొరకు క్రీ॥శ॥ 1901 సం॥లో అగ్నికుల క్షత్రియ సంఘమును తూర్పు గోదావరి జిల్లా కోరంగి యందు స్థాపించిరి. దేశ ప్రజలకు మహాత్ముడు గాంధి గారి వలె అగ్నికుల క్షత్రియులకు ఈయన జాతిపిత, సత్యశీలము, ఓర్పు, పట్టుదల, దయా దాక్షిణ్యములు, విధి నిర్వహణ, సంఘ సేవా, ప్రజోపకారము ఈయన సహజ గుణములు. కాకినాడ కోరంగి రోడ్డు మార్గమున నున్న మట్లపాలెం వద్ద తమ తల్లి పేర ఒక విశ్రాంతి భవనము కట్టించి, చలి వేంద్రము నేర్పాటు గావించిరి. కోరంగి యందు అయుర్వేద వైద్యశాలను స్థాపించిరి. క్రీ॥శ॥ 1901 సం॥మున ఆంధ్ర దేశ జనాభా లెక్కల సేకరణ సందర్భమున పల్లీలు, పల్లెకార్లు, మరకాంద్రు మున్నగు నామములతో పిలువ బడువారిని అగ్నికుల క్షత్రియులుగా నమోదు చేయించిరి. అగ్ని కుల క్షత్రియులని వ్రాయ రాదని ఇతర కులస్థులు అభ్యంతరము పెట్టిరి. వీరు వైస్రాయి గారిని మద్రాసు గవర్నర్ గారిని కలుసు కొని మెమోరాండములు, సమర్పించి, వారు అదేశాలిచ్చునట్లు జేసిరి. సంఘము తరుపున క్రీ॥శ॥ 1925 సం॥న " అగ్నికుల ప్రకాశిక "అను మాస పత్రికను స్థాపించి క్రీ॥శ॥ 1930 వరకు నడిపిరి. క్రీ॥శ॥ 1930 సం॥ మే 18,19 తేదీల యందు కోరంగిలో అగ్నికుల క్షత్రియుల మహా సభ బ్రహ్మాండముగా జరిపిరి. సంఘ ప్రచార నిమిత్తం ఒక కార్యలయము, పరి వారము ఏర్పాటు గావించి, సంఘ ప్రచారం గావించిరి. 120 రకముల ఆయుర్వేద ఔషదముల తయారు జేసి బర్మా, ఆఫ్రికా, ఇండియాలోని అన్ని రాష్ట్రములలో వ్యాపింప జేసి గొప్ప గొప్ప యోగ్యతా పత్రముల పొందిరి. లక్ష్మణ స్వామి వర్మగారు గొప్ప త్యాగ ధనులు, కార్యశీలి, మహా మనీషి, వీరు క్రీ॥శ॥ 1944 సం॥మున తమ భౌతిక కాయమును వీడి స్వర్గ మలంకరించిరి.

## 5. పెదసింగ్ లక్ష్మణ్‌రావుగారు:-

పెదసింగ్ లక్ష్మణ్‌రావు గారు దేశ, విదేశములలో విద్యాభ్యాసము గావించి విఖ్యాతి పొందిరి. పెదసింగ్ వంశమున ఎందరో మహాను భావులు దాతలు గాను పరోపకార పారీణులు గాను, త్యాగ ధనులు గాను ప్రఖ్యాతి వహించిరి. అట్టి వంశమున శ్రీ.పి.లక్ష్మణ్ రావు గారు జన్మించిరి. వీరు రాజకీయము నందు ప్రవేశించి ప్రముఖ నాయకులుగా గుర్తింప బడిరి. వీరు బందరు నుండి మూడుసార్లు శాసన సభ్యులుగా ఎన్నుకొన బడి ప్రజాసేవ గావించిరి. అగ్నికుల క్షత్రియ సంఘాధ్యక్షులుగా నుండి కులాభి వృద్ధికి గొప్ప కృషి గావించిరి. అగ్నికుల క్షత్రియ విద్యార్థులకు హాస్టల్లలో అవకాశమును కల్పించు అనుమతిని సాధించి, తద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడిరి. అగ్నికుల క్షత్రియులను గిరిజనుల జాబితాలో చేర్పించుటకు అనేక శ్రమలు పడి దీక్షతో రాష్ట్ర అనుమతిని సాధించిరి. పార్లమెంటులో తుది నిర్ణయం గైకొను అవకాశములను గూర్చి అనేక సార్లు ఢిల్లీ వెళ్ళి ప్రయత్నములు జేసిన మహా ఘనుడు.

### 6. నాయుడు రామానుజం గారు

రామానుజం గారు ప్రకాశం జిల్లా కరేడు గ్రామమున తేది 04-06-1916 న జన్మించిరి. తండ్రిపేరు రాఘవులు నాయకర్ గారు 1937 నుండి వీరు రాజకీయములో ప్రవేశించి కాంగ్రెస్ వాదిగా పేరు పొందిరి. నిరంతరం అగ్నికుల క్షత్రియుల అభివృద్ధిని కాంక్షించెడి వారు. 1946-48 వరకు విజయవాడ పట్టణ అగ్నికుల క్షత్రియుల సంఘం కార్యదర్శిగా,1956 నుండి ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంఘం జాయింట్ సెక్రటరిగా యుండిరి. 1967 నుండి సంఘం ఉపాధ్యక్షులుగా నుండి సంఘాభి వృద్ధికి తోడ్పడిరి. 1966 సం॥నుండి 1979 వరకు అగ్నికుల క్షత్రియులను షడ్యూల్ ట్రయిబ్సు జాబితాలో చేర్పించుటకు అచంచల కృషి గావించిరి. ఎన్నో మెమోరాండములను సమర్పించిరి. 1976-79 వరకు అగ్నికుల క్షత్రియుల సంఘం అధ్యక్షులుగా యుండి గొప్ప సేవలు అందించిరి.

## 7. శ్రీ మల్లాడి స్వామి గారు.

శ్రీ మల్లాడి స్వామి గారి స్వస్థలము కాకినాడ ఫ్రేజర్ పేట. విద్యార్థి దశ యందు కాకినాడలో అగ్నికుల క్షత్రియ సంఘమును స్థాపించి, బాల బాలికల విద్యాభివృద్ధికి పాటు బడిరి. 1951 నుండి 1959 వరకు సినిమా రంగములో పని చేసిరి. వీరు 1956 లో రాజకీయ రంగమున ప్రవేశించిరి. 1964 సం॥లో కాకినాడ పురపాలక సంఘ సభ్యులుగా ఎన్నికైరి.

1968 సం॥లో ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సంస్థను రూపొందించి, అధ్యక్షులుగా ఎన్నుకొన బడిరి. వెనుక బడిన తరగతుల, మత్స్య పారిశ్రామికుల యొక్క స్థితి గతుల, సమస్యల సమాచారముల బహుళ ప్రచారం మొనర్చు మార్గదర్శిగా " జలసారధి" పత్రికను సమర్థ వంతముగా నడిపిరి. మత్స్య పారిశ్రామికుల విషయముల సేకరించి, " ఆంధ్రప్రదేశ్ మత్స్యపారిశ్రామికులు" "రాష్ట్రములో మత్స్యపరిశ్రామికుల తీరు తెన్నులు" " జల జనుల ప్రగతి" అను గ్రంధముల రచించి ప్రకటించిరి. 1978 సం॥లో ఇందిరా కాంగ్రేస్ అభ్యర్థిగా కాకినాడ యం.యల్ . ఎ. గా ఎన్నుకొన బడిరి. మర్రి చెన్నారెడ్డిగారు వీరిని ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార అర్థిక సంస్థకు అధ్యక్షులుగా నియమించిరి. కొంతకాలం వీరు మంత్రి వర్యులుగా కొనసాగిరి. ప్రస్తుతం వీరు జాతీయ మత్స్యకారుల సంఘం అధ్యక్షులుగా యున్నారు.

**అందరిని అదరించు నీవు ఆదరించ బడుతావు**

**తల్లిదండ్రుల, పెద్దల, గౌరవించు**

## 8. ప్రభోధ గీతం:-

గంగపుత్ర యువకుడా !
తెలుగు తల్లి బిడ్డడా!
భయము విడిచి నడువరా !
అడుగు ముందు వేయరా! ॥గం॥

అలసత్త్వము వీడరా!
నిర్లక్ష్యము మానరా!
వ్యసనములకు మరుగకూ!
వ్యర్థముగను తిరుగకూ! ॥గం॥

పని పాటుల చేయరా!
ఫలితమ్ముల పొందరా!
పొదుపు జేయ నేర్వరా!
మదుపు పెట్టి నడువరా! ॥గం॥

నిధానమే ప్రధానమని
నిలకడగా యుండాలని
నిలిచి నిలిచి చూడాలని
వేగిరమ్ము వ్యర్థమని ॥గం॥

విద్యా విజ్ఞా నమ్ముల
విలువగు సాహిత్యముల
అవధానము చేయరా!
సంఘ సేవ చేయరా! ॥గం॥

## 9. మన మంతా ఒక్కటే ః

మన మంతా ఒక్కటే! ఒక్కటే! ఒక్కటే! ఒక్కటే !! !! మన !!
మనలో మనకింత! భేద భావ మెందు కంట !!
సాధింపులు వేధింపులు! మనలో మన కేందుకంట !! !! మన !!

వ్యక్తి వ్యక్తి కీ ముఠా ముఠాకు ! ఈర్ష్యాద్వేషాలు !!
వర్గ భేద మెందు కంట ! సంఘమే శరణమ్మని !!
సహనమె మన ధర్మమ్మని ! చాటరు మీ రెందు కంట !! మన !!

స్వంత మనే మాట కొంత! స్వార్థ మనే చేష్ట యింత !!
కొంత కొంత మాను కొమ్ము ! సేవ కొంత లాభ మింత !!
సహృదయ ప్రేమ కొంత ! తోడి వారి కిమ్ము యింత !! !! మన !!

సంఘ పితల, నైతికులను ! స్మరియించరు ఎందు కంట !!
యువ కులు విద్యాధికులు ! చేర రిందు ఎందు కంట !!
వారి కొరకు తలపు లెపుడు ! తెరిచి యుంచు మంట !!
సోదరా ! మరువకెపుడు ! మన వారి బాగోగులు !! !! మన !!

## 10. గంగా భవానీ దండకము!

శ్రీ జాహ్నవీ గంగవై విష్ణు పాదంబునన్ బుట్టి, అయోధ్య రారాజు భీష్మించి ఆవేదనన్ వేడ, ఆకాశ మార్గాన కైలాస మేతెంచి శంభున్ జటా జూటమున్ జేరి, హేమాద్రి వీధిన్ ప్రయాణించి, గంగోత్రిగా పావనం బొంది, అందుండి భూమిన్ ప్రవాహమ్ముగా పారుచున్ జేరి పాతాళ లోకంబు, సాకేత సామ్రాట్టు సంతాన శాపంబు బోనాడి, పుణ్యాత్ములన్ జేసి, భాగీరథీ నామమున్ పొంది యున్నట్టి మందాకినీ మాత గాంగేయులం నేకమున్ జేసి, సద్బుద్ధి, సౌభాగ్య, సద్వర్తనల్, యైకమత్యంబునున్, సర్వ సౌఖ్యంబులున్, సంఘ వృద్ధిన్, సదా మాకు కల్గించు తల్లీ నమస్తే నమస్తే నమః

**ధర్మాన్ని రక్షించు – అది మనలరక్షించును.**

# నాల్గవ భాగము

## 1. గంగాదేవి:-

గంగా తొలి జన్మంబున గర్దమ, పుత్రియైన " కళ" యందు " మరీచి " వలన పుట్టిన కూతురు అప్పుడు అమెపేరు " పూర్ణిమ". ఈమె జన్మాంతరమున హరి పద ప్రక్షాలిత జలమున గంగా యను పేరున బుట్టెను. ఈ మెకు " దేవకుల్య" యను కుమారితయు " విరజాడను " పుత్రుడును గలిగిరి.

భాగవతము(పూర్వ గాధా లహరి):-

బలిచక్రవర్తి కొరకై " వామనమూర్తి " రూపముగా అవతరించిన విష్ణుమూర్తి మూడడుగుల స్థలము పొందుటకై విజృభించి యాకసమును దన పాదము చే గప్పినపుడు బ్రహ్మ తన కమండల ఉదకముచే విష్ణుమూర్తి యైన యా వామనుని యొక్క పాదము కడిగెను. ఆ కడిగిన జలమే గంగానది యై ప్రవహించెను. ఈ విధమున గంగా నది విష్ణు పాదోద్భవ యయ్యేను.

- భాగవతము

గంగా గోలోక మందు ద్రవ రూపమున సంచరించు చుండగా శ్రీకృష్ణుడు చూచి మోహించెను. ఈ సంగతి " రాధ " తెలిసికొని కృష్ణుని నిందించెను. ఆమెకు భయపడి గంగ విష్ణు పాదము లందు శరణు జొచ్చెను. లోకము లందు జలము లేక పోయెను. బ్రహ్మాదులు, విష్ణుమూర్తి కడుకు వచ్చి గంగకు భయము లేకుండ జేసి, యామెను బైకి తీసుకొని వెళ్ళ నీయ మని ప్రార్థించిరి. విష్ణుమూర్తి గంగను విడిపించెను. బ్రహ్మ యామెను తన కమండలమున బట్టి వైకుంఠమును గొని పోయెను. శివుడామెను శిరమున ధరించు కొనెను.

- బ్రహ్మ వైవర్త పురాణము

ఒకప్పుడు అగస్త్య మహాముని చే పానము జేయబడి జలశుష్కము లైన సముద్రములను జల పూరితములు జేయుమని దేవతులు అగస్య మహామునిని వేడిరి. అప్పుడు గంగా జలము తోడనే సముద్రములు పూరింప బడెను.

- బ్రహ్మాండ పురాణము

## 2. గుహుడు:-

గుహ్యాము అనగా గుప్త మైన రహస్యం, గూఢ మైన రహస్యాన్ని గుహ్యా మంటారు. గుహునికి నిశాద రాజు అని పేరు కలదు. నిశాదు అనగా గంగా పరివాహ ప్రదేశంలో జన పదాలకు దూరంగా ఒంటరిగా తన వారితో పడవను దాటిస్తు వేట వృత్తి గలవాడు. నిశాదులు అనగా చీకటిలో తిరిగేవారు. నిశ=రాత్రి యని అర్థం గలదు. (నిశ యనగా అజ్ఞానముగా యున్నవారని ఇంకొక అర్థం) ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, రాష్ట్రాలలో " నిశాద్ " అనే మత్స్యకారుల కులము గలదు. రాత్రిం బవళ్ళు పడవ నడుపుతు, వేట చేయుటచే నిశాదుడనే పేరు వచ్చెను. అతడు గొప్ప దైవ భక్తుడు, సత్య వంతుడు. నిగర్వి. అతడు నివసించే పురము పేరు " శృంగపురం " శృంగము అనగా కొమ్ము, శిఖరమని అర్థములు కలవు. పురము అంటే నివాసస్థానము. దైవ భక్తిచే పూర్ణుడై శిఖర స్థానము పొంది, జన్మ లేకుండ జేసు కొన్నాడు. అనగా విముక్తి సాధించాడు. గంగను దాటించుట యనగా భవ సాగరమును దాటించుట యని అర్థం. మత్స్యముల వేటాడుట అతని వృత్తి. గుహుడు మన వాడే. మత్స్యకారుడు. శ్రీరామచంద్రుని పాదాలు కడిగి గాని తన నావలోని కెక్కించుకొని నదిని దాటించాడు. ఎందు కంటే రాముని పాదము తగిలి రాయి స్త్రీ యయ్యే నట, (అహల్య) నా నావ స్త్రీ కాకుండా యుండాలంటే నీ పాదాలు కడగ నీయమని శ్రీరాముని కోరెను. గంగ దాటించి నందుకు ప్రతి ఫలము రాముడు ఇవ్వబోగా నాకు వద్దని, మనిద్దరం ఒకే జాతికి చెందిన వారమంటాడు. నేను గంగను దాటిస్తాను, నీవు భవసాగరం దాటిస్తావని అంటాడు. గుహుడు నిశాద్ వర్గమునకు ఆది పురుషుడు. గుప్త రహస్యమైన పరమాత్మ తత్వాన్ని యెరిగిన వాడు. శృంగపుర నివాసి యన, సహస్రారములో యుండు వాడని భావము.

పూర్వగాధాలహరి

## 3. నారదమహర్షి :-

శ్రద్ధ అంటే విశ్వాసము, శుభాన్ని కలగ జేయును. శ్రద్ధ, విశ్వాసాలు చిత్తాన్ని ఏకాగ్రం చేస్తాయి. ఈ ఏకాగ్రతే బుద్ధిగా మారుతుంది. బుద్ధి అంటే వివేకాన్ని ఉత్పన్నం చేసేస్థితి. చిత్తం ఏకాగ్రం మైతేనే బుద్ధి అవుతుంది. బుద్ధి వివేకాన్ని, నిర్ణయాత్మకతను విచక్షణా జ్ఞానాన్ని గలిగి యుంటుంది. కాబట్టి జ్ఞానం, ధ్యానం,

యోగం, యుక్తి, సుఖం, ఆనందం కలిపి వివేకంగా పిలువ బడుతుంది. బుద్ధి యంటే మంచి నిర్ణయం జరిగే స్థితి. బుద్ధికి బృహస్పతి కావాలంటారు. బృహస్పతి దేవతల గురువు. బృహస్పతి అంగీరసుడనే ఋషి పుత్రుడుని పురాణాలు నుడువు చున్నవి. గురువు లేని విద్యా, జ్ఞానం, జీవితం రాణించదు. గురువు లేని వారిని మన్ముఖలు అనగా మనస్సు ఆదీనులైన వారు గురూపదేశం పొందిన వారిని గురు ముఖు లంటారు. వీరు విశ్వాసులై, శ్రద్ధ గలిగి యుండి, నిర్ణయాత్మకంగా పనులు జేస్తుంటారు.

ఒక సారి త్రిలోక సంచారి యైన నారదుడు శ్రీ మహావిష్ణువును దర్శించు కోవడానికి వైకుంఠానికి వెళ్ళాడు. నారదునికి తాను జ్ఞాని నన్న గర్వం ఉండేది. కాసేపు విష్ణువు సన్నిధిలో కూర్చొని వెళ్ళిపోయాడు. నారదుడు వెళ్ళగానే అతడు కూర్చున్న స్థలాన్ని విష్ణువు శుద్ధి చేయించాడు. ఏదో సందేహం కలుగగా నారదుడు వెను దిరిగి మళ్ళీ వచ్చాడు. ఇందాక తాను కూర్చున్న స్థలం అలికి యున్నది. ఎంతో ఆశ్చర్యం గా నారదుడు స్వామీ నేను కూర్చున్న స్థలాన్ని శుద్ధి చేయించారు. ఎందుకని అడిగాడు. అందుకు విష్ణువు నారదా నీవు గురువు లేని వాడవు. నీవు అన్ని విధాల తగిన వాడవు కాబట్టి నాదర్శనం లభించినది. కాని నీవు సంపూర్ణత్వాన్ని పొంద లేదు. కారణం గురూపదేశం పొందక పోవడమే.

" గురుబిన్ మాలా ఫేరితే, గురుబిన్ దేతెదాన్.
గురుబిన్ నామ్ హరామ్ హై. జాయ పూఛో వేద పురాన్ "

నారదుడు వినమ్రంగా చేతులు కట్టుకొని త్రిలోక నాథా! మీరు నన్ను శిష్యునిగా స్వీకరించండి అన్నాడు. అందుకు విష్ణువు నారదా నేను గురువును కాదు. గురువు నీలాంటి వారే అయి వుండాలి. నీలాంటి వ్యక్తిని గురువుగా స్వీకరించు నేను ఫలానా గురువు గారి శిష్యున్ని అని చెప్పుకోవాలి. అప్పుడు నీవు కూర్చున్న ప్రదేశం పవిత్ర మవుతుంది. నాగురు వెవరు? ఎవరిని గురువుగా భావించాలి అని అడిగాడు నారదుడు. రేపు ఉదయం సుర్యోదయం వేళలో గంగా తీరానికి వెళ్ళు. అక్కడ మొట్ట మొదట నీకు ఎవరు కనిపిస్తె వారిని నీ గురువు గా స్వీకరించు అని విష్ణువు చెప్పాడు. నారదుడు విష్ణుమూర్తి ఆజ్ఞానుసారముగా ప్రాత:కాలం వేళ గంగా తీరానికి వెళ్ళాడు. ఇంకా ఎవరూ అక్కడికి రాలేదు. తన గురువు ఎప్పుడస్తాడో యని దిక్కులు చూస్తున్నాడు. అంతలో భుజం పైన వలలు

వేసుకొని వస్తున్న ఓ బెస్తవాడు కనిపించాడు. నారదుడు మనసులో అయ్యో!రామ!రామ! ఈ చేపలు పట్టే వాడా నాగురువు. అనుకొని వెను దిరిగి పోవడానికి సిద్ధమయ్యాడు. అంతలో అహంకారీ! సృష్టి లోని ప్రతి ప్రాణీ భగవత్ స్వరూపమే అయినప్పుడు ఈ బెస్తవానిలో భగవంతుడు లేడా? యని అశరీర వాణి విన్పించెను. నారదునికి కను విప్పు అయినది. వెనక్కువెళ్ళి బెస్తవాని కాళ్ళపై పడ్డాడు. తనని శిష్యుణిగా స్వీకరించుమని వేడుకున్నాడు. తరువాత కొన్నాళ్ళకు మళ్ళీ నారదుడు వైకుంఠానికి వచ్చాడు. ఈసారి అతను కుర్చున్న స్థలాన్ని విష్ణువు శుద్ధి చేయించలేదు.

నారదుడు గురుదారణ చేశాక బుద్ధి పవిత్ర మైనది. సంపూర్ణత్వాన్ని పొంది విముక్తి ని పొందినాడు. బెస్తవానిని గురువుగా పొందటం అనే విషయం మనకు సంబంధించినది. ఇదే కథలోని ముఖ్య సారంశం.

హింది మూలం - "సప్తహ: విచార్"

రచన - పూరన్ ధని దాతా దయాల్ మహర్షి శివ వ్రత్ లాల్ వర్మన్.

సాధరణ జీవితం గడుపు - విశాల ధృక్పథమును అలవరుచుకో



గుహుడు, సీతా, రామ, లక్ష్మణులు

## 4. భీష్ముడు:-

అష్టవసువులలో చివరివాడైన " ప్రభాసుడు " అనువాడు వశిష్ఠుని చే శాపగ్రస్తుడై భీష్ముడుగా గంగయందు జన్మించెను. ఇతనికి దేవవ్రతుడుగా ఇంకొక నామము కలదు.

## అష్టవసువులు:-

1. ధరుడు 2. ధృవుడు 3. సోముడు 4. అహుడు 5. అనిలుడు 6. అనలుడు 7. ప్రత్యూషుడు 8. ప్రభాసుడు. వీరు ఎనమండుగురు.

వీరు ఒకనాడు వశిష్ఠ మహాఋషి వద్దనున్న "నందినీ" దేనువు అను గోవు పాలు దొంగ తనముగా పిండు కొనుటకై ఆశ్రమమమునకు వచ్చిరి. నందిని గొప్ప మహాత్మ్యము గలది. కామధేనువు వలె ఏమి కోరిన అది ఇచ్చును. పాలు పితుకుచు పట్టు బడి మానవులై పుట్టు నట్లు వశిష్ఠ మహాఋషి చే శాప గ్రస్తులైరి. వెంటనే వారు మహా ఋషిని వేడుకోగా మానవ జన్మమెత్తి వెంటనే విముక్తిని పొందు నట్లు వర మిచ్చెను. కాని చివరి వాడైన " ప్రభాసుడు" పాలు పితుకుటచే మానవ జన్మమెత్తి కర్మఫలం అనుభవించు నట్లు శపించెను. అతడే గంగా దేవి శంతనులకు" దేవవ్రతుడు" గా జన్మించి భీషణ మైన ప్రతిజ్ఞజేసి భీష్ముడాయెను.

నహుషుడనే రాజు ఇంద్రుడికి యుద్ధంలో సహకరించి నందున, ఇంద్రలోకంలో స్థానము లభించెను. అతడు ఇంద్ర సభలో యుండగా గంగా దేవి శృంగారమును జూచి చలించెను. గంగయు నహుషుని జూచెను. అది గమనించి ఇంద్రుడు వారిని శపించెను. వారిరువురు గంగా, శంతనులుగా జన్మించిరి. అష్ట వసువులు గంగ గర్భ జనితులై గంగలో వేయబడి విముక్తు లైరి. ప్రభాసుడు మాత్రము విముక్తి పొందక భీష్ముడుగానే యుండి పోయెను.

మహాభారతము

## 5. దాశరాజు:-

దాశరాజు యమునా నది పరిసర ప్రాంతపు మత్స్యకారుల రాజు. అతడు " కేవట్ " అను మత్స్యకారుల ఉప కులానికి చెందిన వాడు. ఈ కేవట్ కులస్థులు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, రాష్ట్రాలలో ఇప్పటికిని గలరు.

అతడు యమునా నదిలో నావ నడుపు చుండెడి వాడు మత్స్యముల వేటాడే వాడు. ఒకనాడు మత్స్య కారులకు ఒక విచిత్ర మైన చేప దొరికెను వారు తమ రాజైన దాశరాజుకు "నజరానా" గా యిచ్చిరి. ఆచేప ను చీల్చగా దాని గర్భములో పుట్టిన కొడకు మత్స్యరాజు గాను, కూతురు మత్స్య గంధిగాను పిలువ బడిరి. వారు పెరిగి పెద్దవారైరి మత్స్యరాజు "విరాటనగరము", రాజధానిగా మత్స్య రాజ్యము నకు రాజుగా యేలుబడి సాగించెను. పాండవులు అజ్ఞాత వాసము జేసిన రాజ్యమే మత్స్యరాజ్యము మత్స్యరాజు సంతతి వాడైన విరాటరాజు కూతురు " ఉత్తరను" అభిమన్యునికి ఇచ్చి వివాహము చేసిరి. వారిది మేనరికము విరాటుని కుమారుడు ఉత్తరుడు గొప్ప రథ సారధి విలు విద్యలో నేర్పరి. ఉత్తర గోగ్రహణములో రథ సారధి గా అర్జునుని మెప్పు బడిసెను.

ఒకనాడు మత్స్యగంధి యమునా నదిలో నావ నడుపు చుండెను. వశిష్ఠ మహాఋషి మనుమడైన పరాశర మహర్షి అక్కడకు వచ్చి నావ నెక్కెను. మత్స్యగంధి యొుక్క అంద చందాలు వొంపు సొంపులు జూచి ఆమె యందు మోహపరవశుడైయ్యేను. నేను కన్యనని ఆమె అభ్యంతరం చెప్పెను. అందుకు పరాశరుడు ఆమె కన్యాత్వము చెడకుండ వర మొసగి సంతానమునకై సంకల్పించెను. ఆమెకు వ్యాస మహాఋషి జన్మించెను. తల్లి దండ్రులకు నమస్కరించి, వ్యాసుడు తపస్సుకై వెడలెను. ఆపత్సమయములో స్మరించిన దర్శన మిస్తానని తల్లికి మాట యిచ్చెను. అతడే "వ్యాసోనారాయణ హరి" యని పిలువబడెను. అతడు ఒకే రాశి గాయున్న వేదముల విభజించి, నాలుగు వేదములుగా రచించెను. శట్ శాస్త్రములను, మహా భారతమును, భాగవతమును రచించి భారతీయతను సంస్కరించెను. ఆ మత్స్యగంధి పరాశర మహర్షి వరముచే సుగంధిగా, యోజన గంధిగా పేరొందెను. తరువాత శంతన మహారాజుచే ప్రేమించ బడి దాశరాజు అనుమతితో "సత్యవతి" గా శంతనుని పెండ్లాడెను. ఆమెకు ఇరువురు కుమారులు గలిగిరి. వారు విచిత్ర వీర్యుడు, చిత్రాంగదులు. వారికి కాశీరాజు కుమార్తెలైన అంబిక, అంబాలికల నిచ్చి వివాహమొనర్చిరి.

## 6. మత్స్యగంధి:-

" అచ్ఛోదము" అను నామె "సోమకులు" యనువారి మానస పుత్రిక. చాలకాల ము వరకు పితరులను చూడ కుండుటచే వారిని జూడ నామె వేడుక పడు చుండెను. ఒకనాడు " అమవసు" డను వాడును అతని భార్య "అద్రిక" యు విమాన మెక్కి పోవు చుండగ వారే తన పితరులుగా భ్రాంతి చెంది వారిని కలిసి కొనుటకై " యచ్ఛోదము" పై కెగిరెను. ఇట్లు వ్యత్యయ మగు కార్యము చేయుటచే బాపము వచ్చి యామె క్రింద బడ బోయెను. అప్పుడు ఆమె తన తల్లి తండ్రులను తలుచుకొని ప్రార్థింపగ నీవు భూమి పై బడవు. భయము లేదు. కాని నీ ఖర్మ ఫలమను భవించక తప్పదు. కావున నీవు మత్స్యయోనిం బుట్టి పరాశరుని వలనను శంతనుని వలనను బుత్రులను బడసి తిరిగి ఈ లోకమునకు వచ్చెదవని పితరులు జెప్పిరి. ఈ మెయే మత్స్యగంధి గ బుట్టెను.

\- బ్రహ్మాపురాణము

యచ్ఛోదము యను నామె అమవసు అద్రికలను తన తలి దండ్రులని బ్రమ పడి నందున శాప గ్రస్తు రాలై మత్స్య మై యమునా నదిలో జరించు చుండెను. ఉపరిచర వసువు రేతస్సును ఒక పత్రమున "గిరిక" యను నామె కై డేగ పట్టుకొని పోవుచుండగ బట్టు జారి యమునా నదిలో పడెను. ఆ రేతస్సును ఈ మత్స్యము భక్షించెను. కావున ఈ మత్స్యము గర్భము దాల్చి " మత్స్యరాజ" ను పుత్రుని " మత్స్యగంధి" యను పుత్రికను బడిసెను. అంతట శాప విమోచనమై అచ్ఛోధము అమర లోకమున కరిగెను.

భారతము

## 7. వేదవ్యాసుడు:-

బ్రహ్మ ముఖముల నుండి వేదములు పుట్టిన పిదప వానిని వ్యాపింప జేయుటకై విష్ణువు " అపాంతర తముడు" అను మానస పుత్రుని పుట్టించెను. పుత్రా! వేద వ్యాసా ! సావ ధానుండవై వేదముల విని వానిని సంచిత వ్యాస మొందింపుము. అట్లు చేసి నాకు సంతోషమును కలుగ జేయుమని విష్ణువు చెప్పెను. ఇతడే వేద వ్యాసుడు. ఇతనినే " వ్యాసోనారాయణో హరిః" యని యంటారు. వేదముల వ్యాపింప జేయుటచే వేదవ్యాసుడని పిలవ బడెను భారతము

## 8. కర్ణుడు:-

కర్ణుడు పూర్వ జన్మమున " సహస్ర కవచుడను" పేర వరప్రసాది యై జన్మించెను. వర గర్వంచే రాక్షస కృత్యములు చేయుటచే వానిని సంహరించుటకై విష్ణువు నర, నారాయణ యను రెండు రూపముల ధరించెను. వేయిసంవత్స రములు ఒకరు తపస్సు చేయుచుండగా, వేరొకరు వేయి సంవత్సరములు యుద్ధము జేసిన ఒక కవచము. ఛేదించ బడును. ఆ విధంగా ఒకరు తపస్సు చేయుచు ఒకరు యుద్ధం చేయుచు తొమ్మిది వందల తొంబది తొమ్మిది కవచముల ఛేదించిరి. మరు జన్మమున సహజ కవచ కుండలములతో కుంతీ దేవికి కన్య వయస్సు లోనే దూర్వాసుని మంత్ర ప్రభావముతో సూర్యుని స్మరించుటచే సూర్యాంశతో కర్ణము నుండి జనించుటచే కర్ణ నామము సార్థక మయ్యెను.

కుంతీ దేవి సమాజమునకు భయపడి కర్ణుని పెట్టెలో పెట్టి గంగలో వదిలెను. దృతరాష్ట్రుని రథ సారధి యైన సూతుడు తన భార్య రాధతో గంగ స్నానము చేయుచుండగా ఆ పెట్టె దొరికెను. దానిని విప్పిచూడగా సూర్య తేజస్సంపన్నుడైన బాలుడు ఉండెను. సంతాన హీనులైన రాధ, అతి రధుడను సూతుడు గంగాదేవి వర ప్రసాద మని భావించి కుమారుని అల్లారుముద్దుగా పెంచి పెద్ద జేసిరి. సూతుడు పెంచుటచే " సూతపుత్రుడుగా " పిలువబడెను. రాధచే పెంచబడుటచే " రాధేయు" డాయెను.

ఆనాడు బ్రాహ్మణులకు క్షత్రియులకు మాత్రమే విలువిద్య నేర్ప బడుచుండెను. ద్రోణాచార్యులచే నిరాకరింప బడి, బ్రాహ్మణ వేష ధారియై పరుశు రాముని వద్ద విలువిద్య నేర్చుకొనెను. విధి వక్రించుట చే అసత్య మాడి విద్యనేర్చితి వనియు, సమయానికి నీవు నేర్చిన విద్య ఫలించ కుండు గాక యని పరుశు రాముచే శపించ బడెను. హస్తినా పురములో విద్యా ప్రదర్శన రోజు సూతుడు, రాధేయుడనే నెపమున ప్రదర్శనలో నిరాకరించ బడెను. దానికి దుర్యోధనునిచే అంగ రాజ్యమునకు అధిపతి గా నియమింపబడి రాజై విద్యా ప్రదర్శనలలో పాల్గొనెను.

ఆనాటి నుండి దుర్యోధనునకు విశ్వాస పాత్రుడుగా, దుష్ట చతుష్టయములో నొకడుగాను, అర్జునునకు సరియైన ధీటుగాను, గొప్ప విలుకాడు గాను, మహా రధుడు గాను పేరొందెను. చివరకు ద్రోణాచార్యుల తరువాత కురు క్షేత్రములో దుర్యోధనుని సేనాధిపతిగా విష్ణు సానిధ్యం పొందెను. సూతకుల మనగా విశ్వాసముగా సేవ నొనరించు వారని భావించ బడు చున్నది. నిన్న మొన్నటి వరకు రాజుల దగ్గర మన వారు విశ్వస నీయులై ఉద్యోగము జేసిరి. ఈనాటి మత్స్య కారులలో కర్ణుని గుణాలైన విశ్వనీయత, చోరత్వ, జారత్వములు లేనివారలై తమతమ సేవా (ఉద్యోగ) భాధ్యతల నెరవేర్చిరి. కావున కర్ణుడు మన వాడేనని భావించ బడుచున్నది. సూత పదం, శూద్ర పదముగా మారిన దని భావించ బడుచున్నది. విధురుడు, సంజయుడు కూడా ఈ కులమునకు చెందిన వారే, విజ్ఞులు.

**మహాభారతము**

గమనిక:-

ముప్పది మూడుకోట్ల దేవతలని మన శాస్త్రముల చెప్పు చున్నవి. బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు, ఇంద్రాది దేవతలు, దిక్పాలురు, రంభా, ఊర్వసి, మేనక, తిలోత్తమాది, అప్సరసలు, యక్షులు, గందర్వులు, కిన్నరులు, కింపురుషులు, అష్ట వసువులు, సనకస నందనాది మహాత్ములు, మనువులు, సప్త ఋషులు, అశ్వినీదేవతలు, పితృదేవతలు, అవతారములు, దైవాంశ సంభూతులైన మహాత్ములందరు దేవతలే యని చెప్పుదురు. ముప్పది మూడు కోట్ల దేవతలందరు ఒకప్పటి భారతదేశ జనాభాయని అందరిలో దైవాంశం గలదని వారందరు దేవతలని చెప్పుదురు.

**పనిని చేస్తూ యుండు - ఫలితాన్ని ఆశించకు**

# ఐదవ భాగము

## 1. ఇంటిపేర్లు వాని వివరణ :-

ఇంటి పేరు వ్యక్తి పేరునకు ముందు గాని వెనుక గాని యుంటుంది. ఉత్తర పశ్చిమ, తూర్పు భారత దేశములో వ్యక్తి పేరునకు తరువాత ఇంటి పేరు యుంటుంది. ఉదా॥ గాంధీ, నెహ్రూ, పటేల్, ఠాగూర్, బోసు, చటర్జీ, బెనర్జీ, మొదలగునవి.

దక్షిణ భారత దేశంలో వ్యక్తి పేరునకు ముందు ఇంటి పేరు వుంటుంది. ఉదా॥ సర్వేపెల్లి, నీలం, టంగుటూరు, కందుకూరు, విశ్వనాథ, మొ॥లగునవి. కానీ కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో తండ్రి, తాతల పేర్ల తో కలిపి వ్యక్తి పేరు యుంటుంది. తన తరువాత తాత పేరు తొలగించ బడి కొడుకు పేరు చేర్చ బడుతుంది.

**ఉదా॥ చంద్రశేఖర వెంకట రామన్, ఆర్. వెంకట్ రామన్, ఇ.కె. నయనార్, ఎ.కె. ఆంటోని, అబుల్ ఫకీర్, అబ్దుల్ కలాం.**

ఇంటి పేర్లు చాల మట్టుకు గ్రామాలపేర్ల తో పిలువబడు చున్నవి. కొన్నిపేర్లు స్థలాల పేర్లతో, మరికొన్ని సంఘటనల బట్టి ఇంకాకొన్ని చెట్ల, జంతువుల, ఆకుల పేర్లతో పిలువ బడుచున్నవి.

చాలాపేర్లు రూపాంతరం జెంది యున్నవి. అనేక ఇంటిపేర్లు చేర్పులు, మార్పులు చెంది యున్నవి. ఇంటి పేర్లు ప్రదేశాల, ఆయాప్రాంతాల, భాషల, సాంప్రదాయాల వృత్తుల మరియు ఇతర వర్గములతో కలిసి యుండుటచే మారి పోయినవని చెప్పవచ్చును.

**ఈ దిగువ ఇంటిపేర్లు గ్రామాల, ప్రదేశాల పేర్ల తో పిలువబడుచున్నవి.**

| | | |
|---|---|---|
| ఆర్మూర్ | తామాడ | రావులపెల్లి |
| ఆరంబాకం | తాపారపు | రేకాడ |
| ఉప్పరపెల్లి | దువ్వూరు | రేటూరు |
| కుందూరు | దురిసేటి | రామాడి |
| కాపర్తి | దండుప్రోలు | లక్కంపెల్లి |
| అవనిగడ్డ | నాంపెల్లి | లంక |
| కోలకొండ | నాగమూని | లంకె |
| కొప్పాడ | పాకాల | లింగోడు |

| | | |
|---|---|---|
| కొలిపాక | పారిపెల్లి | లంకాడ |
| కరముకొండ | పెద్దపెల్లి | విమర్తి |
| కల్లూరు | ప్రిపెల్లి | వెంపటి |
| కొదురుపాక | పల్లికొండ | వాల్‌గోటు |
| కటుకూరి | పాక | వంగళ |
| కొప్పాడ | పాతుల | వాతాడి |
| కొల్లాటి | పాత్కాల | వేటూరు |
| కొక్కెర గడ్డ | పరిహాళ్ళ | వేలూరు |
| కంచి | పెమ్మాడ | విశ్వనాథపెల్లి |
| కంబాల | పొన్నమండ | వనిమిన |
| కళ్ళెడ | పొన్నాడ | వనమాలి |
| గొడుమాల | పొన్నాల | వాటపల్లి |
| గొంకిడి | పాలెపు | వాడ్రేవు |
| గుడిపెల్లి | బమ్మిడి | వనమాడి |
| గబ్బెట | బలసాడ | వడ్రపల్లి |
| చంద్రగిరి | బసవాని | సంకెట |
| చల్లూరు | మంగిలిపెల్లి | సందరగిరి |
| చిలుకపూడి | మదూరి | దేవునూరి |
| చొల్లంగి | మారెపెల్లి | దేవునూరు |
| చిట్యాల | మానకాల | తుంగకుర్తి |
| చావెల | మల్లాడి | |
| చవుల్ల | మధురాంతకం | |
| జుంబర్తి | ముద్దెరగడ | |
| తుంగతుర్తి | మెట్టు | |
| తుంగుతూరి | రాంగిరి | |

## "బోయిన" అనే పదముతో కలిసియున్న ఇంటిపేర్లు

| | | |
|---|---|---|
| ఎఱ్ఱబోయిన | గుడి బోయిన | బొమ్మ బోయిన |
| ఒడ్డెబోయిన | గరిగె బోయిన | రాణ బోయిన |
| కాపెర బోయిన | చెన్న బోయిన | వర్ధ బోయిన |
| జకిన బోయిన | కంద బోయిన | రెడ్డి బోయిన |
| కాటబోయిన | తాడ బోయిన | మేడ బోయిన |
| కాడ బోయిన | తవిడ బోయిన | మార బోయిన |
| కాశబోయిన | దేశ బోయిన | నాశ బోయిన |
| | బాష బోయిన | మాదెర బోయిన |

### "పెల్లి" అనే పదముతో కలిసి యున్న కొన్ని ఇంటి పేర్లు

| | | | |
|---|---|---|---|
| ఉప్పర పెల్లి | పారిపెల్లి | పెద్దపెల్లి | మారెపెల్లి |
| త్రిపెల్లి | గుడిపెల్లి | నాంపెల్లి | మంగిలి పెల్లి |
| రావుల పెల్లి | లక్కంపెల్లి | విశ్వనాథ పెల్లి | వాటపెల్లి |
| వద్రపెల్లి | | | |

### చెట్ల, పక్షుల, జంతువుల మరియు అవయవముల పేర్లతో గల ఇంటి పేర్లు

కొక్కెర మొక్కలపద్మ బైరి కప్పల తాడి బత్తె చేతి దున్న

పొక్కులగొత్తె కంటి గుబ్బం కంట గేదెల గడ్డం దోమ పంపర

జింక బొడ్డు పిట్టల కాళ్ళ చెఱుకు చెక్క తుమ్మల మత్తి మర్ల

మాకు మాకులకూర తోకల సింగారపు సింగమ బంగారి పంది బంగారు

పద్మి నీలి మర్గం యెల్లు ఆకుల రొయ్య చింతల పిండి చింత పిల్లి

### చేసిన పనుల, పరిశ్రమల, వస్తువుల వలన వచ్చిన ఇంటి పేర్లు

| | | | |
|---|---|---|---|
| అంబటి | గాలి | పూజ | పాతిన |
| ఇటికెల | చుంచుల | మూట | గుజ్జు |
| ఏల్పుల | దీటి | సూర | గంట |
| కుదుముల | దివిటి | కన్నం | తత్తరి |
| కొయ్యల | దగ్గుల | గన్నం | మోసం |
| గాండ్ల | నీలి | గుల్లల | గడుప |
| పూస | పట్టా | గందం | పిండి |
| పులుసు | | | |

## పరిశోధన కందని, అర్థంకాని ఇంటిపేర్లు

| | | | |
|---|---|---|---|
| అంకాల | ఎక్కల | గంగు | నన్నూట |
| అరువ | ఎంబాడి | గొంకిడి | నాగమూని |
| అచ్చా | ఏల్పుల | గిదుమల | నడికుదిటి |
| అనుమాస | ఏర్వ | గరిగే | పూస |
| అన్నందేసి | సేర్వ | చెట్టి | పెంటం |
| ఆస్వ | కట్ల | చిక్కిరి | పత్తె |
| ఆవారి | కోంద్ర | చెర్క | పర్మి |
| ఇమ్మడి | కాత | జీజుల | పద్మ |
| ఎల్ల | కాతం | తత్తరి | పరిహాళ్ళ |
| ఎండ్ల | కంటె | దొంగరి | పాత్కాల |
| పందిరి | కొప్పాడ | దగ్గుల | బైరి |
| చ్యావెల | కొప్పంటి | నగ్గారి | బర్కం |
| మగ్గిడి | కొలను | నడుముల | బింగి |
| కుర్న | నాస | బొమ్మన | న్యావనంది |
| కుడుముల | నరుగుల | బోన్మాన్ | సుంకెట |
| గోపు | నరాల | ఎలుగు | గుంటి |
| నాము | బొమ్మిడి | లకిడి | కోట |
| మద్దెర | లెల్లల | కుందనము | మురారి |
| లంకె | కొప్పుల | ముడారి | విమర్తి |
| కాముని | మెరుగు | వద్ది | కదిరి |
| మేరుగు | వంగళ | మేర్గు | మేరద |
| శీలం | అరదాని | మానుకాల | సార్గు |
| అరదాడి | మూట | సైకం | అంకాని |
| మైస | సింగం | అంకాడి | మగ్గిడి |
| సందిరి | అంగాడి | మెట్టు | సేరువ |
| అంగా | రచ్చ | సూద | అంగాని |
| రావుల | సూర | అర్థాని | రాచకట్ల |
| సింగ | ఆరంబాకం | రాచుకట్ల | డోలి |

| | | | |
|---|---|---|---|
| ఆరటి | రాసమల్ల | కంటె | ఆర్థి |
| లంక | కన్నం | ఇల్లంద | బడుగు |
| కోల్లు | కొపనాతి | కట్టి | కాటం |
| ఖోయిల | కోలా | కడియాల | కొత్తర |
| కృత్తుందాసు | కాటాడి | కొల్లాటి | కొమాడి |
| కారాడి | కంబాల | కేతి | గండి |
| గొరకల | గుండు | గాడి | చెన్ను |
| చొల్లంగి | జగతాడి | డొక్కాడ | తెప్పల |
| తొండమునాటి | తిరుమశెట్టి | తమ్ము | తిరుమాణి |
| తామాడ | తోగి | తారాడి | దురుసేటి |
| దుర్మాడ | దామ | దుమ్ము | నాయన |
| నాగిడి | నూకాడ | నాట | నేతి |
| నొల్లు | పెదసింగ్ | పాతిన | పోతాబత్తుల |
| పట్టా | పెమ్మాడి | పులుసు | పైండా |
| పెనపోతు | పిన్ని | పంతాని | పొన్నాడ |
| పెదాని | పొన్నాల | బలపాడ | బలగం |
| బసవాని | బందన | మైలా | మోకా |
| మాతా | ముమ్మ | సాని | రేకాడ |
| రేవు | రామాడి | రచ్చ | లింగోడు |
| లంకాడ | వాతాడి | శ్రీరామ్ | సాౖరా |
| సంగాడి | సంగాని | సాన | సంగారు |
| మేను | సమ్మిడి | నొర్ల | తుమ్మారి |

గమనిక: –

**ఒకే ఇంటి పేరు అనేక కులములలో గలవు కావున గమనించ గలరు:**

ఉదా॥ మట్టి, మైస, మారెపెల్లి,దామెర, దేవర, మద్దెర్ల, చాడ, బంగారి, ఇమ్మడి, వంగల, పాకాల, ముద్రగడ, గంగా, గందం, అంబటి, కట్కూరి, గడ్డం, కన్నం, గబ్బెట, గుండు, గుడిపెల్లి, బయ్య, బైరి, పారిపెల్లి, పాత్కాల, మేరుగు, నాగుల మొదలగునవి.

## 2. గోత్రములు

గోత్రము ఒక వర్గము, సమూహము, కులము, మరియు ప్రత్యేక వృత్తి వారల యొక్క మూల పురుషుల, ఆది పురుషుల పుట్టుకను, మూలమును తెలియ జేయును. సాధారణముగా భారత దేశము లో ఋషులను గోత్రమునకు మూల పురుషులుగా శాస్త్రములు చెప్పు చున్నవి. త్రిమతాచార్యుల కాలములో వారి వారి మతాను సారముగా గోత్రములు, వంశ నామములు, ఇండ్ల పేర్లు శాఖోపశాఖలుగా సంక్రమించాయి. జంబూ మహర్షిచే చేయ బడిన యజ్ఞమున యొక మహా పురుషుడు ద్భవించెను. ఆదికారణముగా ఆ ఆది పురుషుని సంతతి వారందరు జంబుకుల గోత్రులైరి, సూర్యోపాసన చేయు వారందరు రవికుల గోత్రులుగా పిలువ బడిరి. అగ్నికుల క్షత్రియులలో చాల మంది రవికుల గోత్రమును చెప్పుకొనుచున్నారు.

తెలంగాణా ప్రాంతంలో గంగపుత్రుల ( బెస్తవారి) లో రెండు వర్గములు గలవు, ఒకటి పరికేటి వర్గము, రెండవది గూల్ల వర్గము ఈ రెండు తెగలవారిని బెస్త వారలని పిలుస్తారు. ఇప్పటి వరకు తమ తమ ప్రత్యేకతలను తాము కాపాడు కొనుచున్నారు. ఇప్పుడిప్పుడే రెండు వర్గముల విద్యా వంతులు కలసి పోవుచున్నారు. **పరికేటి వర్గము:-**

తెలంగాణా ప్రాంతము లోని గంగపుత్రులలో పరికేటి వర్గానికి చెందినవారు అక్షంతరాయ, అక్షంతల, అక్షతల, పరాశర, భగీరథ, గోత్రము లను చెప్పుకొను చున్నారు. దీనికి కారణమేమనగా అక్షయ, అక్షతల, అక్షింతల అను ఇంటి పేర్లు వాశిష్ఠ, కాశ్యప, శ్రీవత్స గోత్రములు గల పురోహితుల కారణముగా పై వర్గము వారు ఆయాగోత్రముల చెప్పుకొను చున్నారు. ఆ పురోహితులు పరికేటి వారికి కుల గురవులుగా పురోహితులుగా యుండెడివారని తెలియుచున్నది. అచ్యుతాయ నమః అను వాక్యము ఆధారముగా అక్షంతరాయ అను గోత్ర నామము వచ్చినదని భావించ వచ్చును.

ఆంధ్రవిప్రులు - గోత్రములు - ఇంటిపేర్లు - శాఖలు పేజి నెం॥ 101.

పరికేటి వర్గానికి చెందినవారు 70,80 సం॥రాల పూర్వం వరకు ప్రతి కుటుంబము తమ మొదటి సంతానముకు అమ్మాయి అయితె " అచ్చమ్మ" యని, అబ్బాయి అయితె "అచ్చయ్య" యని పేరు పెట్టుకొనెడివారు. అట్టి పేర్లు గల వారు ఇప్పటికి అక్కడక్కడ గలరు. మగ పిల్లలకు 25 సం॥ల వరకు బ్రహ్మ చర్యమును పాటింప జేసి వడుక లగ్నం (వడుగు) జేసిన తరువాత పెండ్లి జేసెడివారు. కామమ్మ కథలో కామమ్మ భర్త మారయ్య తల్లి పేరు కూడా "అచ్చమ్మే" వారు కూడా మత్స్యకారులే. పై విషయమును పరిశీలించినచో అచ్చమ్మ, అచ్చయ్య అను పదములు గోత్రనామమైన అక్షయ యను సంస్కృత పదానికి వికృతి (అచ్చతెలుగు ) పదాలుగా చెప్ప వచ్చును. ఈ వర్గానికి చెందిన వారు తెలంగాణా జిల్లాలలో కలరు. కరీంనగర్, నల్గొండ జిల్లాలలో అధికముగా గలరు.

**గూల్ల వర్గముః-** (నీల్లబందు)

ఈ వర్గానికి చెందిన వారు తెలంగాణా లోని ఆదిలాబాదు, నిజామాబాద్ జిల్లాలలో అధికముగా గలరు. వారిలో చాలా మంది అవిద్యావంతులుగా యున్నారు.వృత్తిని ఆధారముగా జేసుకొని జీవిస్తున్నారు. చాలా మందికి తమ గోత్ర నామములు తెలియవు. కొందరు మాత్రము భరద్వాజ ఋషి గోత్రమును చెప్పుకొను చున్నారు. వీరు ఎక్కువ సమయం నీటి ఒడ్డునే గడుపుటచే వీరిని నీల్ల బందులని కూడా పిలుతురు. నీల్ల బందులనగా నీటి ఒడ్డున యుండవారని అర్థము.

కావున నేను భారత భాగవత, రామాయణాది పురాణములు సాంఘిక చరిత్రలు, పరిశోధక గ్రంథములను, విప్రుల, విశ్వబ్రాహ్మణ,పద్మశాలి, కోమట్లు మొదలగు ఎన్నియో గోత్ర గ్రంథములను పరిశీలించి తదనుగుణముగా ఇంటి పేర్ల ను సేకరించి అక్షర క్రమములో విభజించి పంచ వింశతి (ఇరువది ఐదు) ఋషుల పేర్లతో ఈ దిగివ గోత్రములను గావించితిని.

## సప్తఋషులు

1. భరద్వాజ
2. వశిష్ట
3. విశ్వామిత్ర
4. అత్రి
5. కష్యప
6. గౌతమ
7. జమదగ్ని

## 1.కాష్యప ఋషి గోత్రం (అ అక్షరముతో)

| | | | |
|---|---|---|---|
| 1. అంకాని | 5. అంబటి | 9. అరికంటి | 13. అల్లూరి |
| 2. అంకాల | 6. అనుమాస | 10. అరుణ | 14. అన్నారపు |
| 3. అంగా | 7. అనుమాల | 11. అరువ | 15. అవనిగడ్డ |
| 4. అటికేటి | 8. అల్లె | 12. అరుగుల | 16. అన్నం దేసి |
| | | | 17. అరదాడి |

## 2. కొండిన్య ఋషి గోత్రం (ఆ - ఊ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. ఆకుల | 6. ఆస్వ | 11. ఇటుకల | 16. ఇల్లంద |
| 2. ఆరుమూరు | 7. ఆరంబాకం | 12. ఇండ్ల | 17. ఉప్పట్ల |
| 3. ఆరుమూల్ల | 8. ఆనందేసి | 13. ఇట్ని | 18. ఉప్పరపెల్లి |
| 4. ఆరె | 9. ఆరని | 14. ఇందారపు | 19. ఉసిల్ల |
| 5. ఆవారి | 10. ఇటికెల | 15. ఇమ్మడి | |

## 3. భగీరథ గోత్రం (ఎ - నుండి ఔ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. ఎంకర్ల | 6. ఎనగందుల | 11. ఎర్రబోయిన | 16. వేల్పుల |
| 2. ఎక్కల | 7. ఎల్ల | 12. ఎర్రావుల | 17. ఒడ్డెబోయిన |
| 3. ఎంగలి | 8. ఎలుగు | 13. ఏర్వ | 18. వొడ్డెబోయిన |
| 4. ఎంబాడి | 9. ఎలుగుబడ్డ | 14. సేర్వ | |
| 5. ఎలగందుల | 10. ఎర్మని | 15. ఏల్పుల | |

## 4. వశిష్ఠ ఋషి గోత్రము (క అక్షరముతో)

| | | | |
|---|---|---|---|
| 1. కంచి | 7. కట్టె | 13. కదిరి | 19. కర్మకొండ |
| 2. కంబాల | 8. కటికూరి | 14. కన్నం | 20. కర్నకొండ |
| 3. కంటి | 9. కటుకూరి | 15. కప్పల | 21. కర్ష |
| 4. కట్ట | 10. కందబోయిన | 16. కర్రి | 22. కలిశెట్టి |
| 5. కట్ల | 11. కడియాల | 17. కరముకొండ | 23. కల్లూరి |
| 6. కంటె | 12. కంది | 18. కరంకొండ | |

### 5. హరిత గోత్రము (కా అక్షరముతో)

| | | | |
|---|---|---|---|
| 1. కాటం | 4. కాత | 7. కాపెరబోయిన | 10. కారాడి |
| 2. కాటబోయిన | 5. కాతం | 8. కామిని | 11. కాలంపల్లి |
| 3. కాడబోయిన | 6. కాపర్తి | 9. కాముని | 12. కాసారపు |

### 6. గౌతమ ఋషి గోత్రము ( కి నుండి కై వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. కీర్తి | 4. కుర్న | 7. కురుచం | 10. కేతు |
| 2. కుడుముల | 5. కురుకు | 8. కూనారపు | |
| 3. కుందనపు | 6. కుప్పరి | 9. కూర | |

### 7. జమదగ్ని ఋషిగోత్రం (కొ - కౌ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. కొండ | 6. కొప్పంటి | 11. కొపనాతి | 16. కోంద్ర |
| 2. కొండాల | 7. కొప్పుల | 12. కొయ్యల | 17. కోరుకొండ |
| 3. కొక్కరి | 8. కొలిపాక | 13. కొనమండి | 18. కోలం |
| 4. కొక్కెర | 9. కొదురుపాక | 14. కోట | 19. కోలా |
| 5. కొప్పాడ | 10. కొల్లు | 15. కోటగిరి | 20. కోలకొండ |

### 8. భరద్వాజ ఋషి గోత్రం (గ నుండి గీ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. గంగుల | 6. గడుప | 11. గరిగ | 16. గామాల |
| 2. గగ్గారి | 7. గడె | 12. గరిగె | 17. గారపు |
| 3. గగ్గారు | 8. గందం | 13. గరిగెబోయిన | 18. గజ్జి |
| 4. గంట | 9. గబ్బిట | 14. గాలి | |
| 5. గడ్డం | 10. గబ్బెట | 15. గాండ్ల | |

### 9. అగస్త్య ఋషి గోత్రం (గు నుండి గౌ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. గుంటి | 6. గుడిబోయిన | 11. గుజ్జిష్ణ | 16. గొజ్జె |
| 2. గుండబోయిన | 7. గుణగరి | 12. గిజెబూమోలు | 17. గోధుమల |
| 3. గుండారపు | 8. గుమ్మాల | 13. గుమ్మడి | 18. గోపు |
| 4. గుండు | 9. గుమ్మెల | 14. గుల్లల | 19. గోగుట |
| 5. గుడిపెల్ల | 10. గుజ్జం | 15. గొంకిడి | 20. గోల్లె |
| | | | 21. గౌరారపు |

### 10. కన్వఋషి గోత్రము (చ నుండి చూ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. చండ | 6. చవుల్ల | 11. చాతర్ | 16. చింతకింది |
| 2. చంద్రగిరి | 7. సవుల్ల | 12. చ్యావెల | 17. చిక్కిరి |
| 3. సంద్రగిరి | 8. చవుతకారి | 13. చిట్యాల | 18. చివుకు |
| 4. చల్లూరి | 9. చాట్ల | 14. చింత | 19. చుక్కల |
| 5. సల్లూరి | 10. చాడ | 15. చింతల | 20. చుంచుల |

### 11. చంద్రఋషి గోత్రం (చె నుండి జౌ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. చెక్క | 6. చెగ్యం | 11. జకినబోయిన | 16. జీజుల |
| 2. చెర్క | 7. చెగ్గం | 12. జక్కినబోయిన | 17. జీదుల |
| 3. చెరుకు | 8. చేతి | 13. జంగిటి | 18. జుంబర్తి |
| 4. చెట్టి | 9. చొల్లంగి | 14. జనవంతుల | 19. చెలమని |
| 5. చెన్నబోయిన | 10. జంకుట | 15. జిలపర | |

### 12. విశ్వామిత్ర ఋషి గోత్రము (ట నుండి త వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. టంగుటూరి | 6. తాడి | 11. తుంగుతూరి | 16. దర్రాజు |
| 2. టుంగుటూరి | 7. తాడబోయిన | 12. తుపుర్ | 17. డేగల |
| 3. టేకుల | 8. తాంద్ర | 13. తుమ్మల | 18. డొక్కాడ |
| 4. తత్తరి | 9. తుంగతుర్తి | 14. తోకల | 19. డొంగరి |
| 5. తవిడబోయిన | 10. తుంగకుర్తి | 15. తోట | 20. డోలి |
| | | | 21. తుమ్మూరి |

### 13. భరత ఋషి గోత్రం (ద నుండి దా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. దగ్గుల | 6. ధర్మరాజుల | 11. దాసరి | 16. దేవరి |
| 2. దండుప్రోలు | 7. దావెర | 12. దివిటి | 17. దేశ |
| 3. దంతి | 8. దావెన | 13. దీటి | 18. దేశవేని |
| 4. దరాజు | 9. దామెర | 14. దురుసేటి | 19. దేశబోయిన |
| 5. తరాజు | 10. దావాల | 15. దేవర | |

### 14. వ్యాస ఋషి గోత్రం (న అక్షరముతో )

| | | | |
|---|---|---|---|
| 1. నక్క | 4. నడుముల | 7. నరుగుల | 10. నల్ల గొండ |
| 2. నగ్గారి | 5. నన్నూట | 8. నరువుల | 11. నల్లబట్ట |
| 3. నడికుదిటి | 6. నరాల | 9. నౌర్ల | |

### 15. శుక ఋషి గోత్రము (నా నుండి నా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. నాగుల | 5. నాసు | 9. నీదసి | 13. నేరుబోయిన |
| 2. నామ | 6. నామాల | 10. నీలగిరి | |
| 3. నాము | 7. నాయుడు | 11. నీలి | |
| 4. నాస | 8. నాశబోయిన | 12. నెల్లెల | |

### 16. ఆత్రేయ ఋషి గోత్రం (ప నుండి పా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. పంది | 5. పర్మి | 9. పెల్లి | 13. పాత్కాల |
| 2. పందిల్ల | 6. పరిమి | 10. పత్తె | 14. పారిపెల్లి |
| 3. పడిగల్ల | 7. పంపరి | 11. పాక | 15. పాలకొండ |
| 4. పద్మ | 8. పల్లె | 12. పాకాల | 16. పాలికొండ |

### 17.సాంఖ్యాయన ఋషి గోత్రం (పి నుండి పౌ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. పిట్టల | 6. పూస | 11. పెనబోతు | 16. పొనమంటి |
| 2. పిట్ల | 7. పూజారి | 12. పైడిపెల్లి | 17. పొనమండి |
| 3. పిండి | 8. పెదసింగు | 13. పొక్కుల | 18. పొలాస |
| 4. పిల్లి | 9. పెద్దపెల్లి | 14. పొక్కల | 19. పెంటం |
| 5. పీతల | 10. పెద్దబోయిన | 15. పొనగంట | |

### 18. శాండిల్య ఋషి గోత్రం (బ నుండి బౌ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. బంగారి | 8. బాదం | 15. బింగి | 22. భైరి |
| 2. బంగారు | 9. బయ్యు | 16. బొంత | 23. భాషబోయిన |
| 3. బాగి | 10. బూతం | 17. బోట | 24. బద్దెల |
| 4. బట్టా | 11. బొడ్డు | 18. బోద్ద | 25. బర్కం |
| 5. బంద | 12. బొమ్మర బోయిన | 19. బోజనపెల్లి | 26. బండారి |
| 6. బద్ది | 13. బొమ్మిడి | 20. బోనగిరి | 27. బాద |
| 7. బద్దె | 14. బెజగం | 21. బోనబోయిన | |

### 19. జహ్నా ఋషి గోత్రం ( మ అక్షరముతో)

| | | |
|---|---|---|
| 1. మంగిలిపెల్లి | 5. మద్దెర | 9. మల్లాడి |
| 2. మగ్గిడి | 6. మద్దెర్ల | 10. మత్తి |
| 3. మంచెర్ల | 7. మదునాల | 11. మర్ల |
| 4. మంద | 8. మధూరి | 12. మల్లాడ |

### 20. మాండవ్య ఋషి గోత్రం (మా నుండి మీ వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. మాకు | 5. మాటూరి | 9. మార | 13. మాదేశి |
| 2. మాకుల | 6. మాదరబోయిన | 10. మారబోయిన | 14. మాదాశి |
| 3. మాట్ల | 7. మానుకాల | 11. మారెపెల్లి | 15. మాల |
| 4. మామిడి | 8. మామిలి | 12. మ్యాకల | |

### 21. అక్షంతరాయ గోత్రం (ము నుండి మె వరకు)

(అక్షంతల – అక్షతల)

| | | | |
|---|---|---|---|
| 1. ముక్కారపు | 4. ముద్దెరగడ | 7. మూట | 10. మెరుగు |
| 2. ముదారి | 5. మునిగెల | 8. మెంగ | 11. మేరుగు |
| 3. మురారి | 6. మునిమంద | 9. మెట్టు | |

### 22. పరాషర ఋషి గోత్రం (మే నుండి యా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. మేకల | 4. మొక్కల | 7. మోసం | 10. యనగంటి |
| 2. మేడబోయిన | 5. మొసలి | 8. మైస | 11. యమ్మాడి |
| 3. మేదర బోయిన | 6. మోసము | 9. యడవెల్లి | |

### 23. కాశ్యప ఋషి గోత్రము (ర నుండి రా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. రఘుపతి | 5. రాచుకట్ల | 9. రాసుకచ్చుల | 13. రావులపెల్లి |
| 2. రచ్చ | 6. రాజకట్ల | 10. రాంగిరి | 14. రెడ్డి బోయిన |
| 3. రాసకట్ల | 7. రాసమల్ల | 11. రాణవేన | 15. రేశబోయిన |
| 4. రాచకట్ల | 8. రాసుకట్ల | 12. రాణబోయిన | 16. రేగుచెట్టు |

### 24. శ్రీ వత్స గోత్రం (ల నుండి వా వరకు)

| | | | |
|---|---|---|---|
| 1. లంక | 5. వెంపటి | 9. అంగల | 13. ఏముల |
| 2. లక్కంపెల్లి | 6. ఎంపటి | 10. విమర్తి | 14. వక్క |
| 3. లెల్ల | 7. వంగ | 11. వర్థబోయిన | 15. వాదం |
| 4. లెల్లల | 8. వంగల | 12. వేముల | 16. వెన్నెల |
| 17. వంగలి | | | |

### 25. ఉపేంద్ర ఋషి గోత్రము (ష నుండి క్ష వరకు)

(అచ్యుత - అక్షయ)


| | | | |
|---|---|---|---|
| 1. శబెల | 5. సాన | 9. సింగరపు | 13. సూద |
| 2. శావల | 6. సార్గు | 10. సితార్ల | 14. సూర |
| 3. సందిరి | 7. సింగం | 11. సిద్ధ | 15. సైకం |
| 4. సవదాల | 8. సింగారపు | 12. సీలం | 16. సౌక |



## నవగ్రహః మంటపము

### ఆబాది జమ్మికుంట

# 3. అశ్వత్థ వృక్షము



## మత్స్యకారుల వంశ వృక్షము

1. కాండము :- గంగా ప్రవాహము
2. పెద్ద కొమ్మలు :- ముఖ్యమైన కుల వర్గాలు
3. చిన్న కొమ్మలు :- గోత్రఋషుల పేర్లు
4. ఆకులు :- ఇండ్ల పేర్లు

# వరకట్నం

వద్దు వద్దు, వద్దు యువక
వరకట్నం వద్దు మనకు
విద్యలందు, విలువలందు
పనిపాటుల, ఉద్యోగంబులో
సబలులైరి, అబలు లంత ॥వ॥

నాతి చరితి, నాతి చరామి
మాంగళ్యం, తంతు నానేన
మమ జీవన, హేతునామని
బ్రహ్మాముదుల పేరు జెప్పి
తాళి బొట్టు మెడన కట్టు ॥వ॥

సప్తలోకాల దాటుట యన
ఏడడుగులు వెంట నడువు
ఆదర్శ దంపతుల మన
వశిష్ఠ, అరుంధతుల గని
అనురాగపు బంధమనీ ॥వ॥

పాశ్చాత్యపు పోకడలతో
ధనం మూలం మిదం జగమని
అప్యాయతల దిగదుడిచి
కాలరాచి కట్నమడుగ
ఏది సమత, ఏది మమత ॥వ॥

విద్యయు, యుద్యోగమున్న
అందమున్న చందమున్న
ఈడు కూడ, జోడు కుదుర
వివాహంబు కేమి కొదువ
ఎందుకు వరకట్నమయ్య ॥వ॥



కీ॥శే॥ మద్దెర్ల కనకయ్య, ఎల్లమ్మ గార్లు

జమ్మికుంట



కీ॥శే॥ మద్దెర్ల ఈశ్వరీ దేవి

సికింద్రాబాద్



కీ॥శే॥ పాక మల్లేశం గారు


కరీంనగర్





కీ॥శే॥ దేశ బోయిన రాజయ్య-లక్ష్మి గార్లు

సికింద్రాబాద్

# 4. కరము కొండ వారి వంశ వృక్షము




నర్సయ్య
1 అంకూసు
2 రామయ్య (వావిలాల పోయినాడు)
పోచయ్య
రామయ్య (శ్రీ రాంపూర్ పోయినాడు)
రాజయ్య
రాజయ్య
శ్రీనివాస్
వెంకటయ్య
రవి కుమార్
రాజనర్సు
సదానందం
కుమార్
బాలయ్య(జంపయ్య)
బుచ్చన్న
బాల బొందమ్మ
సారయ్య
నర్సమ్మ
రామయ్య
-O-
లసుమయ్య
ఎల్లమ్మ
బుచ్చన్న
1వ భార్య
చంద్రయ్య
సాయమ్మ
రామయ్య
చంద్రమ్మ
సమ్మయ్య
దుర్గమ్మ
మొండయ్య
రాజమ్మ
కనకయ్య
యశోద
సారంగపాణి
బుచ్చన్న
ఎంకమ్మ రెండవ భార్య
లక్ష్మయ్య
సాయిలు
మల్లయ్య
శ్రీనివాసు
రాజబోసు
వెంకటేశ్వర్లు


చంద్రయ్య
సాయమ్మ
రాజబోసు
రామచంద్రం
వెంకటయ్య
సారయ్య
రామయ్య
చంద్రమ్మ
రాజయ్య
మోహన్
సమ్మయ్య
దుర్గమ్మ
రాజయ్య
మొండయ్య
రమేశ్
సత్యనారాయణ
బాలయ్య (జంపయ్య)
రాజ బాలమ్మ
నర్సయ్య
నర్సమ్మ
కిష్టయ్య
ఎల్లమ్మ
మల్లయ్య
నర్సమ్మ
నర్సయ్య
నర్సమ్మ
రాజ బుచ్చన్న
బుచ్చమ్మ
-0-
వెంకయ్య
సాయమ్మ
వీరయ్య
కనకమ్మ
రామస్వామి
అయిలయ్య
సాయమ్మ
మల్లయ్య
బంగారమ్మ
కొండయ్య
రంగమ్మ
శంకరయ్య
లక్ష్మి
సదానందం
చంద్రయ్య
భూమయ్య
సంతోష్
కుమారస్వామి
వెంకన్న

కిష్టయ్య
ఎల్లమ్మ

- రాజమల్లయ్య / వెంకటనర్సమ్మ -0-
- లాలయ్య / బుచ్చమ్మ
  - సాయిలు / లచ్చమ్మ
    - శ్యాం సుందర్ / ప్రమీల
      - మహేందర్
      - సుమన్
- రాజయ్య / మల్లమ్మ -0-

మల్లయ్య (బాలయ్య)
నర్సమ్మ

- రాజ బుచ్చయ్య / మల్లమ్మ O
- నర్సయ్య / ఎల్లమ్మ
  - మల్లయ్య / లక్ష్మి
    - రాంచందర్
    - సత్యనారాయణ
    - శ్రీనివాసు
  - రాజయ్య
- కొండయ్య / సాయమ్మ
  - మైసయ్య
  - చంద్రయ్య
    - రాజు
    - కొండయ్య
  - కనుకయ్య
- మల్లయ్య / భూదమ్మ
  - శంకరయ్య

## కేశవపట్నం

మైసయ్య (జంపయ్య)
ఆశయ్య

- వెంకయ్య
- నర్సయ్య
- మైసయ్య
- రాజయ్య O

**వెంకయ్య (ఆశయ్య)**

- రాజయ్య — 0
- పోచయ్య
- మీనయ్య

పోచయ్య: బానయ్య, సాయిలు, నర్సయ్య, వెంకన్న, రాజయ్య లక్ష్మన్

**మీనయ్య (వెంకయ్య)**

- పోచయ్య
- నర్సింగరావు
- వెంకటస్వామి

**నర్సయ్య ( ఆశయ్య)**

- రాజయ్య
- రామస్వామి — 0
- ముత్తయ్య
- లక్ష్మినర్సు — 0

**రాజయ్య (నర్సయ్య)**

- రాం చెందర్
- భాస్కర్
- గోపాల స్వామి
- కృష్ణ స్వామి
- మనోహర్ స్వామి
- లక్ష్మినర్సింహా స్వామి

**ముత్తయ్య (నర్సయ్య)**

- కనకయ్య
- రాజయ్య
- సత్యనారాయణ

**మైసయ్య ( ఆశయ్య)**

- రాజనర్సు
- వెంకటయ్య
- ధర్మయ్య
- ఆశయ్య
- నర్సయ్య

**రాజనర్సు(మైసయ్య)**

- బానయ్య
- నర్సయ్య

**వెంకటయ్య (మైసయ్య)**

- మైస రాజు
- కృష్ణస్వామి

**సనాతనమును మరువకు నవీనతలో కూరక పోకు**

హైదరాబాదు, సికింద్రబాదు, నగరాలను కలిపి ఒక జిల్లాగా చేసిరి ఈ జిల్లాకు గ్రామీన ప్రాంతం లేదు. కావున దీనిని హైదరాబాదు జిల్లగా పిలుచు చున్నారు.

# 5. జిల్లాల గంగపుత్ర సంఘాలు

### 1. హైదరాబాదు జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : గరిగె నర్సింగరావు

ప్రధాన కార్యదర్శి : జి. నందు

### 2. రంగారెడ్డి జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : కె.వి. లక్ష్మన్ రావు

ప్రధాన కార్యదర్శి : పి. మురళి

### 3. మెదక్ జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : జి. నర్సింహులు

ప్రధాన కార్యదర్శి : జి. లక్ష్మినారాయణ

### 4. నిజామబాద్ జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : డి. నారాయణ

ప్రధాన కార్యదర్శి : జి. రామకృష్ణ

### 5. ఆదిలాబాద్ జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : ఆర్. బి. లక్ష్మయ్య

ప్రధాన కార్యదర్శి : తోకల రాజమల్లు

### 6. కరీంనగర్ జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : డి. శంకర్

ప్రధాన కార్యదర్శి : యం. అంజయ్య

### 7. వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : గోపు. సత్యానందం

ప్రధాన కార్యదర్శి : పాక వీరస్వామి

### 8. ఖమ్మం జిల్లా గంగపుత్ర సంఘము

అధ్యక్షులు : జి. సాంబయ్య

ప్రధాన కార్యదర్శి : పి. ఉపేందర్

**9. నల్గొండ జిల్లా గంగపుత్ర సంఘము**

అధ్యక్షులు : యస్. బి. రామ్మోహన్
ప్రధాన కార్యదర్శి : టి. సాయినాథ్

**10. మహబూబునగర్ జిల్లా గంగపుత్ర సంఘము**

అధ్యక్షులు : నాగుల. లక్ష్మణమూర్తి
ప్రధాన కార్యదర్శి : పిల్లి. యాదయ్య

**11. కర్నూల్ జిల్లా బెస్త సంఘము**

అధ్యక్షులు :
ప్రధాన కార్యదర్శి :

**12. అనంతపురం జిల్లా బెస్త సంఘం**

అధ్యక్షులు : యమ్.జి.టి. చంద్రశేఖర్
ప్రధాన కార్యదర్శి : సి.యల్. రఘురాం

**13. చిత్తూరు జిల్లా బెస్త సంఘం**

అధ్యక్షులు : డా॥ వెంకటరామయ్య
ప్రధాన కార్యదర్శి : యం.వి.సుబ్రమణ్యం

**14. కడప జిల్లా బెస్త సంఘం**

అధ్యక్షులు : టి.వెంటస్వామి
ప్రధాన కార్యదర్శి : టి. మద్దిలేటి

**15. నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘము**

అధ్యక్షులు : బి. సుందరయ్య
ప్రధాన కార్యదర్శి : కె. శరత్‌చంద్రబాబు

**16. ప్రకాశం జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘము**

అధ్యక్షులు : సి.హెచ్. వెంకటేశ్వర్లు

**17. గుంటూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘము**

అధ్యక్షులు : పంతాని. మురళి
ప్రధాన కార్యదర్శి : చెన్ను శ్రీమన్నారయణ

**18. కృష్ణా జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘము**

అధ్యక్షులు : లంకె. గోపాలరావు

ప్రధాన కార్యదర్శి : సైకం. భాస్కరరావు

**19. పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యకారుల సహకార సంఘము**

అధ్యక్షులు :

ప్రధాన కార్యదర్శి :

**20. తూర్పు గోదావరి జిల్లా ఎ.పి. మత్స్యకారుల హక్కుల రక్షణ కమీటి**

అధ్యక్షులు : గాడి. నెహ్రూ

ప్రధాన కార్యదర్శి : బస్వాని. శ్రీరాములు

**21. విశాఖపట్నం జిల్లా (ఎ.పి. ఫిషింగ్ బోట్స్ అసోసియేషన్)**

అధ్యక్షులు : పి.సి.అప్పారావు

ప్రధాన కార్యదర్శి : కె. పోలయ్య

**22. విజయనగరం జిల్లా మత్స్యసహాకార సంఘము**

అధ్యక్షులు : వి. సుర్యకాంత్

ప్రధాన కార్యదర్శి : వి. పగిడిశెట్టి

**23. శ్రీకాకులం మత్స్యసహాకార సంఘము**

అధ్యక్షులు : మైలపల్లి. లక్ష్మణుడు

ప్రధాన కార్యదర్శి : యం. పాల్గొనరాజు

**జమ్మికుంట గంగపుత్ర సంఘము**

అధ్యక్షులు : కరంకొండ రాజబోసుగారు

ప్రధాన కార్యదర్శి : సుధ కోటేశ్వర్ గారు

**౬. రచయిత పరిచయము : -**



1. కరము కొండ రాజనర్సయ్య
2. జననీ జనకులు – కె. మీనయ్య, పోచమ్మ గారలు
3. జననం : 20-10-1932 క్రీ॥శ॥
4. విద్య : హిందీ విశారద, బి-ఎ, బి ఎడ్,
5. ఉద్యోగం : విశ్రాంత ఉపాధ్యాయులు
6. పురస్కారం : ఆదర్శ ఉపాధ్యాయులుగా ప్రశంసా పత్రము, బహుమతి ప్రధానం క్రీ॥శ॥ 1979.

**సేవలు : -**

1. క్రీ॥శ॥ 1946 సంవత్సరములో జమ్మికుంట గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి పదవి నలంకరించిరి.
2. సంఘ కార్యక్రమాల నిర్వహించిరి.
3. రాత్రి పాఠశాల నడిపిరి.
4. క్రీ॥శ॥ 1956 సం॥లో ఆర్థిక సహకార సంఘము వ్యవస్థాపన, నిర్వహణ
5. క్రీ॥శ॥ 1958 సం॥లో గ్రంథాలయ వ్యవస్థాపన, నిర్వహణ
6. క్రీ॥శ॥ 1959 సం॥రము నుండి గ్రామములో గణపతి ప్రతిష్ఠ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ
7. జమ్మికుంట గంగపుత్ర సంఘము అధ్యక్షులుగా ఎన్నిక.
8. క్రీ॥శ॥ 1964 సం॥రము నుండి కులసమస్యల పరిష్కారము, దూర ప్రాంతముల ప్రాంతీయ, పంచాయితీ ల పరిష్కారములు సంఘపద్ధతుల సంస్కరణలు, చేర్పులు మార్పులు.
9. క్రీ॥శ॥ 1973-74 సం॥రము నుండి స్థానిక శివాలయములో శివరాత్రి ఉత్సవాల సేవాకార్యక్రమాల నిర్వహణ, భజన కార్యక్రమముల నిర్వహణ.
10. బిజిగిరి (విజయగిరి) అంకుషావళి చరిత్ర విషయ సేకరణ.
11. జమ్మికుంట ఆబాది పాఠశాల చరిత్ర విషయ సేకరణ.
12. జమ్మికుంట ఆబాది శివాలయ స్థలపురాణ విశయ సేకరణ.
13. క్రీ॥శ॥ 1979 సం॥రములో మత్స్యపారిశ్రామిక సహకార సంఘము వ్యవస్థాపన

14. క్రీ॥శ॥ 1982-83 సం॥రములో " మా గంగ తల్లి " గేయ రచన ప్రచురణ.
15. అనేక విషయాలపై గేయ రచనలు
16. క్రీ॥శ॥ 1987 సం॥రము నుండి జమ్మికుంట ఆబాది లోని సనాతన శివాలయం జిర్ణోద్దరణ కార్యక్రమముల నిర్వహణ, శివారాత్రి ఉత్సవములు.
17. క్రీ॥శ॥ 1988 సం॥లో ఉపాధ్యాయ పదవి విరమణ - అభినందన సభ. పురస్కారములు.
18. క్రీ॥శ॥ 1989 సం॥లో " ఇల్లంద శ్రీ సీతారాముల స్థల పూరణము రచన ప్రచురణ"
19. క్రీ॥శ॥ 1990 సం॥రములో " రాధస్వామి సత్‌సంఘము" లో ప్రవేశము, నామాదాన ప్రదానము (దీక్ష) పొందిరి.
20. క్రీ॥శ॥ 1992 సం॥రములో శివాలయములో మహానంది గద్దె జీర్ణోద్దరణ.
21. క్రీ॥శ॥ 1993 సం॥రములో శివాలయ మహామంటపునకు గ్రిల్స్(జాలీలు) ఏర్పాటు చేయనైనది.
22. క్రీ॥శ॥ 1994 సం॥రములో శివాలయములో ధ్వజస్థంభ ప్రతిష్ఠ, నిర్మాణములు
23. క్రీ॥శ॥ 1995 సం॥రములో బలిపీఠ ప్రతిష్ఠ-నిర్మాణము, ఆలయ శిఖర నిర్మాణము, ఇత్తడి కలిశప్రతిష్ఠ, నిర్మాణములు.
24. క్రీ॥శ॥ 1996-97 సం॥రములో ప్రాంగణములో శాబాదు రాళ్ళు పరుచుట, గుడికి ఉత్తర దక్షిణ ద్వారాలలో మెట్ల నిర్మాణములు.
25. క్రీ॥శ॥ 1998 సం॥రములో శివాలయ ప్రాంగణములో బాలాంజనేయస్వామి, గంగా భవాని, శిరిడిసాయి బాబా, నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ఠ, నిర్మాణములు ఆబాది బస్టాండ్ లో అభయాంజనేయ స్వామి వారి ప్రతిష్ఠ, నిర్మాణములు.
26. క్రీ॥శ॥ 1999-2001 సం॥లలో గంగాదేవి, శిరిడి సాయి, అభయాంజనేయ దేవాలయముల నిర్మాణములు చేయనైనది. క్రీ॥శ॥ 2002 సం॥ము నుండి జమ్మికుంట ఆబాది బస్టాండ్ లో వేసవిలో "చలేంద్ర" నిర్వహించబడుచున్నది.
27. దాదాపు 30 సం॥రముల నుండి సేకరించుచున్న విషయముల సమకూర్చి "గంగపుత్ర సమగ్రచరిత్ర" ప్రచురించ బడినది.
28. 2004 సం॥ శివాలయంలో నవగ్రహ మంటప నిర్మాణము.

## 5. దాతల దార్మికసేవ

| క్ర.సం. | పేరు. | నివాసము | రూపాయలు |
|---|---|---|---|
| 1. | సర్వశ్రీ పట్టె రాజేశంగారు<br>టి.ఎన్.జి.ఓస్. అధ్యక్షులు | కరీంనగర్ | 2000-00 |
| 2. | " చంద్రగిరి ఎల్లయ్య గారు<br>వారస్ గూడ గంగపుత్ర సంఘం ప్రధానకార్యదర్శి | రాఘవేంద్రనగర్<br>సికింద్రాబాద్ | 1116-00 |
| 3. | " డా॥జక్కిన బోయిన కనకయ్య గారు | మందమఱ్ఱి | 1016-00 |
| 4. | " డా॥కన్నం రాజయ్య గారు | కరీంనగర్ | 1001-00 |
| 5. | " మద్దెర్ల శేషాద్రి గారు | సికింద్రాబాద్ | 1000-00 |
| 6. | " డా॥ కరంకొండ శ్యాంసుందర్ గారు | జమ్మికుంట | 520-00 |
| 7. | " నన్నూట రాజయ్య గారు | హన్మకొండ | 516-00 |
| 8. | " మోసం బానయ్య గారు | హన్మకొండ | 516-00 |
| 9. | " బి.బాలయ్య గారు | నిజామాబాద్ | 516-00 |
| 10. | " గబ్బెట మల్లికార్జున్‌గారు | పాల్వంచ | 516-00 |
| 11. | " దేశబోయిన శంకర్ నారాయణ గారు | సికింద్రాబాద్ | 501-00 |
| 12. | " పాక రాజమౌళి గారు | కరీంనగర్ | 500-00 |
| 13. | " చల్లూరి మల్లేశం గారు | కరీంనగర్ | 500-00 |
| 14. | " వెంపటి ఆనంద్ గారు | మొలంగూర్ | 500-00 |
| 15. | " మద్దెర్ల మల్లయ్య గారు | సికింద్రాబాద్ | 500-00 |
| 16. | " మద్దెర్ల మధునయ్య గారు | సికింద్రాబాద్ | 500-00 |
| 17. | " హుజూరాబాద్ గంగపుత్రసంఘం | హుజూరాబాద్ | 500-00 |
| 18. | " పాక సత్యనారాయణగారు | కరీంనగర్ | 316-00 |
| 19. | " కరంకొండ సారంగపాణి గారు | జమ్మికుంట | 316-00 |
| 20. | " కరంకొండ రాజయ్య గారు | కరీంనగర్ | 316-00 |
| 21. | " రావులపెల్లి కొమురయ్య గారు | జమ్మికుంట | 316-00 |
| 22. | " జీఖుల ఉప్పలయ్య గారు | హన్మకొండ | 250-00 |
| 23. | " చంద్రగిరి కుమారస్వామి గారు | హన్మకొండ | 216-00 |
| 24. | " బైరి రాజమల్లు గారు | హన్మకొండ | 216-00 |
| 25. | " గబ్బెట వసంతకుమార్ గారు | ఇల్లందకుంట | 216-00 |
| 26. | " వంగల సమ్మయ్య గారు | జమ్మికుంట | 216-00 |
| 27. | " తుంగుతూరి రాజబాబుగారు | కోరపెల్లి | 200-00 |

| | | | |
|---|---|---|---|
| 28. | సర్వశ్రీ వెంపటి కృష్ణస్వామి గారు | మైలారం,గాంధీనగర్ | 200-00 |
| 29. | " ఏర్వ రాజనర్సు గారు | ఇల్లందు | 200-00 |
| 30. | " మల్లి రాజయ్య గారు | జమ్మికుంట | 200-00 |
| 31. | " కూర సారంగపాణి గారు | నాగంపేట | 200-00 |
| 32. | " గబ్బెట చంద్రశేఖర్ గారు | కొత్తగూడెం | 150-00 |
| 33. | " అనుమాస నర్సింహస్వామి గారు | హన్మకొండ | 120-00 |
| 34. | " రావులపెల్లి కిషన్ గారు | జమ్మికుంట | 120-00 |
| 35. | " కరంకొండ రాజయ్య గారు | కేశవపట్నం | 116-00 |
| 36. | " గొల్లె కోటేశ్వర్ గారు | పాల్వంచ | 116-00 |
| 37. | " గోధుమల రామచంద్రయ్య గారు | పాల్వంచ | 116-00 |
| 38. | " ఇంద్ల సత్యనారాయణ గారు | పాల్వంచ | 116-00 |
| 39. | " పారిపెల్లి రాజయ్య గారు | పాల్వంచ | 116-00 |
| 40. | " అంబటి వేణుకుమార్ గారు | కరీంనగర్ | 116-00 |
| 41. | " పాక రవికుమార్ గారు | కరీంనగర్ | 116-00 |
| 42. | " బంగారి భాస్కర్ గారు | కరీంనగర్ | 116-00 |
| 43. | " బంగారి రామస్వామి గారు | కనపర్తి | 116-00 |
| 44. | " బంగారి సాయన్న గారు | చెల్పూర్ | 116-00 |
| 45. | " మోసం శ్రీనివాస్ గారు | కమ్మంపెల్లి | 116-00 |
| 46. | " కరంకొండ సారయ్య గారు | జమ్మికుంట | 116-00 |
| 47. | " తుంగుతూరి వెంకటస్వామి గారు | కోరపెల్లి | 116-00 |
| 48. | " మదెర్ల వెంకటయ్య గారు | జమ్మికుంట | 116-00 |
| 49. | " ఇంద్ల లింగమూర్తి గారు | పాల్వంచ | 101-00 |
| 50. | " పి.యస్. కొమురయ్య గారు | హన్మకొండ | 101-00 |
| 51. | " డింగరి శేషాచార్యులు గారు | కొత్తపల్లి-జమ్మికుంట | 101-00 |
| 52. | " కరంకొండ సాయిలు గారు | శ్రీరాంపూర్ కాలనీ | 100-00 |
| 53. | " పిల్లి సత్యనారాయణ గారు | పాల్వంచ | 100-00 |
| 54. | " గరిగె సారయ్య గారు | బుద్దారం | 100-00 |





మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయం,

ఆబాది జమ్మికుంట.



# వ్యాస మహర్షి



# పరాషర మహర్షి